# మిత్రుల మిషనరీ సమాచారం

fmpb

Volume 14 Issue 12 డిసెంబర్ 2024

ఆయన దేవుని స్వరూపము కలిగినవాడైయుండి,
దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు గాని మనుష్యుల పోలికగా పుట్టి,
దాసుని స్వరూపమును ధరించుకొని, తన్ను తానే రిక్తునిగా చేసికొనెను. ఫిలిప్పీ 2:6-7

## God the Son Incarnate



అలాంటి ప్రేమ పొందుటకు నేనంతటివాడిని

నేనెంతటివాడను
2 సమూ 7:18



# ప్రథమ పంక్తి

## దేవుడు మనుష్యుడాయెను

ఈ సంవత్సరమంతా మనం “నేను ఏపాటి వాడిని” అనే అంశాన్ని ధ్యానిస్తూ ఉన్నాం. ఈ క్రిస్మస్ తరుణం, దేవుడు మనుష్యుడయ్యాడు అని మనకు జ్ఞాపకం చేస్తూ ఉంటుంది. ఈ గంభీర సత్యాన్ని కలసి పరిశీలిద్దాం. మరొక వ్యక్తి కష్టసుఖాలను అర్థం చేసుకోవడానికి మనం వారి స్థానంలో ఉండి అర్థం చేసుకోవడాన్ని సానుభూతి అని అంటారు. దీన్ని, ఒక దైవ సేవకుడు “ యేసు నా జోళ్లు వేసుకుని నడిచాడు” అని చక్కగా చెప్పారు. ఒక వ్యక్తి అవసరాలను నిజంగా తెలుసుకోవాలంటే అక్కడ ప్రత్యక్షంగా ఉంటూ ఆ బాధని చూస్తే సరిపోదు, మనం ఆ వ్యక్తి స్థానంలోకి వెళ్లి చూసి అనుభవిస్తేనే గాని అది అర్థం కాదు. ఆ కారణం చేతనే, దేవుడు మనిషినిగా పుట్టారు- మనుష్యుల మధ్య నడిచారు- మనుష్యుల కష్టసుఖాలను పంచుకున్నారు. యోహాను 1:14 చెప్పినట్లు -“వాక్యం శరీరధారియై మన మధ్య నివశించెను”, అనగా ఆయన మనవలె అయ్యారు.

అపోస్తులుడైన పౌలు- ఫిలిప్పి 2: 6-11 వచనాల్లో, దేవుడు మూడు రూపాల ద్వారా మనల్ని ఏ విధంగా విమోచించారో వివరించారు.

1) దేవునిస్వరూపం 2) దాసునిస్వరూపం 3) మానవస్వరూపం

1. దేవుని స్వరూపం: క్రీస్తు దేవుని స్వరూపమై ఉన్నాడు (వచనం 6). ఆయన, తనకు దేవునితో ఉన్న సమాన మహిమ మరియు ఇతర సార్వభౌమాధికారులను విడిచిపెట్ట కూడని భాగ్యమని ఎంచుకోలేదు. ఎందుకంటే, ఆ సమానత్వం అప్పటికే ఆయనకు సొంతమై ఉంది, వాటికై ఆయన ప్రాకులాడవలసిన అవసరం లేదు. దేవునిలో ఉండే సంపూర్ణ గుణలక్షణాలు యేసుక్రీస్తులో అప్పటికే ఉన్నాయి. క్రీస్తు నూటికి నూరు శాతం దేవుని దైవిక గుణలక్షణాలను మూర్తీభవించుకుని ఉన్నారు.

2. దాసుని స్వరూపం: క్రీస్తు యేసు దేవునితో సమానుడై ఉన్నప్పటికీ, ఆయన తన పరలోక స్థాయిని, హోదాని త్యజించి తనని తాను రిక్తునిగా చేసుకున్నారు. ఆయన దాసుని స్వరూపాన్ని, దీనత్వాన్ని, దరిద్రతను స్వీకరించారు.

3. మానవ స్వరూపం: క్రీస్తు సంపూర్ణ దైవత్వాన్ని కలిగి ఉంటూ సంపూర్ణ మానవుడయ్యాడు. అనగా, ఆయన మనవలె పెరిగి పెద్దవారయ్యారు (లూకా 2:52), రక్తమాంసాలు ధరించి మనం ఎదుర్కొన్న శోధనలనే ఎదుర్కొన్నారు, అయినా పాప రహితంగా జీవించారు. ఆయన మనల్ని విమోచించడానికి మన స్థితిలోనికి ప్రవేశించారు.

ఆయన మానస్వరూపం ఎందుకు ధరించారు?

1. మరణాన్ని గెలిచి రక్షణ తీసుకురావడానికి (ఎఫెసీ 2:14)

2. మనకై విజ్ఞాపన చేయడానికి. మానవునిగా, ఆయన మన పోరాటాలు బాధలు భావోద్వేగాలను అనుభవించారు. కాబట్టి మనకై విజ్ఞాపన చేస్తారు (హెబ్రీ 2: 18).

3. ప్రేమ కృపా క్షమాపణల వంటి దైవిక లక్షణాలను బయలుపరచడానికి (యోహాను 14 :9).

క్రీస్తు, మానవరూపం దాల్చడాన్ని మనం వేడుకగా చేసుకుంటున్న ఈ క్రిస్మస్ తరుణంలో సువార్తను ప్రకటించడానికై ఊరూపేరు తెలియని మారుమూల ప్రాంతాలకు ప్రయాణించిన మన మిషనరీలను కూడా జ్ఞాపకం చేసుకుందాం. మనం కూడా ఈ ప్రేమా సందేశాన్ని మాటతోనూ క్రియతోనూ అందరితో పంచుకుందాం. తద్వారా దేవుని ప్రేమ గురించి మన చుట్టుపక్కల వారందరు కూడా తెలుసుకోగలుగునట్లు ఈ క్రిస్మస్ ప్రేమ సందేశాన్ని మాటతోను అందరితో పంచుకుందాం.

మీ అందరికీ హృదయపూర్వక క్రిస్మస్ నూతన సంవత్సర శుభాకాంక్షలు

– **మెర్సీ సెల్విన్,** సమాచార విభాగం

ఆ వాక్యము శరీరధారియై,
కృపాసత్యసంపూర్ణుడుగా మనమధ్య
నివసించెనుబీ తండ్రివలన కలిగిన
అద్వితీయకుమారుని మహిమవలె
మనము ఆయన మహిమను
కనుగొంటిమి. యోహాను 1:14

మనుష్య కుమారులు దేవుని
కుమారులు అవ్వగలుగుటకు దేవుని
కుమారుడు మనుష్యుడాయెను.
- సిఎస్ లూయిస్

దేవుడు లోకమును ఎంతో
ప్రేమించెను. కాగా ఆయన తన
అద్వితీయకుమారునిగా పుట్టిన
వానియందు విశ్వాసముంచు
ప్రతివాడును నశింపక నిత్యజీవము
పొందునట్లు ఆయనను
అనుగ్రహించెను. యోహాను 3:16

“నువ్వేం పెద్ద పరిశుద్ధుడివి కాదు”
అని సాతాను అంటూ ఉంటాడు.
అవును నేను పాపిని, పాపులను
రక్షించడానికి క్రీస్తు యేసు ఈ లోకం
లోనికి వచ్చారు. - చార్లెస్ స్పర్జన్


## FRIENDS FOCUS

### Our Vision:

స్నేహితుల సౌవార్తిక ప్రార్థనా దళం ఒక స్వదేశీ సంస్థ. భారతదేశంలో సువార్త అందని ప్రజలకు ప్రభువైన యేసు సువార్తను ప్రకటించే ఒక మిషనరీ ఉద్యమం.

### Our Mission:

దేశమంతటా క్రైస్తవ సంఘం పక్షంగా సంఘ స్థాపనకై ఎఫ్.ఎమ్.పి.బి. కృషిచేస్తుంది. ఎఫ్.ఎమ్.పి.బి. వివిధ ప్రజా జాతులకు సంపూర్ణంగా సువార్త ప్రకటన చేస్తుంది. ఈ బృహత్తర లక్ష్యాన్ని సాధించడానికై సంఘాల, సంస్థల, కుటుంబాల, వ్యక్తుల ప్రార్థనా, ఆర్థిక సహకారాన్ని ఎఫ్.ఎమ్.పి.బి. ఆపేక్షిస్తుంది.

For remarks, recommendations and requests
feedbackfmpb@fmpb.org

FRIENDS FOCUS

*A monthly blossom of FMPB*

*Publisher & Editor*
**S. John Berlin**

| SUBSCRIPTION | INDIA | FOREIGN |
|---|---|---|
| Annual | Rs.100 | Rs.600 |
| Life | Rs.1500 | Rs.5,000 |

H.Q: 29, High School Road, Ambattur,
Chennai - 600 053
Tel: +91-44-2657 0404 Fax: 2657 3353
Cell: 9444394342
E-mail: info@fmpb.org
Web site: www.fmpb.co.in

**Layout and Preparation:**
Communication Dept., fmpb

# ప్రధాన కార్యదర్శి కలం నుండి...

సువార్త అందని ప్రాంతాలకు సువార్త అందించే పరిచర్యలో నాతోటి భాగస్వాములైన మీ అందరికీ శుభాలు తెలియజేస్తున్నాను.

ఎఫ్ఎంపిబి తరుపున మీ అందరికీ క్రిస్మస్ మరియు దర్శన కేంద్రిత ఫలభరిత నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

దేవుడు మన జీవితాలలో, మన పరిచర్యలో తన విశ్వసనీయతను చూపుతూ ఈ సంవత్సరం అంతా నడిపిన వైనం, అందుకు మనం ఏపాటి వారం? అని చెప్పేటంతగా ఉంది. క్రిస్మస్ అంటే పరలోక తండ్రి చిత్తానికి, ప్రణాళికకు సంపూర్ణ విధేయత చూపటమే. కుమారుడైన దేవుడు తన మహిమ అంతటినీ విడిచి చూపిన విధేయత, రక్షణను తీసుకువచ్చింది. తన జీవితంలోనే అతి భయంకరమైన పరిస్థితిలో మరియ చూపిన విధేయత, దైవ కుమారుని ఈ లోకంలోనికి తీసుకువచ్చింది. అనిశ్చయకర పరిస్థితుల మధ్య యోసేపు చూపిన విధేయత, చిన్నారి యేసుకు భద్రతను కల్పించింది. విధేయత కారణంగానే యోసేపు మరియని తన భార్యగా చేర్చుకుని, బాల యేసును ఆమెనూ ఐగుప్తుకు తీసుకొని వెళ్ళాడు. మత్తయి 2: 14 – "అప్పుడతడు లేచి రాత్రి వేళ శిశువును తల్లిని తోడుకొని ఐగుప్తునకు వెళ్ళెను". దూత ద్వారా ఒక్కరోజు ముందు మాత్రమే ఆదేశించబడి, పరదేశ ప్రయాణానికి సిద్ధపడటం మరియు అక్కడికి వెళ్లడానికి ఎంతో గొప్ప విశ్వాసం, విధేయత అవసరం ఉంటుంది. యోసేపు దేవుని ఆదేశానికి విధేయత చూపించాడు కాబట్టే, దేవుని రక్షణ ప్రణాళిక నెరవేరింది. ఈ క్రిస్మస్ తరుణంలో మనం కూడా తన చిత్తానికి సంపూర్ణ విధేయత చూపించాలని దేవుడు ఆశిస్తున్నారు, ఎందుకంటే ఆయన విశాల, ప్రాముఖ్యమైన ప్రణాళికలో మనం కూడా ఒక చిన్న భాగమై ఉన్నాము కాబట్టి.

### మృతి చెందిన గోధుమ గింజ

మన ప్రియతమ మిషనరీ రెవ దీప్తిలాల్ మల్లి గారు 5 సంవత్సరాల పాటు క్యాన్సర్ తో పోరాడి, 2024 నవంబర్ 17వ తారీకు మధ్యాహ్నం 2:15 నిమిషాలకి తుది శ్వాస విడిచారు. నవంబరు 18 వ తారీఖున పునరుత్థాన నిమిత్తమైన ఆయన పార్థివ దేహాన్ని చెన్నై పట్టణంలో భూస్థాపితం చేయడం జరిగింది. ఆయన ఎంతో ఉత్సాహం, ప్రయాస లు కలిగి పంజాబ్ రాష్ట్ర మిషనరీ గా పరిచర్య చేశారు. వీరు తన భార్య శ్రీమతి రేణుమా సదంగి గారిని, 6వ తరగతి చదువుతున్నపెద్ద కుమారుడు మైకేల్ ను 3వ తరగతి చదువుతున్నచిన్న కుమారుడు ఇశ్రాయేల్ ను దుఃఖ సాగరంలో వదిలి పరలోకంలో ప్రవేశించారు. రెవ. దీప్తి లాల్ మల్లి గారు విడచి వెళ్లిన పంజాబ్ రాష్ట్ర పరిచర్యను కొనసాగించుటకు తగిన యవ్వనస్తుల కొరకు మరియు వీరి కుటుంబ ఆదరణ కొరకు దయతో ప్రార్థించగలరు.

### తమిళనాడు రాష్ట్ర ఫీల్డు సిబ్బంది కూడిక

అక్టోబర్ 22-24 తారీకులలో, నేను తమిళనాడు మిషను ఫీల్డ్‌లలో పరిచర్య చేస్తున్న మిషనరీలను, సువార్తికుల ను, సంఘ పెద్దలను కలవడం జరిగింది. ఈ కూడిక ,సంఘ పెద్దలకు ఎంతో ప్రేరణ ను ఇచ్చింది. మరియు ఆయా ప్రాంతాల్లోని ప్రజా సమూహాలకు సువార్తను అందించేందుకు తగిన నిర్ణయాలు తీసుకోవడంలోనూ, వచ్చిన వారందరికీ ఆశీర్వాదకరంగానూ నిలిచింది.

### మిషను సమావేశం, ఢిల్లీ.

2024 అక్టోబర్ 31 వ తారీఖున మన మిషనరీలు మరియు మొబిలైజేషన్ నాయకులు ఢిల్లీలో ఒకరోజు మొబిలైజేషన్ ప్రార్థనా కూడికను నిర్వహించారు. ఈ కూడిక లో పాల్గొన్న సభ్యులందరినీ దేవుని ఆత్మ కదిలించింది.

### ఉత్తరాఖండ్, హర్యాణ మిషను ఫీల్డ్‌ల సందర్శన

నవంబరు 1-6 తారీఖుల మధ్యలో నేను ఫీల్డు నాయకులతో కలిసి ఉత్తరాఖండ్, హర్యాణా లలో పరిచర్య చేస్తచేస్తున్న మిషనరీలను సందర్శించడం జరిగింది. ఈ రాష్ట్రాల్లో మరి ముఖ్యంగా ఉత్తరాఖండ్ లో మన మిషనరీలు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి అర్థం చేసుకోవడానికి ఈ సందర్శన ఎంతగానో ఉపయోగపడింది.

### రాజస్థాన్ స్వర్ణోత్సవ సంబరాలు

నవంబరు 5వ తారీఖున రాజస్థాన్ మిషనరీలు, విశ్వాసులు ఎఫ్ఎంపిబి వారి రాజస్థాన్ పరిచర్యలో 50 సంవత్సరాలు పాటు దేవుడు చూపిన విశ్వసనీయతను బట్టి, హనుమాన్ ఘర్‌లో చర్చి నిర్మించిన 25 సంవత్సరాలను బట్టి దేవునికి కృతజ్ఞతా ఆరాధన నిర్వహించారు. ఈ కూడికలో పాల్గొన్న విశ్వాసులు, నాయకులు ఇంకా లక్షలాదిమందికి సువార్తను అందించాలనే సవాలును స్వీకరించారు.

### కార్యనిర్వాహక కమిటీ వారి భేటీ

కొత్తగా ఏర్పడిన కార్యనిర్వాహ కమిటీ వారు 221 వ కార్యనిర్వాహక భేటీని 2024 నవంబర్ 9 10 తారీకుల్లో నిర్వహించుకున్నారు.

### హైదరాబాదులో జాతీయ మిషను సదస్సు

2024 నవంబర్ 13-15 తారీఖుల మధ్య హైదరాబాదులో ద నేషనల్ మిషన్ కాన్ఫరెన్స్ నిర్వహించబడింది. వందలాది మిషను సంస్థలకు చెందిన 850 మందికి పైగా దేవుని బిడ్డలు ఇందులో పాల్గొని దైవాశీర్వాదాలు పొందారు.

**డిసెంబర్ నెలలో నిర్వహించబోతున్న పలు కార్యక్రమాల కొరకు ప్రార్థించగలరు**

### విభాగ అధిపతుల భేటీ

డిసెంబర్ 1 నుండి 4వ తారీఖుల మధ్య పెరియామలైలో, విభాగ అధిపతుల ఉపవాస ప్రార్థన, ప్రణాళికా సదస్సు ఉండబోతోంది.

### జార్ఖండ్ రాష్ట్ర ఎన్ఈఎల్ఎల్సి లో మిషనరీల ప్రతిష్టాపన

జార్ఖండ్ రాష్ట్ర ద నార్తర్న్ ఇవాంజెలికల్ లూథరన్ చర్చి వారు డిసెంబర్ 11వ తారీఖున మన మిషనరీలను, సువార్తికులను దైవ పరిచర్యకై ప్రతిష్టించడానికి సుముఖత చూపారు. మన పరిచర్య మరింత బలోపేతం కావడానికి ఎంతో ముఖ్యమైన ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి అంగీకరించిన ఎన్ఈఎల్సి మోడరేటర్ గారికి, బిషప్ గారికి మరియు ఎన్ఈఎల్సి కార్యదర్శి గారికి ఎఫ్ఎంపిబి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఉంది. మూడు రోజులపాటు నిర్వహించబడే ఈ ప్రతిష్టాపనా శిక్షణా శిబిరంలో పాల్గొనే సభ్యుల కొరకు, ఈ ప్రతిష్టాపనా కార్యక్రమం కొరకు దయతో ప్రార్థించగలరు.

### జార్ఖండ్ సందర్శన

మిషనరీల ప్రతిష్టాపనకు కొద్దిరోజుల ముందు, ఆ తరువాత నేను జార్ఖండ్ లోని మాల్టో మరియు సంతాళ్ మిషను ఫీల్డ్‌లను సందర్శించబోతున్నాను.

### ఓటిసి బోర్డు

జార్ఖండ్ రాష్ట్రంలోని కేయిరాబనీ లో ఉన్న ద బోర్డ్ ఆఫ్ అవుట్ రిచ్ ట్రైనింగ్ సెంటర్ వారిని డిసెంబర్ 10వ తారీఖున కలవబోతున్నాను. ఈ బోర్డు నందు ఎన్ఈఎల్సి మరియు ఎఫ్ఎంపిబి నాయకులు సభ్యుల ుగా ఉంటున్నారు.

### సాంఖ్వి హాస్టల్ ప్రతిష్టాపన


డిసెంబర్ 20వ తారీకున మహారాష్ట్రలోని సాంఖ్విలో ఉన్న మన హాస్టల్ భవన సముదాయంలో మరొక నూతన భవనాన్ని దైవమహిర్థం ప్రతిష్టించబోతున్నాం.

### తమిళనాడు రాష్ట్ర ఫీల్డుల సందర్శన

నేను, డిసెంబర్ 27 నుండి 29 తారీఖుల మధ్య తమిళనాడు రాష్ట్ర మిషను ఫీల్డ్‌ల సందర్శనకు వెళ్లనున్నాను. 2024 సంవత్సరం అంతటిలో మీరందరూ ఎంతో త్యాగపూరితంగా మన పరిచర్య చేసిన ప్రార్థనలు, వ్యక్తిగత పాలుపంపులు మరియు ఇతరత్రా సహాయ సహకారాలను బట్టి ఎఫ్ఎంపిబి తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ సంవత్సరంలోని చివరి నెలలోకి మనం ప్రవేశిస్తూ ఉండగా, రక్షకుడైన యేసుక్రీస్తు వారు ఈ లోకంలోనికి ప్రవేశించిన ఈ అడ్వెంటు తరుణంలో దేవుని శుభాశీస్సులు మీ అందరిపై ఉండాలని మీ అందరి కొరకు ప్రార్థిస్తున్నాం. భారతదేశ ప్రజలందరికీ విమోచన, రక్షణ సందేశాన్ని అందించడం కొరకు మనందరం కలిసి పని చేద్దాం. దేవుడు మిమ్మల్ని ఆశీర్వదించును గాక!

యేసుక్రీస్తు అనే అద్భుతమైన క్రిస్మస్ బహుమానాన్ని బట్టి స్తుతులతో మీ హృదయాలు ఉప్పొంగును గాక మరియు ఆయన అనుగ్రహించు సంతోషానందాలు మీ హృదయాలకు ఇప్పుడు మరియు 2025 సంవత్సరంలోనూ నిలచి ఉండును గాక!

ప్రభువు పరిచర్యలో మీ సహ సేవకుడు



**రెవ. జాన్ బెర్లిన్ యస్**



# దైవ కుమారుడ్ని మనుష్య కుమారునిగా పొందుటకు, తద్వారా నేను దేవుని కుమారుడిని అవుటకు ఏపాటి వాడను!

**మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని, తన్ను తానే రిక్తునిగా చేసికొనెను (ఫిలిప్పీ 2:7)**

దైవ కుమారుడ్ని మనుష్య కుమారునిగా పొందుటకు, తద్వారా దేవుని కుమారుడిని అవుటకు నేను ఏ పాటి వాడను? అనే ఈ సంక్లిష్ట, శక్తివంతమైన పదబంధం నిగూఢమైన గంభీరమైన దేవుని కృపామహదైశ్వర్యాన్ని ప్రతిబింబింప చేస్తుంది. దేవునితో మనల్ని తిరిగి సమకూర్చడానికి, దైవ కుమారుడు మనుష్య కుమారుడయ్యాడు. ఇటువంటి ఘన బహుమానాన్ని పొందడానికి మనం అపాత్రులం. దేవుడైతే తన కృప, ప్రేమలను బట్టి దీన్ని సాధ్యపరిచారు. పరిపూర్ణ దేవుడు, పరిపూర్ణ మానవుడిగా యేసు ఈ లోకంలోకి ప్రవేశించారు. తద్వారా మనం దేవుని కుటుంబంలోని ఆయన కుమారులు కుమార్తెలము అనే అత్యున్నత స్థానంలోనికి తీసుకోబడ్డాం. మానవజాతి చరిత్రలో ఎప్పుడూ ఇటువంటి సరిపోల్చలేని మహిమను ఎవ్వరూ ఎవ్వరితోనూ పంచ కోలేదు, పంచుకోబోరు.

బెత్లెహేము నందు మహిమ, విధేయతనే రెండు తీవ్ర భిన్న విశేషణాల కలయిక మనకు సాక్ష్యంగా నిలుస్తుంది. మహిమ యొక్క అత్యున్నత స్థానం నుండి అవమానం యొక్క అతిలోతైన స్థానానికి, పరలోకంలోని అత్యున్నత స్థాయి నుండి భూమిలోని అతి పాపమయ పరిస్థితుల మధ్యలోనికి, పరమ ఉన్నత స్థాయి నుండి అతిదయనీయ స్థితికి, సింహాసనం నుండి సిలువ వద్దకు – దిగిరావడం ఎంత లోతైన అత్యద్భుతకర రాకయో కదా? సృష్టిని చేసిన వాడు, అదుపు ఆజ్ఞలను రూపించినవాడు, సర్వ సృష్టిని కాపాడి పోషించువాడు ఈ భూమిపైకి అత్యద్భుత ఘనరూపంలో కాక అతి సూక్ష్మ, అతి దుర్బల రూపంలో, పశువుల తొట్టిలో పొత్తిగుడ్డలలో చుట్టబడి సంపూర్ణ దైవత్వంలో ప్రవేశించారు. మనుష్యునికి దేవునికి మధ్య సుసంపూర్ణ మధ్యవర్తిగా ఉండటానికీ, మానవుని విలక్షణమైన లక్షణాలను కలిగి ఉండటం కోసం యేసుక్రీస్తుకి మానవత్వం ఎంతో అవసరం. ఆయన కేవలం దేవునిగానే ఉన్నట్లైతే ఆయన మనల్ని స్పృశించే అవకాశం కూడా ఉండేది కాదు. ఒకవేళ ఆయన మనిషిగా ఉన్నట్లైతే ఆయన కూడా మనవలె రక్షణ అవసరతను కలిగి ఉండేవారు. అయితే యేసు సంపూర్ణ దేవుడు మరియు సంపూర్ణ మానవునిగా స్త్రీ గర్భంలో జన్మించి మనవలె మానవత్వాన్ని కలిగి జీవించారు. దేవుని నుండి జన్మించిన ఆయన పాపరహితునిగా జీవించారు. సిలువపై మరణించినప్పుడు ఆయన పాపివలె మన అపరాధాన్ని భరించలేదు, ఆయన రక్షకుని వలె ఆ అపరాధాన్ని భరించారు. ఇదే దేవుని రక్షణ ప్రణాళిక.

**విలక్షణమైన పేరు ఇమ్మానుయేలు**

బైబిల్ గ్రంథంలో ఇమ్మానుయేలు అనే పేరు మూడుసార్లు కనబడుతుంది ( యెషయా 7:14,8:8; మత్తయి 1:23). ఈ పేరు గంభీరమైన ఆత్మీయ సత్యాలను బయలుపరుస్తుంది. ఒక బైబిల్ వ్యాఖ్యాత– ఈ ఒక్క పేరు, మానవజాతి అందరి అవసరాలను మరియు దేవుని సమస్త రక్షణ ప్రణాళికను ఇముడ్చుకుని ఉంది అని వ్యాఖ్యానించారు.

విశ్వాసాలకు అతీతంగా ఎక్కువ శాతం మంది ప్రజలు, దేవుడు సర్వవ్యాపి, సర్వశక్తిమంతుడు, సర్వజ్ఞుడు అని ఒప్పుకుంటారు. అయితే ఇమ్మానుయేలు అనే పేరు ఎందుకంత విలక్షణమైంది? పాతనిబంధనలో

ఇమ్మానుయేలు అనే పేరు నిరీక్షణ, జయం, ప్రవచన నెరవేర్పుకు ప్రతీకగా ఉంటుంది. క్రొత్త నిబంధనలో ఈ పేరు యేసుక్రీస్తు పుట్టుకకు సంబంధించినదిగా ఉంటూ మరింత లోతైన ప్రాముఖ్యతను కలిగి ఉంది. దేవుడు మానవుని తన స్వరూపంలో సృష్టించాడు, అయితే మానవుడు పాపంలో పడిపోయినప్పుడు ఆయన తన్నుతాను ఇమ్మానుయేలుగా బయలుపరచుకుని వారిని విమోచించడానికి వారి మధ్య నివసించాడు. సి.ఎస్. లూయిస్ గారి మాటల్లో చెప్పాలంటే "మనుష్య కుమారులను దైవ కుమారులుగా చేయడానికి దైవ కుమారుడు మనుష్య కుమారుడయ్యాడు". పాపం ద్వారా మానవుడు కోల్పోయిన దేవుని రూపాన్ని పునరుద్ధరించడానికి యేసు మానవుడయ్యాడు.

నశించిపోయిన మానవజాతిని వెదకి రక్షించాలని దేవుడు ఎందుకు అనుకున్నాడు? ఆదికాండం 1: 27– "దేవుడు మానవుని తన స్వరూపంలో సృష్టించాడు". ఆదికాండం 2:7 – దేవుడు మనిషిని మంటి నుండి తయారుచేసి అతని నాసికారంధ్రములలో జీవాత్మని ఊదాడని తెలియజేస్తాయి. మానవజాతి దేవుని స్వరూపాన్ని మాత్రమే కలిగి ఉండటం లేదు కానీ, అది ఆయన జీవాత్మను కూడా కలిగి ఉంది. ఈ దైవిక బంధం సహజంగానే మనం దేవుని వెదకడానికి అవసరమైన స్పృహను కలిగిస్తుంది. మనం దాన్ని గ్రహించినా గ్రహించకపోయినా ఇది సత్యం. సుదూర ప్రాంతాల్లో నివసించే ఆటవికులు సైతం తమ రూపంతో దేవుణ్ణి తయారు చేసుకుంటారు. దీన్నే అ కా 17:23 లో ఏథెన్స్ లో కనిపించిన "తెలియని దేవుడు" కి చెందిన విగ్రహం అని పౌలు వివరించాడు.

ప్రతి మానవుడిడి దేవుని ఉనికి గురించిన "సాధారణ ప్రత్యక్షత" ఉంటుంది. అయితే యేసుక్రీస్తు గురించి తెలియడానికి వారికి "ప్రత్యేక ప్రత్యక్షత" యొక్క అవసరముంటుంది. దీని గురించి యోహాను ఎంతో స్పష్టంగా తెలియజేస్తూ- దేవుని కుమారుని అంగీకరించు వానిలో జీవం ఉంటుంది అని, అలా అంగీకరించని వారిలో జీవం ఉండదు" (యోహాను 5:12) అని తెలియజేస్తాడు. ఇమ్మానుయేల్ దేవుడు మనకు తోడు, ఆయన మాత్రమే మనల్ని దేవునితో సమాధానపరచగలరు, మన జీవితాలను సుసంపూర్ణం చేస్తూ దానికి ఒక అర్థాన్ని కలిగించగలరు. యేసుక్రీస్తు వారి ద్వారానే మన పాపాలు క్షమించబడతాయి, సృష్టికర్తతో మనం సమాధానపరచబడతాం.

## ఇమ్మానుయేలు రాజ్య పరిపాలన నిజంగా విలక్షణమైనది

ప్రవక్తయైన మీకా, మీకా 5:2 లో – " బేత్లెహేము ఎఫ్రాతా, యూదా వారి కుటుంబములలో నీవు స్వల్పగ్రామమైనను నా కొరకు ఇశ్రాయేలీయులను ఏలబోవువాడు నీలో నుండి వచ్చును?" అని ప్రవచించాడు. యేసు ఇమ్మానుయేల ుగా ఎంతో విధేయతతో బెత్లెహేము నందు జన్మించాడు. ఆయన దావీదు వంశావళికి చెందిన వాడైనప్పటికీ ఆయన వంశవృక్షంలో రూతు అని మోయాబీయురాలు ఉంది. యేసు, ఆధ్యాత్మిక ఇశ్రాయేలుకు రాజు, భౌగోళిక రాజ్యానికి కాదు. ఆయన రాజ్యం పరలోక సంబంధమైనది, దాని పునాదులు భూలోక సృష్టికి ముందు నుంచే ఉన్నాయి. ఆయన ధనవంతుడైనప్పటికీ మన కోసం దరిద్రుడయ్యాడు (2 కొరింథీ 8:9) ఆయన ఈ లోకంలోని రాజులందరి కంటే భిన్నమైనవాడు. మరియు జోలపాటలు ఆయన రాజ్యాన్ని నినదించాయి. సింహాసనం నుండి బలవంతుల ను పడద్రోసి దీనులను ఎక్కించెను (లూకా 1: 51 -55). ఈ క్రిస్మస్ తరుణంలో మన జీవితాల్లో ఆయన రాజ్యం ఎంతవరకు విస్తరించి ఉంది మరియు మన మాటలు క్రియల్లో అవి ఏవిధంగా ధ్వనిస్తున్నాయి అని మనల్ని మనం పునర్విమర్శించుకోవాలి.

## ఇమ్మానుయేల అను పిలుపు నిజముగా విలక్షణమైనది

దేవుడు మనుష్యుడైనప్పుడే ఆయన రాజ్యం ఈ లోకంలో ప్రారంభమైంది. యేసు తన మొదటి సందేశంలో- "మారుమనస్సు పొంది సువార్తని నమ్ముడని చెప్పుచు దైవ సువార్త ప్రకటించెను". యేసు, దేవుని రాజ్యం గురించి 120 సార్లు పైగానే మాట్లాడారు. అది ప్రస్తుత మరియు భవిష్యత్‌కాల నేపధ్యాలలో వివరించబడింది. ఆయన ఆధ్యాత్మిక రాజ్యం ఇప్పటికే ప్రారంభమై ఉండగా, అది భవిష్యత్తులో పూర్తిగా వాస్తవ రూపంలోకి రానున్నది. ఏ ఒక్కరూ నశింపక, అందరూ తన గురించి తెలుసుకుని తన వద్దకు రావాలన్నదే దేవుని చిత్తం. ఈ భూ ప్రపంచం అంతటా ఆయన రాజ్యాన్ని విస్తరింప చేయాలన్నదే మన పిలుపు. భారతదేశంలో, దేవుని వెతికేవారు అసంఖ్యాకంగా ఉన్నారు. వారందరూ ఇమ్మానుయేల్ ని గురించి తెలుసుకున్నప్పుడే వారి ఖాళీ హృదయాలు నింపబడతాయి, యేసుక్రీస్తు ద్వారా వారు నిజమైన సృష్టికర్తతో సహవాసం కలిగి ఉండగలరు.

ఇమ్మానుయేలుని ఉద్దేశం నిజంగా విలక్షణమైనది:

క్రిస్మస్ యొక్క కేంద్రకమే ఒక మిషనుగా ఉంటూ ఉంది. క్రిస్మస్, దేవుని మిషనుయై ఉంది. యేసే అతి గొప్ప మిశ్రమ సంస్కృతుల మిషనరీ, ఆయన పరలోక మహిమ నుండి ఒక స్త్రీకి గర్భంలోనికి వచ్చారు. ఆయన సంఘంగా మనం, మిశ్రమ సంస్కృతుల మిషనరీలను పంపి, ప్రతీ తెగ భాష జాతుల నుండి దేవుని ఆరాధించే వారిని ఆయన చెంతకు తీసుకురావాలి. క్రిస్మస్ పండుగను వేడుకగా

నిర్వహించుకోబోతున్న మనం, దేవుని మొదటి రాకడను గుర్తు చేసుకుంటూ ఇంకా యేసుక్రీస్తు గురించి తెలియని వారిని ఆయన గురించి తెలుపుతూ, వారిని రెండవ రాకడ కొరకు సిద్ధం చేయాలి.

**నేను విలక్షణమైన వాడినా? నేను ఏ పాటి వాడను?**

ఇంతటి మహిమను, ఇమ్మానుయేలుని వాగ్దానాలను పొందడానికి నేను ఏ పాటి వాడను? క్రీస్తు అనుగ్రహించిన ఇమ్మానుయేలు అనే ఈ విలక్షణమైన వాగ్దానం ఎంతో గాంభీర్యంతో, నేను నీతో అంతం వరకూ సదా కాలం ఉన్నాను (మత్తయి 2: 20 )అనే భరోసాని ఇస్తుంది. ఈ వాగ్దానం కేవలం ఆనాటి శిష్యులకు మాత్రమే కాక, మిషను ఫీల్డ్‌లలో సువార్త ప్రకటిస్తున్న విశ్వాసులందరికీ వర్తిస్తుంది. దేవుడు, యేసుక్రీస్తుగా జన్మించడం ద్వారా మన దేశం, మన సమయం, మన చరిత్రలోనికి, ఇంకా చెప్పాలంటే మన వ్యక్తిగత జీవితాల్లోనికి ప్రవేశించారు. క్రీస్తే ఇమ్మాయేల్ - ఈ దేవుడే మనకు తోడు. ఈ దేవుడు ప్రతీ దినం అత్యంత సన్నిహితంగా వ్యక్తిగతంగా మనతో ఉంటూ ఉన్నారు. యేసుక్రీస్తు మహిమకు మార్గమై ఉన్నారు. యేసు, తన మహిమకు మనం సాక్షులుగా ఉండాలని మాత్రమే కోరుకోవడం లేదు గానీ ఆయన తన మహిమను మనతో పంచుకోవాలని కోరుకుంటున్నారు. అణుకువతో కూడిన ఆయన అడుగుజాడల్ని అనుసరిస్తూ, ఆయన మహిమకు సాక్షులుగా మనం నిలబడినప్పుడు, మన కోసం మహిమ కిరీటం ఎదురుచూస్తూ ఉంటుంది (2 కొరింథీ 3: 18 ). క్రిస్మస్ తరుణం అత్యద్భుతంగా సమీపిస్తూ ఉండగా 2020 సంవత్సరాల క్రితం జరిగిన మహిమాయుక్తమైన యేసుక్రీస్తు పుట్టుక ,"నేను మీతో నిరంతరం ఉన్నాను" (మత్తయి 28:20) అనే అతిగొప్ప వాగ్దానం మన హృదయాలకు తలంపులకు సదా కాలం తోడై ఉండును గాక! చెప్పనశక్యము కానీ ఆ వరమును పొందుటకు నేను ఏ పాటి వాడను? ( 1 కొరింథీ 9:15) అని మనల్ని మనం తరచి ప్రశ్నించుకుంటూ, క్రీస్తు కొరకు జీవిద్దాం

**– రెవ డాక్టర్ జె. జె, హ్యారిస్**
కార్యదర్శి, ఎఫ్ఎంపిబి– కేంద్ర కార్యాలయం

## మిషనరీ ప్రతిష్టలు



2024 ఆగస్టు 11వ తారీకు, ఆదివారం రోజున నరసాపూర్‌లోని జిడిఎం అసెంబ్లీ నందు నిర్వహించబడిన 5 గురు మిషనరీల ప్రతిష్టాపనా కార్యక్రమాన్ని బట్టి దేవుని ఎంతగానో స్తుతిస్తున్నాం. రాజస్థాన్ లోని గుజియా ఫీల్డ్ మిషనరీకి, కుమారి కొమ్మర మిన్నీ గ్రేస్ గారు దాతృత్వం వహిస్తూ ఉండగా, మరొక మిషనరీ కి శ్రీ. వి.జయరాజ్ గారు దాతృత్వం వహిస్తున్నారు. మహారాష్ట్రలోని ఆళ్లపల్లి మిషనరీ కి శ్రీ. వి. ప్రేమ్ గారు మరియు శ్రీ వి. కళాధర్ గార్లు దాతృత్వం వహిస్తూ ఉండగా, జార్ఖండ్ రాష్ట్ర సంతాళ్ ప్రాంత మిషనరీకి– ద నర్సాపూర్ జిడిఎం అసెంబ్లీ వారు దాతృత్వం వహిస్తూ ఉండగ, మహారాష్ట్రలోని ఎట్టపల్లి ఫీల్డ్ మిషనరీని శ్రీ కొమ్మర మ్యాథ్యూ డేనియల్ గారు దాతృత్వం వహిస్తున్నారు. ఈ మిషనరీల ప్రతిష్టాపనా కూడికను నరసాపూర్ జీడీఎం అసెంబ్లీ వారు నిర్వహించారు. ఈ కూడిక– సహో. కే. ఫ్రాన్సిస్ పాల్ గారు, కమిటీ కార్యదర్శి గారైన శ్రీ. జయ రత్నం గారు, జాయింట్ కార్యదర్శి మరియు పాస్టర్ ఎం ఫ్రాన్సిస్ పాల్ గారితో పాటు పశ్చిమగోదావరి మొబిలైజేషన్ కార్యదర్శి గారైన రెవరెండ్ ప్రశాంత్ మీసాల గార్ల నేతృత్వంలో జరిగింది. మన మిషనరీలందరికీ ప్రార్థన మరియు ఇతర అంశాలలో దాతృత్వం వహించడానికి ముందుకు వచ్చిన వారందరిని బట్టి దేవుని స్తుతిస్తున్నాం.

**– రెవ. ప్రశాంత్ మీసాల**, మొబిలైజేషన్ కార్యదర్శి, పశ్చిమగోదావరి జిల్లా.

మన మిషనరీకి దాతృత్వం వహించడానికి ముందుకు వచ్చిన రెవ. బైరపోగు శామ్యూల్ బాబుగారినీ, వారి బేతని బాప్టిస్టు చర్చిని బట్టి దేవుని స్తుతిస్తున్నాం.
దేవుని కృపతో, సెప్టెంబర్ 29వ తారీఖున రాజస్థాన్ మిషనరీని దైవ పరిచర్యకై ప్రతిష్ఠించడం జరిగింది.
ఈ మిషనరీకి తమ ప్రార్థనలు మరియు ఇతరత్రా సహాయ సహకారాలు అందించడానికి ముందుకు వచ్చిన దాతలందరికీ మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

– ఎఫ్ఎంపిబి కుటుంబం, సికింద్రాబాద్.





సహో. కమలా గారు మరియు వారి హోప్ ఇవాంజెలికల్ చర్చి వారు ఒక మిషనరీకి దాతృత్వం వహించడానికి ముందుకు వచ్చారు.
సెప్టెంబర్ 29వ తారీఖున జమ్మూ లో పరిచర్య చేస్తున్న మన మిషనరీని దైవ మహిమార్థం ప్రతిష్ఠించడం జరిగింది.
మన మిషనుకు సహాయ సహకారాలు అందించడానికి ముందుకు వచ్చిన ఈ చర్చిని బట్టి దేవునికి వందనాలు తెలియజేస్తున్నాం.

– ఎఫ్ఎంపిబి కుటుంబం, సికింద్రాబాద్.

ఆత్మల సంఘం చర్చి వారు 3వసారి మిషనరీ కి దాతృత్వం వహించడానికి ముందుకు వచ్చారు. అక్టోబర్ 7 తారీఖున బీహార్ లో పరిచర్య చేస్తున్న మిషనరీని దైవ మహిమార్థం ప్రతిష్ఠించారు.
వీరి నిరంతర ప్రార్థన సహాయ సహకారాలను బట్టి దేవుని స్తుతిస్తున్నాం.

– పాస్టర్. సామ్ బెన్నీ





అక్టోబర్ 27వ తారీఖున, గుంటూరులోని న్యూ లైఫ్ చర్చి నందు చత్తీస్‌ఘడ్ లో పరిచర్య చేస్తున్న మన మిషనరీ సహో. మోజస్ ప్రణీత్ దైవ పరిచర్యకై ప్రతిష్ఠించడం జరిగింది. వీరికి శ్రీమతి చంద్రకళ గారు దాతృత్వం వహిస్తున్నారు. మన మిషనరీకి ప్రార్థన మరియు ఇతర సహాయ సహకారాలు అందించడానికి ముందుకు వచ్చిన వీరిని బట్టి దేవునికి వందనాలు తెలియజేస్తున్నాం.

– రెవ. ప్రశాంత్ కుమార్, గుంటూరు

# రతియ



## సంఘ చరిత్ర

### రతియ ఫీల్డ్,
### హర్యాణ ప్రాంతం
### ఉత్తర జోన్

రచయిత: శ్రీమతి డి ఆగ్జెస్ ఎడ్వర్డ్

**సాధారణ విషయాలు**

రత్తన్ నాథ్ అనే హైందవ సాధువు పేరు ఈ పట్టణానికి పెట్టబడింది. ఇక్కడి 6000 సంవత్సరాల నాటి పలు ప్రాచీన చిహ్నాలు భారతదేశ, హర్యాణ లకు చెందిన ఉన్నత చరిత్రకు ఆనవాళ్లుగా నిలుస్తూ ఉన్నాయి. రతియ పట్టణం ఉత్తర ఫతేహాబాద్ కు 23 కిలోమీటర్ల దూరంలో గగ్గర్ నది ఒడ్డున ఉంటుంది. ఈ ప్రాంతం సముద్ర ఉపరితలానికి 210 మీటర్లు అనగా 688 అడుగుల ఎత్తులో ఉంది.

**ప్రారంభ పరిచర్య**

రతియా మిషను ఫీల్డు 1994 జులై 7వ తారీఖున ప్రారంభించబడగా, పథనిర్దేశిక మిషనరీలైన శ్రీ రాజా అడ్విన్ మోజస్ గారు వారి సతీమణి శ్రీమతి వనిత రాణి గార్లు 1994 జులై 15వ తారీఖున అక్కడికి వెళ్లి దైవ పరిచర్యను ప్రారంభించారు. 1994 ఆగస్టు నెలలో క్రైస్తవ వ్యతిరేక సమూహాల ద్వారా ఈ మిషనరీ దంపతులు అనేక బెదిరింపులను ఎదుర్కొన్నారు. ఆ క్రైస్తవ వ్యతిరేక సమూహం వారు ఈ దంపతులను క్రైస్తవేతర దేవుళ్ళకు జేజేలు చెప్పవలసిందిగా బలవంతం చేశారు. అయితే దేవుడు మన మిషనరీలకు వారి ప్రార్థన ద్వారా సహాయం చేసి అనేక ఆత్మలను సంపాదించేందుకు తోడ్పడ్డారు.

శ్రీ రాజా ఎడ్విన్ మోజెస్ గారు మరియు వారి కుటుంబం రతియా మిషన్ ఫీల్డు పరిచర్యకై ప్రారంభించబడక ముందు 1993లో, శ్రీ రాజా అడ్విన్ మోజస్ గారు, శ్రీ దేవాన్నుకం గార్లు రతియను ఔట్రీక్ సెంటర్ గా చేసుకుని



ప్రతీ సోమవారం అక్కడికి వెళ్లి సువార్త కరపత్రాలను పంచుతూ ఉండేవారు. అటువంటి ఒకానొక సందర్భంలో భగత్ సింగ్ చౌక్ వద్ద కరపత్రాలు పంచుతున్న మన వారికి ఒక ఉన్మాద ముఠాని ఎదుర్కోవలసి వచ్చింది. ఆ సమయంలో అక్కడ ఉన్న ఒక తమిళ సైనికుడు మనవారిని కాపాడి, ఆ ప్రాంతంలో ఉన్న విపరీతమైన వ్యతిరేకత గురించి హెచ్చరించారు.

మొదట్లో మధ్యప్రదేశ్‌లోని సోదార్ ప్రాంతం నుండి వచ్చిన ఒక ముస్లిం కుటుంబం లోను, మరికొన్ని అద్భుతాలు జరగడంతోనూ ఈ గ్రామంలో సువార్త పట్ల సానుకూలత మొదలైంది. అలా అద్భుతాలు పొందిన వారిలో ఒకరి బంధువైన శ్రీ బీర్బల్ గారు దురాత్మబారిన పడటంతో ఆ కుటుంబం వారు మన మిషనరీల సహాయం అర్థించారు. దాంతో మిషనరీలు ఆ కుటుంబాన్ని దురాత్మబారి నుండి విడుదల చేయడంతో, వారందరూ 1997లో యేసుక్రీస్తుని అంగీకరించారు. రాజా అడ్విన్ మోజస్ గారు

వారికి బాప్తిస్మమివ్వడంతో, వారు ఇతరులతో కలిసి ఆ ప్రాంతమంతా సువార్తను వెదజల్లడం ప్రారంభించారు.

1999 డిసెంబర్ 24న రతియా సంఘ పెద్ద శ్రీ బీర్బల్ గారు తన స్నేహితుడైన శ్రీ మగార్ సింగ్ గారికి సువార్తను పంచడం జరిగింది. అప్పటికే మగార్ సింగ్ గారి కుటుంబం ఆత్మీయ బంధకాలలో కొట్టుమిట్టాడుతూ ఉంది. క్రిస్మస్ రోజున ఆ ఇద్దరు కుటుంబాలు వారు సంఘానికి వచ్చి ఆరాధనలో పాల్గొని దేవునికి ప్రార్థించారు. ఆరోజు రాత్రి మగార్ సింగ్ గారి కలలో సాతాను కనబడి అప్పటికే యేసు ఆ ఇంటిలోకి వచ్చి ఉండటంతో తాను ఇక ఆ ఇంట్లో ఉండలేనని విలపించడాన్ని చూశారు. శ్రీమతి బీర్బల్ గారికి కూడా ఇటువంటి కలే వచ్చింది. ఆ కలలో సాతాను తనకు మరొక ఇంటిని చూపించమని అడగ సాగింది. ఆమె దాన్ని నరకంలోకి పంపివేసింది. డిసెంబర్ 26 నాటికి మగార్ గారి కుటుంబం సంపూర్ణ శాంతి సమాధానం అనుభవించి, తమ సాక్షాన్ని అందరితో పంచుకోవడం ప్రారంభించారు.

రతియ సంఘ పెద్ద హిరాలాల్ గారు వాస్తవానికి ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ఫరీదాబాద్ జిల్లాకు చెందినవారు. వీరు 40 సంవత్సరాల క్రితం రతియకు వలస వచ్చారు. వీరు రవిదాస్ చమర్ తెగకు చెందినవారు. వీరు హైందవ పూజారుల కుటుంబంలో పెరిగి పెద్దవారయ్యారు. ఒకే



సమయంలో వీరి తండ్రి గారి మరణం, ఆ తర్వాత వీరికి తీవ్రమైన అనారోగ్య సమస్యలు వచ్చాయి. ఆ సమయంలో వీరు సంప్రదించిన ఒక మాంత్రికుడు నీవు 40 రోజుల్లో చనిపోతావు అని తెలియజేశారు. దానితో ఆయన దేవుడు లేడు అనే నిర్ణయానికి వచ్చేశారు. అయితే శ్రీమతి సంతోష అనే విశ్వాసి ఆయనకు సువార్తను పరిచయం చేసి, పాస్టర్ రాజా ఎడ్విన్ మోజెస్ గారి సత్సంగ్‌కు వెళ్ళమని అతడ్ని ప్రేరేపించారు. ప్రయాసపడి భారం మోస్తున్న సమస్త జనులారా నా యొద్దకు రండి అనే వాక్యం హిరాలాల్ గారిని ఎంతో ప్రేరేపించింది. ఆయన మెల్లగా యేసుక్రీస్తుని అంగీకరించడం, ఆయనపై విశ్వాసం ఉంచడం మొదలపెట్టారు. ఆ సమయంలో, ఒకానొక భయంకరమైన క్లిష్టమైన రాత్రి వారి జీవితంలో సంభవించింది. ఆ సమయంలో హీరాలాల్ గారి భార్య ఆయన కోసం ఎంతో ప్రార్థించగా, హీరాలాల్ సంపూర్ణంగా స్వస్థత చెందారు. దానితో హృదయపూర్వకంగా యేసుక్రీస్తుని అనుసరించాలని ఆయన నిర్ణయించుకున్నారు. గతంలో మద్యపాన బానిసత్వం, తీవ్రమైన కోపం, హింసా ప్రవృత్తి కలిగిన హీరాలాల్ గారి జీవితం యేసుక్రీస్తు ద్వారా పూరిగా మారిపోయింది. ఆయన భార్య సునీత, వారి నలగురు పిల్లలూ 2001 మార్చి 4 తారీఖున సోతర్ద్గాని వద్ద బాప్తిస్మాలు పొందారు. రతియ చర్చి నిర్మాణంలో హీరాలాల్ గారు ఎంతో కీలకపాత్ర పోషించి, అక్కడ పరిచర్యలో ఎంతో చురుకుగా పాల్గొన్నారు. ఆయనతో పాటు వారి అన్నదమ్ములు కూడా వివిధ స్థాయిలలో దేవుని పరిచర్య చేస్తున్నారు. వీరి తమ్ముడు శ్యాంసుందర్ గారు వారి తోటి విద్యార్థి కొల్విందర్ కి సువార్తను అందజేశారు.

రతియ విశ్వాసులు అందరూ మధ్యప్రదేశ్ లోని సోతార్ సంఘ ఆరాధనకు హాజరవుతూ ఉండేవారు. కొంత కాలం గడిచిన తర్వాత విశ్వాసులు రతియా గ్రామంలోని తమకు ఆరాధన నిర్వహించాలని మిషనరీని అభ్యర్థించారు. దానితో శ్రీ రాజా అడ్విన్ మోజస్ గారు రతియాలోని శక్తి నగర్ లోని తన అద్దె ఇంటి వద్దనే ఆరాధనను ప్రారంభించారు. ఆ మొట్టమొదటి ఆరాధనకు నలుగురు క్రైస్తవ నర్సింగ్ విద్యార్థులతో పాటు మొత్తం పదిమంది హాజరయ్యారు.

## సంఘ ఎదుగుదల

ఓడ్ రాజపుత్ తెగలో ప్రారంభమైన చిన్న మంట చుట్టుపక్కల గ్రామాలకు విస్తరించింది. దేవుడు అక్కడ నివసించే ప్రజల మధ్య చేసిన అద్భుత కార్యాలు అనేకమంది యేసుక్రీస్తుని అంగీకరించుటకు, సంఘంలో చేరుటకు దారి చూపాయి. కొంతమంది విశ్వాసుల సాక్ష్యాలను కింద అందిస్తున్నాం.

శ్రీమతి మోనా ఏ దేవి రాణి, శ్రీ జై బీర్ సింగ్ గారి భార్య

హర్యాణ రాష్ట్ర రతియాలో జన్మించిన శ్రీమతి దేవి రాణి జై బీర్ గారు హైందవ కుటుంబంలో జన్మించి శివుడ్ని అత్యాశక్తితో ఆరాధించేవారు. 10వ తరగతి పరీక్షలు వ్రాసే సమయంలో ఆమె ఎంతో కష్టపడి చదివేవారు, పైగా ఉపవాసం ఉండి ప్రార్థిస్తూ ఉండేవారు. అయినప్పటికీ ఆమె రెండు పరీక్షలలో తప్పడం జరిగింది. దానితో ఆమెకు దేవుడిపై విశ్వాసం తొలగిపోయింది. ఆ సవాళ్లతో కూడిన సమయంలో రెవరెండ్ రాజా ఎడ్విన్ మోజస్

గారు యాకోబు 1:5 ద్వారా ఆమెతో మాట్లాడి ,ఆమెను యేసుక్రీస్తు నందు విశ్వాసం ఉంచడానికి ప్రోత్సహించారు. ఆమె ఆ వచనాన్ని ధ్యానిస్తూ పరీక్షలకు హాజరవ్వగా ఆమె పరీక్షలలో ఉత్తీర్ణురాలైంది. దానితో 2003 మే 25న తన పూర్తి విశ్వాసాన్ని యేసుక్రీస్తుపై ఉంచి బాప్తిస్మం తీసుకున్నారు. ఆ తర్వాత ఆమె వేదాంత విద్యపై ఆసక్తి చూపుతూ ఫరీదాబాద్ లో ఉన్న బైబిల్ కళాశాలలో చేరారు. ఆ విద్యను పూర్తి చేసిన తర్వాత ఆమె రతియా ప్రాంత స్థానిక సువార్తకురాలిగా పరిచర్య చేశారు. ఆ తరువాత 2008 జూన్ 11న ఎఫ్ఎంపిబిలో సంపూర్ణకాల మిషనరీ అయ్యారు.

## స్థానిక సువార్తికుడు శ్రీ గురుప్రీత్ గారి సాక్ష్యం

రతియాలోని పుట్టి పెరిగిన గురుప్రీత్ గారు విగ్రహారాధనా నేపథ్యానికి చెందినవారు. వారి తండ్రిగారైన మంగళ్ సింగ్ గారు దురాత్మ నడిపింపుతో జ్యోతిష్యం చెప్తూ ఉండేవారు. ఆయన తన ఇంటి వద్ద అనేక పూజాది కార్యక్రమాలు చేస్తూ 20 సంవత్సరాలు పాటు ఆయన జ్యోతిష్యాన్ని చెప్తూ వచ్చారు. అయితే ఒకానొక సందర్భంలో ఆయనకు తీవ్ర అనారోగ్యం సోకింది, దాంతో ఆయన తీవ్రమైన నొప్పిని, బాధను అనుభవించేవారు. ఆ వ్యాధి నుండి స్వస్థత పొందడానికి వాళ్ళు అనేక గుళ్ళు, గోపురాలు దర్శించి అనేక బలులనూ అర్పించిన లాభమేమి లేకపోయింది. ఆ సమయంలో గురుప్రీత్ గారి బంధువైన ఒకాయన మంగళ సింగ్ గారిని జమాల్పూర్ లో ఉన్న పాస్టర్ ఓం ప్రకాష్ గారి వద్దకు తీసుకువెళ్ళడంతో, అక్కడ ఆయనకు కొంత ఉపశమనం లభించింది. అయితే మొదట్లో తమ దేవుళ్ళ పట్ల ఉన్న భయం కారణంగా గురుప్రీత్ యేసుప్రభువును అంగీకరించడానికి వెనకాడాడు. ఆ కాలంలో ఆయన తన తండ్రి గారితో కలిసి చర్చికి రావడం ప్రారంభించారు. చర్చిలో డోలక్ వాయిస్తూ ఉండగా, ఆయన హృదయం మార్పు చెందడం ప్రారంభించింది. ఆ సమయంలోనే మంగళ్ గారు తమ ఇంటిలోని విగ్రహాలన్నిటినీ బయట పారవేసి, మధ్యప్రదేశ్లో ఉన్న సోతార్ సంఘానికి క్రమం తప్పకుండా రావడం ప్రారంభించారు. 2009లో గురుప్రీత్ గారు ఆయన కుటుంబం అంతా యేసుక్రీస్తుని అంగీకరించింది. ఆయన 2010లో తన తల్లిదండ్రులతో కలిసి బాబు భయ్యా గారి ద్వారా బాప్తిస్మాలు తీసుకుని తమ విశ్వాసాన్ని బహిరంగంగా ప్రకటించారు. పరిచర్యలో ఉంటూ దైవ సేవ చేయాలని బలమైన కోరిక ఉన్నప్పటికీ కుటుంబ ఆర్థిక కారణాల కారణంగా ఆయన వెనుక తీయవలసి వచ్చింది. అయితే ఆయనకు టైఫాయిడ్ జ్వరం సోకి స్వస్థత పొందిన తర్వాత వారి తండ్రి గారి హృదయం పూర్తిగా మారిపోవడంతో, ఆయన్ను మిషనరీలతో కలిసి పని చేయడానికి అనుమతించారు. చివరికి 2012 నుండి గురుప్రీత్ గారు అధికారికంగా ప్రభువు పరిచర్యలో చేరారు.

## సాంఘిక అభివృద్ధి

రతియాకు వచ్చిన మిషనరీలు అక్కడి వారి హృదయాలను సువార్తతో మార్చడం మాత్రమే కాక, అక్కడి ప్రజలు సాంఘిక అభివృద్ధి పొందటానికి తద్వారా పేదరికం పై విజయం సాధించడానికి ఎంతో కృషి చేశారు.

ఆరాధన కార్యక్రమం వివరాలు

మొదట్లో రతీయ విశ్వాసులు మధ్యప్రదేశ్లో ఉన్న సోతార్ చర్చి ఆరాధనకు హాజరవుతూ ఉండేవారు. ఆ తర్వాత వారు రతియాలోనే తమ కొరకు ఆరాధనను ప్రారంభించవలసిందిగా మిషనరీలను అభ్యర్థించారు. మన మిషనరీ రాజా ఎడ్విన్ మోజెస్ గారు శక్తినగర్ లో ఉన్న తన అద్దె ఇంట్లోనే మొట్టమొదటి ఆరాధనను ప్రారంభించారు. ఆ ఆరాధనకు కొంతమంది నర్సింగ్ విద్యార్థులు, నలుగురు క్రైస్తవులు హాజరయ్యారు. విశ్వాసుల సంఖ్య పెరుగుతూ ఉండటంతో వారికి మరింత పెద్ద ఆరాధనా స్థలం కావలసి వచ్చింది. దానితో వారు మన విశ్వాసి కాలూ గారి తమ్ముడి ఇంటి వద్ద ఆరాధనను నిర్వహించసాగారు. కొంత కాలం తర్వాత అక్కడ ఆరాధనకు అసౌకర్యాలు ఏర్పడడంతో స్థానికుల సహకారంతో 2006లో ఒక తాత్కాలిక షెడ్డు ని 80 వేల రూపాయలతో నిర్మించడం జరిగింది.

## సంఘ స్థలం నిర్మాణం

రతియ చర్చి నిర్మాణానికి శ్రీ పెహల్వాన్ గారి వద్ద నుండి 12 మర్ల స్థలాన్ని 12 లక్షల రూపాయలకు కొనుగోలు చేయడం జరిగింది. ఈ సంఘానికి ఓడు రాజపుత్‌లు, రాయ్ సిక్కులు, బాజీగర్‌లు, ధనక్, బాల్మీకి తెగలకు చెందినవారూ హాజరవుతారు. మొదట్లో రతియా లో కొన్ని అభ్యంతరాలు ఎదురయ్యాయి. అయితే ఈ సవాళ్లను రాజా ఎడ్విన్ మోజెస్ గారు, అక్కడి విశ్వాసులూ ప్రార్థన ద్వారా జయించారు. 2011 జూన్ 21వ తారీఖున చర్చి శంకుస్థాపనా ప్రార్థన జరుగగా, 2011 నవంబర్ 25వ తారీఖున రెవరెండ్ క్రిష్టఫర్ థామస్ గారు ఈ చర్చిని దైవ మహిమార్థం ప్రతిష్టించారు. ఈ చర్చి నిర్మాణం కోసం ఎంతో మంది విశ్వాసులు తమ గుప్పెళ్లను విప్పారు. కొంతమంది 100 సిమెంటు బస్తాలను అందించారు. పేరు చెప్పడానికి ఇష్టపడని ఒక విశ్వాసి 2 లక్షల రూపాయల

ను ఇచ్చారు. ఎంతోమంది విశ్వాసులు తమ శ్రమదానాన్ని అనేక ఇతర వనరులను ఉచితంగా ఇచ్చారు. ఈ చర్చి నిర్మాణ సమయంలో శ్రీమతి వనితారాణి గారు 5 నెలల పాటు ఉపవాసం ఉండి ప్రార్థించడం గమనార్హం. ఈ చర్చి ప్రతిష్టాపనా కార్యక్రమానికి మాజీ ప్రాదేశిక, ప్రాంతీయ కార్యదర్శులు ఇతర మిషనరీలు హాజరయ్యారు.

## రతీయ ఎదుర్కొన్న సవాళ్లు

మన మిషనరీలు తరచుగా హిందూ మతోన్మాదుల నుండి సవాళ్లను ఎదుర్కొంటూ ఉండేవారు. దానితో మన మిషనరీలు ఉండే ఇంటి యజమానులు వాళ్ళను తరచుగా ఖాళీ చేస్తూ ఉండేవారు. ఒక సమయంలో ఒక వార్డు సభ్యుడు మన మిషనరీలను ఘోరంగా బెదిరించి, అపాయం కలిగించాలనుకున్నాడు. ఆ తర్వాత ఆయనకు షుగర్ వ్యాధి వలన కలిగిన అనారోగ్యం కారణంగా, కాలు తీసివేయవలసి వచ్చింది. వీటితోపాటు అక్కడి స్థానిక యువనాయకుడు క్రైస్తవుల కదలికలపై, వారి ఫోను సంభాషణలపై ఆరా తీస్తూ ఉండేవాడు. అయితే అక్కడి ఒక తమిళ కుటుంబం వారు అతని చర్యలు గురించి మిషనరీల ను ఎప్పటికప్పుడు హెచ్చరిస్తూ ఉండేవారు.

సంఘ కార్యక్రమాలు ఇతర వివరాలు

## ఔట్రీచ్ పరిచర్య

ప్రతి వారం సంఘ పెద్దలు చుట్టుపక్కల ప్రాంతాలకు వెళ్లి కరపత్రికలిస్తూ సువార్తను ప్రకటిస్తారు. ప్రతి శనివారం చిన్నారుల కొరకు బైబిల్ తరగతులు నిర్వహించబడతాయి. ఈ కార్యక్రమానికి 50 నుంచి 70 మంది చిన్నారుల హాజరవుతారు. దీనిని స్థానిక సువార్తికుడైన గురుప్రీత్ గారు, వారి కుటుంబ సభ్యులు నిర్వహిస్తారు. ఆ చర్చిలో వారి అనేక కార్యక్రమాల కారణంగా ఈ చర్చిలో 90 శాతం మందికి పైగా బాప్తీస్మాలు పొందారు. ప్రతి నెలా యవ్వనస్తుల కొరకు, స్త్రీల కొరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ప్రతి మంగళవారం విశ్వాసుల సమస్యల కొరకు ప్రార్థనా కూడిక నిర్వహించబడుతుంది. ప్రతి బుధవారం ఉపవాస ప్రార్థనలు నిర్వహించబడతాయి. ఆదివారం జరిగే ఆరాధనా కార్యక్రమాన్ని సంఘ పెద్దలు, స్థానిక సువార్తికుడు, మిషనరీలు నడిపిస్తారు. ఈ ఆరాధనకు 70 నుండి 100 మంది విశ్వాసులు హాజరవుతారు. రతియా సంఘ సభ్యులందరి సంఖ్య 989.

## రతియా కి చెందిన సంపూర్ణ కాల పరిచారకులు

శ్రీమతి దేవి రాణి జై బీర్ సింగ్ గారు ఎఫ్ఎంపిబిలో సంపూర్ణ కాల పరిచారకులుగా రాజస్థాన్ లోపరిచర్య చేస్తూ ఉండగా, వారి తమ్ముడైన శ్రీ శ్యామ్ సుందర్ గారు హర్యాణా ప్రాంతంలో స్థానిక సువార్తికుడిగా పనిచేస్తున్నారు. రతియాకే చెందిన శ్రీమతి గురుప్రీత్ గారు మహారాష్ట్రలో ఎఫ్ఎంపిబి సంపూర్ణ కాల పరిచారకులుగా పనిచేస్తున్నారు. అలాగే శ్రీ వికాస్ మసీహ్ గారు, శ్రీ గురుపతి గార్లు హర్యాణా ప్రాంతంలోనే స్థానిక సువార్తికులుగా పరిచర్య చేస్తున్నారు. రతియకి చెందిన శ్రీ ఇందర్‌జిత్ గారు స్వతంత్ర పాస్టర్ గా ప్రభువు పరిచర్య చేస్తున్నారు.

## మీ ప్రార్థనలే మా విజయ కారకాలు

మధ్యప్రదేశ్ రాష్ట్ర బర్లీ కి చెందిన సువార్తికుడు దీపక్ తన రాత్రి కాల కూడికలను పూర్తి చేసుకుని తిరిగి తన ఇంటికి ప్రయాణిస్తూ ఉండగా, ఒక ఉన్మాద గుంపు వారు మూకుమ్మడిగా దాడి చేసి అతని వద్ద నుండి మొబైల్ ను, బైబిల్ ను, కానుకలను లాగేసుకొని అతన్ని దేవాలయం వద్దకు తీసుకువెళ్లారు. ఎంతో ప్రయాస తర్వాత విశ్వాసులు అతని అక్కడి నుంచి రక్షించగలిగారు. హైందవుల ఇళ్ల నుండి వారి విగ్రహాలను తీసివేసి, క్రైస్తవులుగా మతమార్పిడులు చేస్తున్నాడని అతనిపై అబద్ధ అభియోగాలు మోపారు. 2024 అక్టోబర్ 12 తారీఖున ప్రార్థనా కూడిక నుండి తిరిగి వస్తున్న దినేష్ మావుడ, హరి బాబా, జీబన్, అర్జున్ లను పోలీసులు నిర్బంధించారు. అనేకసార్లు బెయిల్ తిరస్కరణ తర్వాత అక్టోబర్ 21న అర్జున్ కు, దీపక్ కు యాంటిసిపేటరీ బెయిల్ లభించింది. నవంబర్ 14 వ తారీఖున దినేష్, జీబన్, హరి లకు బెయిల్ లభించగా వీరందరూ నవంబర్ 15న బర్లీ జైలు నుండి విడుదల అయ్యారు. అనేక సవాళ్లు ఎదురవుతూ ఉన్నప్పటికీ దేవుని కృప దేశవ్యాప్తంగా విశ్వాసులు తమ ప్రార్థనలతో మనవారికి తోడుగా నిలిచి ఉండటం ద్వారానే ఇదంతా సాధ్యపడింది. వీరందరిపై మోపబడిన కేసులు శాంతి సమాధానాలతో కొట్టివేయబడుటకూ, మన పరిచర్య స్వేచ్ఛ స్వాతంత్ర్యాల మధ్య కొనసాగుటకు మీరందరూ నిరంతరం ప్రార్థించగలరు.

# పథ నిర్దేశకులు



## జోహాన్ లియోనార్డ్ డోబర్

జోహాన్ లియోనార్డ్ డోబర్ గారు జర్మనీలోని స్వాబియా ప్రాంత మోన్చ్ శ్రోత్ లో నివసించే జోహన్స్ డోబర్ - యూన్నా బార్బర లింక్ దంపతులకు 1706, మార్చి నెలలో జన్మించారు. యువకునిగా ఉన్నప్పుడే ఆయన తన తండ్రి వద్ద కుమ్మరి పనిలో మెళకువల ను నేర్చుకున్నారు.17 ఏళ్ల వయసులో, హెర్న్ హట్ లోని మొరావియన్ చర్చి లో నిర్వహించిన ఒక ప్రార్థనా సమావేశంలో యేసుక్రీస్తుని తన సొంత రక్షకునిగా అంగీకరించాడు.

1731 జులై 24 వ తారీఖున నిర్వహించిన ఒక ప్రార్ధనా కూడికలో కౌంట్ నికోలస్ లుడ్విగ్ జింజన్ డార్ఫ్ గారు, డచ్ వారి సెయింట్ థామస్ ద్వీపాలలో బానిసగా పనిచేసి సువార్తికుడైన ఆంటోనీ అల్రిచ్ గారు కరేబియన్ ద్వీపాలలోని శ్రామిక బానిసల మధ్య సువార్త పరిచర్యకు ఎంతో గొప్ప అవకాశం ఉందని తెలిపిన విషయాన్ని అక్కడ వివరించారు. ఆ రోజు రాత్రి డోబర్ కి ఏమాత్రం నిద్ర పట్టలేదు. వెస్టిండీస్ శ్రామిక బానిస, ఆత్మీయ అంధకారంలో మగ్గిపోతున్న తమకు సువార్త అందించడానికి రమ్మని బ్రతిమాలుతున్నట్లు అతనికి తోచింది. అప్పుడు డోబెర్ కు బానిసల మధ్య పరిచర్య చేయడానికి తాను సైతం బానిసగా అమ్ముడు పోవాల్సి వస్తుంది అనే గ్రహింపు కలిగింది. ఆ బానిసలు అనుభవించే కిరాతకమైన దెబ్బలు, విపరీత వేడిమి, అధ్వాన్న అపరిశుభ్రత, బానిసల హీన దుస్థితి అతని మనసులో మెదిలాడాయి. విలవిల్లాడిపోతున్న బానిసల గురించిన భారం డోబర్ మెదడును తొలచసాగింది. దేవుడు తన నుండి త్యాగభరిత జీవితాన్ని ఆశిస్తున్నారని అతడు గ్రహించాడు.

డోబర్ తన భారం గురించి తన స్నేహితుడైన తుబియాస్ లూపోల్డ్ కు తెలిపినప్పుడు అతడు ఎంతో ఆశ్చర్యంతో, తనకు కూడా అటువంటి భారమే కలిగిందని తెలియజేశాడు. దానితో వారిద్దరూ కలిసి మోకరించి, తమని తాము దేవుని పరిచర్యకు పురంకితం చేసుకున్నారు. తమ వ్యక్తిగత కోరికలు, సౌకర్యాలను విడచి దేవుని పిలుపును అనుసరించాలని నిర్ణయించుకుని, ఈ నిర్ణయం గురించి కౌంట్ జింజర్ డోర్ఫ్ గారికి తెలియజేశారు. దేవుని సేవించాలనే వారి నిర్ణయాన్ని బట్టి ఆయన ఎంతో సంతోషించి వారి ని బహుగా ప్రోత్సహించినా, మొరావియన్ సంఘ సోదరులు వారి వయస్సును బట్టి వారి ప్రయాణానికి సంబంధించిన నిర్ణయాన్ని ఒక సంవత్సరం గడచినా తీసుకోలేకపోయారు. దానితో డోబర్, లుపోల్డులు సంఘ నాయకులకు తమ కోరికను వ్యక్తపరుస్తూ ఒక లేఖ వ్రాశారు. తమ నిర్ణయం పట్ల సంఘంలో ఆశ్చర్యం, వ్యతిరేకతలు ఎదురవుతున్నా దేవుని చిత్తాన్ని తెలుసుకోవడం కోసం వారు కౌంట్ జింజర్డోర్ఫ్ సలహా మేరకు, తమ కొరకు దేవుని చిత్తాన్ని తెలుసుకోవడం కోసం చీటీలు వేయమని పట్టుబట్టారు. అలా చీటీలు

వేయగా, చీటీలో డోబర్ పేరు వచ్చింది. దానితో డోబర్ తన స్నేహితుని కొరకు ఎదురు చూడవలసి ఉంటుంది. డోబర్ కు సహకరించడానికి డేవిడ్ నిట్ష్మన్ అనే ఒక వడ్రంగిని ఎంపిక చేయడం జరిగింది. దాంతో వారిద్దరూ కరేబియన్ దీవులకు ప్రయాణమయ్యారు.

## సెయింట్ థామస్ లో పరిచర్య

కౌంట్ జింజన్డార్ఫ్ గారు వారికై ప్రార్థించడంతో డోబర్, నిట్చమన్ లు వెస్టిండీస్ కు బయలుదేరిన ఓడలో కోపెన్ హగెన్ కు ప్రయాణమయ్యారు. ఎటువంటి ఆర్థిక సహకారం లేకుండా ఈ యవనస్థులు కరేబియన్ దీవుల్లో ఏవిధంగా జీవితాన్ని సాగించగలరు అనే సందేహం నౌకాయన అధికారులకు వచ్చింది. దానికి వారు, బానిసల మధ్య పరిచర్య చేయడానికి తాము సైతం బానిసలం అవుతామని బదులిచ్చారు. తెల్లవారైన ఈ యువకులు బానిసలుగా జీవించడానికి సిద్ధమయ్యారు అనే సమాధానానికి కంగుతిన్న ఆ అధికారులు, ఆ తరువాత బానిసలుగా జీవించినప్పుడే పంట చెరకు క్షేత్రాలలో బానిసలుగా పనిచేస్తున్న వారికి సువార్త అందించగలరు అనే విషయాన్ని అర్థం చేసుకుని, ఆ యవ్వనస్తులిద్దరి స్థిరమైన దైవిక నిబద్ధతను బట్టి వారికి అనుమతులు మంజూరు చేశారు. ఆ విధంగా డోబర్ నిట్ష్మన్ ల నౌకాయానం 1732 అక్టోబర్ 8న ప్రారంభమైంది.

రెండు నెలల తర్వాత సెయింట్ థామస్ కి చేరుకున్న ఆ యవ్వనస్థులు, బానిసల మధ్య సువార్తను ప్రకటించడం ప్రారంభించారు. వారు ఊహించి భయపడిన దాని కంటే బానిస జీవితం ఏమంత కర్కసంగా ఏమీ అనిపించలేదు. వారిద్దరూ ఒక పూరిగుడిసెలో జీవిస్తూ మూడు నెలల పాటు ఉపాధి పనులు చేయసాగారు. బానిసల మధ్య పరిచర్య చేయడానికి బానిస అవడానికి డోబర్ సిద్ధ పడినప్పటికీ దేవుని కృప వలన అతడు కుమ్మరి పని చేస్తూ, నిట్ష్మన్ వడ్రంగి పనిచేస్తూ తమని తాము పోషించుకోగలిగే స్థితికి చేరుకున్నారు. బానిసలుగా జీవిస్తూ బానిసత్వంలో మగ్గిపోతున్న వారిని క్రీస్తు కొరకు స్వతంత్రులను చేయడానికి సిద్ధపడ్డాడు డోబర్, తత్ఫలితంగా అక్కడి ప్రజల నమ్మకాన్ని, ప్రేమను చవి చూసాడు. కాలం గడుస్తున్న కొలదీ దేవుని సువార్త, కృప మహాదైశ్వర్యాల కారణంగా అంధకారంతో నిండిన వారి హృదయాలలో వెలుగులు నిండసాగాయి. వీరి పరిచర్య ద్వారా 13,000 మంది జీవితాలు మార్పు చెందాయి. ప్రపంచంలోని అతి మారుమూల ప్రాంతాలకు సైతం వెళ్లి సువార్త అందించాలనే పథనిర్దేశక మొరావియన్ మిషనరీ మహోద్యమానికి వీరి పరిచర్యయే తొలి అడుగుగా నిలిచింది.

## జీవిత చరమాంకం

1734లో, ఇతర పరిచర్యా పనుల నిమిత్తం డోబర్ జర్మనీకి తిరిగి వచ్చాడు. వెస్టిండీస్ లో అతడు నాటిన సౌవార్తిక బీజం ఎంతగానో ఎదిగిపోయింది. పరిచర్య చేసిన అనేక మొరావియన్ మిషనరీల ద్వారా- సెయింట్ థామస్, జమైక, యాంటిగ్వా, బార్బడోస్ లలో అనేక చర్చిలు స్థాపించబడ్డాయి. మొరావియన్ మిషనరీలను అనుసరిస్తూ అనేక ఇతర మిషన్లు కూడా కరేబియన్ దీవుల్లో తమ పరిచర్యను ప్రారంభించి, కొనసాగించాయి. 30 సంవత్సరాల పాటు ఐరోపా అంతటా ప్రయాణిస్తూ పరిచర్య చేసిన డోబర్ గారు, ప్రభువు కొరకు త్యాగభరిత పరిచర్య చేసి ఎంతో ఘనమైన పరిచర్యా ముద్ర వేసి, 1766 లో దైవ సన్నిధిని చేరుకున్నారు.

## ప్రతిబింబిత సారాంశం

పాపానికి దాసులమైన మానవుడిని రక్షించడానికి యేసుక్రీస్తు మనుష్య స్వరూపాన్ని ధరించారు, దాసుని స్వరూపాన్ని దాల్చారు, తనని తాను ఖాళీ చేసుకున్నాడు (ఫిలిప్పీ 2:7). యేసుక్రీస్తుని మాదిరిగా చేసుకుని జోహాన్ లియన్ హార్డ్ డోబర్ కూడా సౌకర్యసహిత జీవితాన్ని విడిచి వెస్టిండీస్ లో ఉంటున్న బానిసల కొరకు త్యాగభరితంగా తాను బానిసగా జీవించాలి అనుకున్నాడు, మనకి మాదిరిగా నిలిచాడు. నశించిపోతున్న ఆత్మల అవసరాలను తీర్చడం కోసం మన సుఖ, సౌకర్యాలను వదులుకోవడానికి మనం సిద్ధంగా ఉన్నామా?

దేవా, నేను సైతం నీ నామ మహిమార్థం జీవించడానికై నాకు కూడా త్యాగభరిత దాసుని హృదయాన్ని అనుగ్రహించు. ఆమెన్.

# స్నేహితుల సార్వత్రిక ప్రార్థనా బృందం

## దక్షిణ మండలం



## హుబ్లీ ప్రాంత రజతోత్సవ ఆరాధన (1999-2024)

### అక్టోబర్ 17, 2024





2024 అక్టోబర్ 17వ తారీఖున మన ప్రాంతీయ కార్యదర్శి రెవ. సునీల్ కుమార్ గారి దైవ వర్తమానంతో ఈ రజతోత్సవ సంబరాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిధులు బంజారా సాంప్రదాయ వస్త్ర, నృత్యాలతో ఆహ్వానించబడ్డారు. శ్రీమతి కవిత తిమ్మేష్ గారు ఆరాధనా కూడికని స్తుతి ఆరాధన, ప్రార్థనలతో నడిపించగా, గాయక బృందాన్ని శ్రీ నరేంద్ర కుమార్ గారు నడిపించారు. విచ్చేసిన నాయకులను ప్రాంతీయ కార్యదర్శి గారు పూలమాలతో సత్కరించి ఆహ్వానించారు. 2 సమూయేలు 7: 18 వాక్యమైన "నేను ఏపాటి వాడిని" అనే అంశంపై మన ప్రధాన కార్యదర్శి గారు వర్తమానం ఇవ్వగా, రెవ డానియల్ విజయరాజు గారు దానిని అనువదించారు. ఆ తర్వాత బంజారా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

రెండవ వర్తమానాన్ని మన ఎఫ్ఎంపిబి సహకారి, స్థానిక పాస్టర్ గారైన ఓబుల్ రావు గారు అ.కా. 7:20-22 నుండి అందించారు. మనం గంధం చెక్క వలె పరిమళించాలని, ఉప్పు వలె కరిగిపోవాలని, కొవ్వొత్తుల వలె కాలిపోవాలన్నది ఈ వర్తమాన సారాంశం. ఆ తర్వాత, విచ్చేసిన అతిధులందరినీ ప్రాదేశిక విశ్వాసులు, సమితి సభ్యులూ మైసూరు తలపాగా, శాలువా రజితోత్సవ జ్ఞాపకలతో సత్కరించారు. ఆ తరువాత విశ్వాసుల పిల్లలు ఒక ప్రత్యేక నృత్యాన్ని ప్రదర్శించారు. సమితి కోశాధికారి, శిరాహత్తి సంఘ పెద్దయైన శ్రీ సామ్రాట్ గారు ఇక్కడి చర్చి చరిత్ర గురించిన అంశాలను అందరితో పంచుకున్నారు. అవి- 1993 సంవత్సరంలో ఇక్కడ రెవ. కెన్నెత్ కరియప్ప గారు పథనిర్దేశక మిషనరీగా పరిచర్య చేశారు. ఈ ప్రాంతంలో, "ముండాగారి" మొట్టమొదటి మిషన్ ఫీల్డుగా దైవ పరిచర్యకై తెరవబడింది. శిరాహత్తిలో మొట్టమొదటి చర్చి నిర్మించబడింది. ఆ తర్వాత ఈ శిరాహత్తి చర్చిని 1999లో ఎఫ్ఎంపిబి వారికి అప్పగించారు. ఈ ప్రాంతంలో మొట్టమొదటి మిశ్రమ సంస్కృతుల మిషనరీగా రెవ డేవిడ్ పెరుమాళ్ గారు, మొట్టమొదటి ప్రాంతీయ కార్యదర్శిగా రెవ.ఎన్.జె. సుమంత గారు, మొట్టమొదటి ప్రాదేశిక కార్యదర్శిగా రెవ. థామస్ ఊతంగా రాయ్ గార్లు దైవ పరిచర్య చేశారు. బంజారా తెగ నుండి ఎఫ్ఎంపిబి పరిచర్య ద్వారా రక్షించబడిన మొట్టమొదటి విశ్వాసి శ్రీ నందు రాథోడ్ గారు.





ఈ ఆరాధన కూడికకు విచ్చేసిన మిషనరీలనందరినీ మన ప్రధాన కార్యదర్శి గారు, ప్రాదేశిక కార్యదర్శి గారు పూల మాలలు, శాలువా, రజతోత్సవ జ్ఞాపికలతో సత్కరించారు. దైవ పరిచర్యకైన చర్చి నిర్మాణానికి శ్రీ పక్కిరేష్ కప్పత్ నావర్ గారు తన స్థలాన్ని ఉచితంగా ఇచ్చారు. మూడవ వర్తమానాన్ని మన ప్రధాన కార్యదర్శి గారు యోహాను 2:1-11 నుండి అందిస్తూ మన దేశం కోసం ప్రార్థిస్తూ, ఇక్కడ ప్రజలందరికీ సువార్త అందించాల్సిన బాధ్యత మనదేనని గుర్తు చేస్తూ, అందరినీ ప్రోత్సహించారు. ముగింపు ప్రార్థనను ప్రధాన కార్యదర్శి గారు చేయగా, ప్రాదేశిక కార్యదర్శి గారు ఆశీర్వాదాన్ని ఇచ్చారు.

ఈ రజతోత్సవ ఆరాధనకు సుమారుగా 885 మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మన విశ్వాసులందరూ వివిధ మిషను ఫీల్డ్‌ల నుండి తమ సొంత ఖర్చులతో వాహనాలని ఏర్పాటు చేసుకుని తరలివచ్చారు, సంబరాలకు సంబంధించిన అన్ని బాధ్యతలూ వారే తీసుకున్నారు. సమితి సభ్యులందరూ ఈ ఆరాధన కూడిక నిర్వహణలో పూర్తిగా భాగస్వాములు అయ్యారు. దేవునికే మహిమ కలుగును గాక!

# FINANCE DEPARTMENT




## FMPB Bank Account details for sending the offering through online transaction

A/c Name: **FRIENDS MISSIONARY PRAYER BAND**

ICICI - A/c No. 602701216912 - IFS Code ICIC0006027 - Branch: Anna Nagar

**ICICI Bank UPI ID: fmpb01@icici**

SBI - A/c No. 10402752621 - IFS Code SBIN0000987 - Branch: Ambattur

Indian Bank - A/c No. 406157474 - IFS Code IDIB000A599 - Branch: Vijayalakshmipuram, Ambattur

Kindly contact us: **finance@fmpb.org, WhatsApp: 7904648270**

# QR CODE

facilities to send your offertory

Kindly avail the BARCODE facility also to send your offertory to the ministries of FMPB.

EN FUEGO

# నవోదయ యవ్వనస్థుల శిబిరం

## అక్టోబర్ 10-12, 2024
## విశాఖపట్నం



బంగాళాఖాతం తీరాన్ని ఆనుకుని, కొండల సౌందర్యం మధ్యన, అతి విశాలమైన అతిపెద్ద అద్భుతమైన సెడార్ ఇంటర్నేషనల్ స్కూలు ప్రాంగణం 165 మంది యువతీ యువకుల సందడితో మార్మోగిపోయింది. ఈ యవ్వనస్థుల శిబిరానికి- భీమిలి, శ్రీకాకుళం, సామర్లకోట, కాకినాడ, రాజమండ్రి విజయవాడ నుండి వచ్చిన సుమారు 200 మంది పాల్గొన్నారు. దేవునితో మంచి సమయం గడపటానికీ, ఆత్మీయ పునరుజ్జీవం పొందడానికి, వ్యక్తిగత ఎదుగుదల ను కలిగి ఉండటానికీ ఈ ప్రత్యేక కూడిక వేదికగా నిలిచింది. ఈ శిబిరంలో పాల్గొనటానికి వచ్చిన యవ్వనస్థుల తల్లిదండ్రులకు కూడా ఒక ప్రత్యేక తరగతి జరిగింది. అందులో తమ తమ పిల్లల వ్యక్తిగత ఆధ్యాత్మిక తోడ్పాటుకు తల్లిదండ్రుల పాత్ర గురించి భోదించడం జరిగింది. యవ్వనస్థుల ఆధ్యాత్మిక ఎదుగుదల- పునరుజ్జీవం, వారిలో సాధికారికతను కలిగించడానికి ఎఫ్ఎంపిబి వారి నవోదయ ఒక శక్తివంతమైన వేదికగా నిలుస్తూ ఉంది.

ఈ శిబిరానికి జేమ్స్ ఎబినేజర్ గారు (పాస్టర్ వన్ చర్చ్) ఫిలిప్ చెరియన్ గారు (ఫార్మేషన్స్ మినిస్ట్రీ, వెల్లూరు) ప్రియా అరిస్టాటిల్, రవి రాథోడ్ (మిషనరీ ఎఫ్ఎంపిబి, బీహార్) గార్లు ప్రత్యేక వాక్యోపదేశకులుగా విచ్చేసి, కూడివచ్చిన వారికి ఎంతో ప్రేరణను కలిగించారు. చెన్నై నుండి విచ్చేసిన నవోదయ బృందం వారు ఆరాధనను నడిపించగా, సహో. సూదన్ గారు యవ్వనస్థులకు వివిధ ఆటపాటలు నిర్వహించారు.

- ప్రజ్వల్

పాస్టర్ ఫిలిప్ చెరియన్ గారు, పాస్టర్ జేమ్స్ ఎబినేజర్ గార్లు ఇచ్చిన శక్తివంతమైన దైవ వర్తమానాలు రోజువారీ జీవితంలో లేఖన సత్యాలను అన్వయించుకుంటూ జీవించడానికి, యవ్వన జీవిత సవాళ్లను అధిగమిస్తూ ఆధ్యాత్మికంగా ఏవిధంగా ఎదగాలి, అర్థవంతమైన విశ్వాసంతో ఏవిధంగా జీవించాలి అనే అంశాల ను తెలియజేశాయి. జాన్ లాంగ్వే గారి బృందం అంతటికీ హార్దిక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఎందుకంటే, వారందరి కృషి లేకుండా ఈ శిబిర నిర్వహణ సాధ్యమయ్యేది కాదు. ఈ శిబిర కార్యనిర్వాహక బృందమంతా ఎంతో కఠిన శ్రమను తీసుకుని, ఈ కార్యక్రమం సఫలీకృతం కావడానికి కారకులయ్యారు. దేవునికే మహిమ ఘనత ప్రభావములు కలుగును గాక.

- వన్య



ఈ శిబిరం ఇంతగా విజయవంతం కావడానికి ప్రార్థన, ప్రణాళికలే కీలక అంశాలు. ఈ శిబిరం నిర్వహణకు 2 నెలల ముందు నుండే దీని కొరకై ఎడతెగని ప్రార్థనలు నిర్వహించడం జరిగింది. ఈ శిబిరం పూర్తైన తర్వాత ఎఫ్ఎంపిబి వైజాగ్ బృందం వారు, ఈ సత్క్రియను ప్రారంభించినవాడు యేసుక్రీస్తులో దాన్ని ముగించును, ఫిలిప్పు 1:4 అనే సత్యాన్ని వ్యక్తిగతంగా చూసి నమ్మడం జరిగింది.



EN FUEGO శీర్షిక తో నిర్వహించబడిన ఈ శిబిరం యువతీ యువకులు శక్తి మంతులుగా తయారై దేవుని కొరకు అగ్ని వలె జ్వలించాలి అనే సందేశాన్ని ఇచ్చింది. ఈ శిబిరంలో పాల్గొన్న

అనేకమందికి అది జీవితాన్ని మార్చే అతి గొప్ప మలుపుగా మారింది. దీని ద్వారా వారు తమని తాము యేసుక్రీస్తులో నవీనీకరించుకుంటూ ఎదుగుటకు, ఆయనతో వ్యక్తిగత సంబంధాన్ని కలిగియుండుటకు ఉపయోగపడింది. ఈ శిబిరంలో అనేక ఆసక్తి కలిగించే అంశాలను నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో అత్యంత కీలకమైన అంశం ఏమిటంటే, ఎంతోమంది యువతీయువకులు దేవుని పిలుపుకు స్పందిస్తూ తమ జీవితాలను యేసుక్రీస్తుకు సమర్పించుకున్నారు.

– రిట్టీ జాకబ్

సర్వశక్తివంతుడైన మన దేవుని మహా కృపలో 48 మంది యవ్వనస్థులు యేసుని తన సొంత రక్షకునిగా అంగీకరించారు. 58 మంది తమ జీవితాలను దేవునికి పునరంకితం చేసుకున్నారు. మిషనరీల కొరకు ప్రార్థించాలని 81 మంది నిర్ణయించుకోగా, మిషనరీలుగా వెళ్లాలని 13 మంది తమ జీవితాలను సమర్పించుకున్నారు. 9 మంది మిషనరీలు కొరకు దాతృత్వం వహిస్తామని నిర్ణయించుకోగా 4 గురు హుండీ డబ్బాలను సేకరించాలని, ఒకరు చిన్నారుల కొరకు సహాయకారిగా ఉండాలనీ, 39 మంది మిషను ఫీల్డ్‌లను సందర్శించాలనీ దేవుని సన్నిధిలో నిర్ణయించుకున్నారు.

మహిమా ఘనత ప్రభావాలకు, ఆరాధనకు యోగ్యుడైన యేసుక్రీస్తు వారికే సమస్త మహిమ కలుగును గాక!

**– శాంతి రమ్య రాజు,** మిషనరీ,
మొబిలైజేషన్ విభాగం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్.

## మిషనరీ ప్రతిష్ఠ





2024 సెప్టెంబర్ 15వ తారీఖున మన మిషనరీని ఢిల్లీలోని ద్వారక కమ్యూనిటీ చర్చిలో రెవ. ఆర్. తుంగ్ షాన్ గారు దైవ పరిచర్యకై ప్రతిష్టించడం జరిగింది.

– రెవ ఎక్టో చోపి, ప్రాదేశిక కార్యదర్శి,
ఉత్తర మండలం, మొబిలైజేషన్







**పుట్టిన రోజు**

శ్రీమతి నిం మోంగ్వన్ ఫోం, జున్ముని మిలి

# జమ్మూ

## ఉధంపూర్:

### అరుణ్ ఘంటా & రేణు

ఇద్దరు వ్యక్తులు యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. ఔట్‌రీచ్ ప్రోగ్రామ్, ఫిల్మ్ ప్రోగ్రామ్, అన్‌రీచ్డ్ నైట్ మీటింగ్ మరియు వ్యక్తిగత సువార్త ప్రకటన ద్వారా 5 కొత్త గ్రామాలలో 1250 మందికి సువార్త ప్రకటించబడింది. ఆసుపత్రిలో చేరిన రాజేంద్ర సింగ్ తండ్రి కోలుకోవడంతో వారు ఆరాధనకు హాజరవుతున్నారు.

కొత్తగా పరిచయమైన ఉధంపూర్ నగరానికి చెందిన ప్రవీందర్ సింగ్ మరియు రామ్‌నగర్ గ్రామానికి చెందిన సోరవ్ కుమార్ కోసం, సనా దేవికి సంతానం కొరకు. రాజేందర్ సింగ్, గుర్‌ప్రీత్ కౌర్, హర్షప్రీత్ కౌర్, జగదీష్ సింగ్ కుటుంబం మరియు దర్శనా దేవి కుటుంబం యేసుక్రీస్తుపై తమ విశ్వాసాన్ని ధైర్యంగా ఒప్పుకోవాలి.

## నౌషేరా

### షేక్ సుభానీ & ఎమి బ్యాక్యా, పి. ప్రవీణ్

4 గ్రామాలలో సువార్త ప్రకటన జరిగింది. ఒకరు తన పాత జీవితాన్ని విడిచిపెట్టి, ప్రభువు వైపు తిరిగాడు. 5 చోట్ల ఫిల్మ్ పరిచర్య జరిగింది. పల్లి గ్రామంలో చేసిన ఫాలో అప్ ద్వారా దేవుడు 5 కొత్త పరిచయాలను ఇచ్చాడు మరియు వారు సువార్తకు మంచి స్పందిస్తున్నారు. జోలాపూర్ గ్రామానికి చెందిన మా వలస విశ్వాసుల ద్వారా మేము రాజౌరి జిల్లాలో కొత్త పరిచయాలను పొందాము.

కొత్తగా పరిచయమైన వెన్నుముక మరియు నరాల సమస్య కారణంగా గత 12 సంవత్సరాలుగా నడవలేని స్థితిలో ఉన్న ఫాలియానా గ్రామానికి చెందిన సునీత విడుదల కొరకు. విశ్వాసులను తప్పుదారి పట్టించే కెనిటీ గ్రామానికి చెందిన పెద్దలలో సుభాష్ ఒకరు, అతను ప్రజలు క్రీస్తును అంగీకరించడానికి ఒక అవరోధంగా ఉన్నారు. ఒకప్పుడు చాలా చురుకైన విశ్వాసులుగా ఉండే కలాల్ గ్రామానికి చెందిన రాజేందర్ కుటుంబం పునరుద్ధరణ కోసం, ఇప్పుడు హింస కారణంగా చర్చికి హాజరు కావడం లేదు. రాజౌరి జిల్లా మరియు ముస్లింలు పెద్ద సంఖ్యలో నివసించే దాని సమీప గ్రామాలలో సువార్త కోసం ద్వారాలు తెరువబడునట్లు.

## 2 డిసెంబర్ సోమవారం

### పుట్టిన రోజు

జాన్సన్ రాజదుర్రై, శ్రీమతి భుసరె షైలా చింతం, తాంగ్‌బియాక్‌మౌన్, శ్రీమతి అనామిక పెగు నెహెమ్యా

## సాంబ

### అయన్నార్ డేవిడ్ & మన్‌ప్రీత్ కౌర్

4 గ్రామాలలో సువార్త విన్న 820 మంది సువార్త విన్నారు మరియు ఒకరు ప్రభువును అంగీకరించారు. సువార్తకు మంచి స్పందన ఇస్తున్న బంగ్లార్ మరియు పొంగ్వాల్ గ్రామాల నుండి కొత్త పరిచయాలను బట్టి. రాఖా గ్రామం నుండి వలస వచ్చినవారు కూడా సువార్తకు ప్రతిస్పందిస్తున్నారు. కూటా గ్రామానికి చెందిన రీటా దేవి దురాత్మ నుండి విముక్తి పొందింది. పత్యారి గ్రామ విశ్వాసులు తమ గ్రామంలో ఆరాధనను పునప్రారంభించేందుకు ఆసక్తి చూపుతున్నారు.

సాంబ జిల్లాలోని హీరానగర్, గగ్వాల్, పొంగ్వాల్, రాజ్‌పురా మరియు సమీప గ్రామాలలో పరిచర్యకు ద్వారాలు తెరువబడునట్లు. కూటా గ్రామంలో ఆదివారం ఆరాధనను ఆపడానికి మరియు పరిచర్యకు ఆటంకం కలిగించడానికి ప్రయత్నిస్తున్న వ్యక్తుల కోసం మరియు మా విశ్వాసుల ఐక్యత కోసం. కోట్ పున్ను నుండి అశ్విని మరియు ఆమె కుటుంబం సువార్తకు స్పందించుట్లు.. కూత గ్రామానికి చెందిన అశోక్, రోషన్, రాకేష్ మద్యవ్యసనం నుంచి బయటపడేందుకు. సాంబ గ్రామానికి చెందిన బబ్లీ దేవి గొంతు క్యాన్సర్ నుండి స్వస్థత కొరకు.

## శాంతి నెలకొనాలి

జూలై 26న, మన మిషనరీ శ్రీ జగ్మోహన్ సింగ్ చర్చి పెద్ద అనిల్ భాయ్‌ను అస్వస్థతతో ఆసుపత్రికి తీసుకెళ్లారు. వారు ఆసుపత్రిలో ఉండగా, అనిల్ భాయ్ అకస్మాత్తుగా గుండెపోటుకు గురయ్యారు మరియు అక్కడికక్కడే మరణించారు. అతని మృతదేహాన్ని అదే రోజు రాత్రి అతని గ్రామమైన డబ్రియాంబకు తీసుకువెళ్లారు. మరుసటి రోజు, మా మిషనరీ అంత్యక్రియలు వెళ్లాడు. అంతిమ ప్రార్థన జరగబోతుండగా, అతని కుటుంబ సభ్యులు కొందరు గొడవ చేయడం ప్రారంభించారు. ఆ గొడవల మధ్య మా మిషనరీకి దెబ్బలు తగిలాయి, కానీ దేవుడి దయ వల్ల అతను సురక్షితంగా ఇంటికి చేరుకోగలిగాడు. ఈ సంఘటన వలన క్రమం తప్పకుండా జరిగే ఆరాధన కూడిక ఆగిపోయింది. అతని కుటుంబ సభ్యులు మిషనరీని బెదిరించారు, గ్రామానికి తిరిగి రావద్దని హెచ్చరించారు. దయచేసి శాంతి నెలకొనాలని, సంఘం తిరిగి ఆరాధనకు కూడుకునేట్లు మరియు బంధువులు క్రీస్తులో విశ్వాసముంచేటట్లు ప్రార్థించండి.

3
డిసెంబర్
మంగళవారం

**పుట్టిన రోజు**
శ్రీమతి బ్యూలా అన్న శాంతిని బ్రైట్

# హిమాచల్

## రాంపూర్

### దౌజాపావో గ్రైట్ & ఫ్లోరెన్స్ లాంవుంగ్

దాదాపు 7 కొత్త గ్రామాలలో 526 మందికి సువార్త ప్రకటన జరిగింది. ముగ్గురు వ్యక్తులు యేసుక్రీస్తును అంగీకరించారు. విశ్వాసి కమలాదేవి ఆవు పాలు పితకడానికి గోశాలలోకి వెళ్ళినప్పుడు, ఒక విషపూరితమైన నాగుపాము ఆమెపై బుసలు కొడుతూ వచ్చింది. ఆమెకు సహాయం చేయడానికి ఎవరూ లేకపోవడంతో, ఆమె ప్రార్థనలో ప్రభువు వైపు చూసింది, మరి యు పాము ఆమెకు హానిచేయకుండా దూరంగా జారిపోయింది. ఈ వార్త మిషనరీలకు మరియు ఇతర విశ్వాసులకు ప్రోత్సాహాన్ని అందించింది. రాంపూర్ రీజియన్‌లో విస్తృతంగా వ్యాపించిన డెంగ్యూ జ్వరం నుండి విశ్వాసులు, వారి కుటుంబాలు మరియు మిషనరీలపై ప్రభువు రక్షణను బట్టి.

విశ్వాసం యొక్క బహిరంగ ఒప్పుకోలు కొరకు సిద్ధపడుతున్నవారి కొరకు. బ్లడ్ క్యాన్సర్‌కు చికిత్స పొందుతున్న మోతీలాల్‌కు వైద్యం కొరకు. మద్యం మత్తులో భార్యా పిల్లలను వేధించే కేజ్ బహదూర్ పశ్చాత్తాపం కోసం. సంతోష్ మరియు అతని కుటుంబం, వారి విశ్వాసంలో స్థిరంగా ఉండటానికి. భావదీప్ మరియు పుష్పందర్ మద్య వ్యసనం నుండి విడుదల కొరకు. ప్రబలంగా ఉన్న తప్పుడు బోధలకు వ్యతిరేకంగా విశ్వాసుల ఆత్మీయ ఎదుగుదల కొరకు. సునీల్ తన ఇంటి నిర్మాణానికి తీసుకున్న 7 లక్షల ఇంటి రుణాన్ని తీర్చడానికి ప్రభువు సహాయం కోసం.

## నెర్వా

### ఇమ్మాన్యుయేల్ & సంగీత

2 కొత్త గ్రామాలలో 450 మందికి సువార్త ప్రకటించబడింది. ఒక బైబిల్ అవసరమైన వ్యక్తికి ఇవ్వబడింది. 10 రాత్రి సమావేశాలు నిర్వహించబడ్డాయి మరియు 10 చోట్ల ఔట్రీచ్ పరిచర్య జరిగింది. ఈ ఫీల్డ్‌లో ప్రబలుతున్న వ్యతిరేకత మధ్య ప్రార్థనా బృందాలు ఫీల్డ్‌ను సందర్శించాయి.

విశ్వాసులు చర్చి యొక్క ప్రాముఖ్యతను గ్రహించి దానికి ప్రాధాన్యతనివ్వాలి. డంగ్లెచ్ గ్రామంలోని విశ్వాసుల కోసం, వారి స్వంత కుటుంబ సభ్యుల నుండి మరియు గ్రామ ప్రజల నుండి దేవాలయంలో జరిగే ఆచారాలకు బలవంతంగా హాజరుకావాలని ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. భరణు, భంగల్ మరి యు అటల్ చర్చి విశ్వాసులు వారి ఆధ్యాత్మిక జీవితంలో పునరుద్ధరించబడాలి. చౌపాల్, జిగ్నిపుల్ మరియు కుప్వీలలో ప్రణాళికాబద్ధమైన ఔట్రీచ్ పరిచర్య ఫలవంతమగునట్లు. భంగల్ చర్చి విశ్వాసులు తాము ఎదుర్కొంటున్న వ్యతిరేకతను చూసి నిరుత్సాహపడకుండునట్లు




ఉపవాస
ప్రార్థన దినం

పుట్టిన రోజు

శ్రీమతి బేబి సెలీనా అరుల్‌రాజ్

## రెకాంగ్పియో

### శంకర్ ఎ & రూత్ మేరి

సువార్తతో ఒక కొత్త గ్రామం చేరుకున్నాము. 3 మాస్ ఔట్ రీచ్ కార్యక్రమాలు మరియు 4 ఫిల్మ్ పరిచర్య కార్యక్రమాలు నిర్వహించారు. వ్యతిరేక లక్షణాలు ఉన్నప్పుడు కూడా విజయవంతంగా ఈ ఫీల్డ్‌ను సందర్శించిన 4 ప్రార్థన బృందాలు. రాంప్యూరీ పని చేసే సమయంలో రాళ్లు దొర్లినప్పుడు ప్రభువు రక్షణ కల్పించాడు.

రంజు 5 నెలల గర్భిణి మరియు ఆమె గర్భాశయం బలహీనంగా ఉన్నందున ఎటువంటి లోపం లేకుండా బిడ్డను ప్రసవించగలిగేలా. గుండె కొట్టుకునే వేగం తక్కువగా ఉన్న భగత్ చంద్‌కు స్వస్థత చేకూరునట్లు. మన విశ్వాసుల ఆపిల్ పంటను దేవుడు ఆశీర్వదించునట్లు

# పంజాబ్

## మానస

### డెబ్రతో బిస్వాస్ & మన్నా సింగ్

పాత కలాన్, అలీగాగుర్ట్, వెూదా మరియు సొట్టజండా గ్రామాలలో సువార్తను పంచుకోవడానికి అవకాశం కలిగింది. ఆరు కుటుంబాలు కొత్తగా ఆరాధనకు రావడం ప్రారంభించాయి. వారిలో ముగ్గురు యేసుక్రీస్తుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకొని చర్చిలో చేరారు. పులాసింగ్ భార్యకు సుఖప్రసవం కొరకు. మా చర్చి నాయకుడు గుల్విందర్ సింగ్ చర్చి కార్యకలాపాలు మరియు మిషన్ కార్యకలాపాల పై చాలా ఆసక్తిని కనబరుస్తున్నాడు. మానస ఫీల్డ్‌లో రాబోయే పరిచర్య కోసం ప్రార్థించడానికి మరియు ప్లాన్ చేయడానికి దేవుని సహాయాన్ని బట్టి. ప్రణాళికాబద్ధమైన పరిచర్యను చేయడానికి మిషనరీలకు దేవుని సహాయాన్ని బట్టి.

సువార్త విన్నవారు రక్షింపబడునట్లు మరియు కొత్త విశ్వాసులు వారి ఆధ్యాత్మిక పరిపక్వతలో ఎదగడానికి. విపరీతమైన కడుపునొప్పితో కష్టపడుతున్న సమ్మిసింగ్ కోసం, వైద్యం పొందేందుకు మరియు ఆమె చిన్న బిడ్డ ఆరోగ్యం కోసం. ఫతేపూర్, రామనది మరియు నహెూగి గ్రామాలలో జీసస్ ఫిల్మ్ ప్రసారం చేయబడడం కోసం, అనేక మంది ప్రజలు యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించేట్లు. ఉద్యోగ కారణాల వల్ల వలస వెళ్లిన వారు తమ విశ్వాసంలో స్థిరంగా ఉండేందుకు. పరమేశ్వరికి బ్లడ్ క్యాన్సర్, ధోనీసింగ్‌కి మూర్ఛ, గుల్‌దీప్‌సింగ్, మెట్రో కౌర్ మరియు గురుచరణ్ కౌర్‌లకు బిపి నుండి స్వస్థత కొరకు. కరిపాల్‌సింగ్‌కు మెదడు సంబంధిత వ్యాధి నుంచి. మా మిషనరీ తండ్రి అరుణ్ బిస్వాస్ కూడా మూర్ఛ నుండి వైద్యం పొందడం కోసం.




## అహ్మద్‌ఘర్ మండి

### కృపా రక్షణ & షెకీనా

శంకర్ మరియు మాటోయ్ గ్రామాలలో 600 మందికి సువార్త ప్రకటించబడింది మరియు ముగ్గురు వ్యక్తులు యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించాడు. నిర్వహించిన మేళాకు 300 మంది హాజరయ్యారు. మహిళలకు 2, యువతకు 1 శిక్షణ మరియు 3 అన్‌రీచ్డ్ నైట్ మీటింగ్‌లు నిర్వహించబడ్డాయి.

ప్రభువుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకోవడానికి సిద్ధంగా ఉన్నవారు ధైర్యంగా అలా చేయునట్లు. లతలా, బలేవాల్ మరియు అలవ్గ్ గ్రామాల నుండి కొత్త పరిచయాలను పొందడానికి. ప్లీహము పెరగడం, హెర్నియా, కడుపులో ద్రవం మరియు కాలేయంలో వాపు వంటి అనేక సమస్యలతో బాధపడుతున్న దార్శిందర్‌కు దేవుని స్వస్థత కొరకు లీనా, అషు మరియు జష్‌వీర్‌లు టిబి నుండి మరియు మన్‌ప్రీత్ గర్భాశయంలో కణితి నుండి కోలుకునేటట్లు. యువత వీడియో గేమ్‌ల వ్యసనం నుండి విముక్తి కొరకు మరియు యువతులకు తగిన జీవిత భాగస్వాములు కొరకు.

## రాజస్థాన్

## ఖాజువాలా

### కుమార్ పెట్రిసియా & తమిళసెల్వి

ముగ్గురు వ్యక్తులు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు మరియు విశ్వాసం యొక్క బహిరంగ ఒప్పుకోలు కార్యక్రమంలో ప్రకటించడానికి ముందుకు వచ్చారు. కొత్త పరిచయాలైన సత్‌సింగ్, జస్వంత్, సుర్జిత్ కౌర్ మరియు పరంజిత్ యేసుక్రీస్తు గురించి తెలుసుకోవాలనే ఆసక్తిని కనబరిచారు. మన విశ్వాసి హర్షదీప్‌కు చదువుతోపాటు సింగపూర్‌లో ఉద్యోగం కూడా లభించింది. వర్షాలు కురిసి ఈ ఏడాది మంచి పంటను బట్టి.

క్యాన్సర్ వ్యాధికి చికిత్స పొందుతున్న దంగర్ సింగ్ పూర్తిగా కోలుకోవాలని. కర్తార్సింగ్ మారుమనస్సు కొరకు. పరమజీత్‌కి తగిన జీవిత భాగస్వామి కొరకు. పూనమ్ ఒక సంవత్సరం నుండి కడుపు నొప్పితో బాధపడుతున్నందున వైద్యం కొరకు. సోనాబాయి కొడుకు లెక్రమ్ పశ్చాత్తాపం కోసం. మిషనరీ పరిచర్య పట్ల ఆసక్తి ఉన్న యువకుల కొరకు. వారి క్రైస్తవ విశ్వాసం కోసం హింసను ఎదుర్కొన్నప్పుడు ప్రభువు కొరకు నిలబడునట్లు.




## హనుమాన్‌ఘర్:

### ముధవతు రాజు నాయక్ & ఝూన్సీ బాయి

ఖుంజలోని ఐటిఐ కాలనీలో ఇద్దరు వ్యక్తులు తమ వ్యక్తిగత రక్షకునిగా ప్రభువును అంగీకరించారు. 50 కొత్త నిబంధనలు మరియు 2 బైబిళ్లు పంపిణీ చేయబడ్డాయి. రథన్ పురా డాని, బులచావాలా, బరావలి డాని, బర్నీవాలి, ఎట్టపుట గ్రామాల్లో ఔట్‌రీచ్ పరిచర్యను బట్టి. 5 చోట్ల ఫాలో అప్ పరిచర్య జరిగింది. మాసాని గ్రామంలో సేవ జరుగుతున్నప్పుడు 250 మంది రామ్ లీలా బృందం ప్రార్థనా స్థలంలోకి చొరబడిన పరిస్థితుల్లో దేవుడు మన మిషనరీలను మరియు విశ్వాసుల ను రక్షించాడు.

సన్నీకి సరైన జీవిత భాగస్వామి లభించాలని. వినోద్‌కుమార్‌కు గుండె సమస్య నుండి స్వస్థత కొరకు. మనశ్శాంతి కోసం ముంబై వెళ్లిన రాజ్ కుమార్ అక్కడ ఎదుర్కుంటున్న సమస్యల నుంచి విముక్తి పొందాడు. ఈ ఫీల్డ్‌లో పరిచర్యకు సంబంధించి గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ కొరకు.

## సంగ్రియా

### అమిర్కాంత్ దిగల్ & నిరోలా దిగల్

యేసుక్రీస్తును రక్షకుడిగా అంగీకరించడానికి సిద్ధంగా ఉన్న రతన్‌పురా గ్రామానికి చెందిన కొత్త పరిచయాలైన హనుమంతుడు మరియు అతని తల్లి కృష్ణను బట్టి. టిబితో బాధపడుతున్న జీత్రమ్ ప్రార్థన తర్వాత కొంత ఉపశమనం పొందాడు. అతను నూకెరా గ్రామంలో క్రమం తప్పకుండా ఆరాధనకు హాజరవుతున్నాడు మరియు అతని కుటుంబ సభ్యులు మరియు అతని ఇద్దరు సోదరుల కుటుంబ సభ్యులు ప్రభువు గురించి మరింత తెలుసుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు. చెల్లాచెదురుగా ఉన్న నగ్రాన గ్రామంలోని మా పాత విశ్వాసులు ఇప్పుడు ఆరాధన సేవ కోసం నెమ్మదిగా ఒక్కొక్కరుగా చేరుతున్నారు. పరిచర్యలో సహకరిస్తున్న నగ్రానా గ్రామానికి చెందిన జగ్సీర్ కోసం మరియు అతని గ్రామంలో చర్చి నిర్మాణానికి అనువైన స్థలాన్ని కనుగొనడానికి హామీ ఇచ్చారు.

నగ్రానా గ్రామంలో చర్చి నిర్మించేందుకు అనువైన భూమిని పొందాలని. హనుమంతుడు, కృష్ణుడు, సర్వజీత్, ఇందర్ మరియు ఓకిల్ ప్రభువుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకున్నారు. పాము కాటు నుంచి బగా స్వస్థత కొరకు. పాము కరిచిన భాగం నుంచి వాపు, నీరు కారుతోంది. కులువిందర్ తన రొమ్ములోని గడ్డల నుండి నయం కావడానికి, కృష్ణ రెండు కిడ్నీలు బాగా పనిచేయడానికి మరియు రాజవంతికి మాట్లాడుతూ వినడానికి. విశ్వాసుల పిల్లలు జ్యోతి, రీతూ మరియు అమన్‌దీప్‌లు విశ్వాసులైన జీవిత భాగస్వాములను పొందడానికి.




పుట్టిన రోజు
శ్రీమతి బీనాక్షి బి. వసావ సనీల్, బిధన్ హన్స్డా

## టప్పుకర

### జాన్సన్ తమిళ్ సెల్వన్ (రి) & రాజమల్ తమిళ్ సెల్వన్, డేనియల్ మార్వెల్ రాజ్ & జెబసీలి

యేసును అంగీకరించినందుకు పంచాయితీని కలవమని మనోజ్ మరియు కుటుంబ సభ్యులను కోరినప్పుడు, వారు ధైర్యంగా గుంపుకు సాక్ష్యమిచ్చారు. హౌస్ వార్మింగ్ వేడుక కోసం గుమిగూడిన 50 మందికి సువార్త పంచబడింది. క్లిష్ట పరిస్థితిలో వైద్యులు ఆశ కోల్పోయినప్పటికీ, ఆమె తల్లిదండ్రుల ప్రార్థనల ద్వారా ప్రవీందర్ సుఖ ప్రసవం జరిగింది. మన విశ్వాసి మరియు గ్రామంలోని ఇతరులకు ఆదాయం కోసం పత్తి తీయడం పనిలో ఉద్యోగం వచ్చింది.

విశ్వాసులు పరిచర్యలో పాల్గొనడానికి మరియు ఇతరులకు సువార్తను ధైర్యంగా పంచుకోవడానికి. పిల్లల మధ్య పరిచర్య కొరకు మరియు లవిత మరియు జువానా గ్రామాలలో పరిచర్యను అభివృద్ధి చేయడానికి. కుమార్‌పూర్‌లోని గురుద్వారా కమిటీ ఈ ప్రాంతంలోని క్రైస్తవులను బహిష్కరించాలని యోచిస్తోంది. వారి ప్రణాళికలు విఫలమవునట్లు. సికిందర్ మాదకద్రవ్య వ్యసనం నుండి విముక్తి పొంది అతని భార్యతో కలిసి జీవించునట్లు. పెళ్ళై 10 సం॥ములు గడిచిన అంజు- నాథూరాం కుటుంబానికి సంతానం కొరకు. కర్సన్ గ్రామానికి చెందిన నీరజ్ క్యాన్సర్ నుంచి కోలుకునేటట్లు.

## ఉత్తరాఖండ్

## నానక్‌మట్ట

### రామస్వామి జెరోమ్ & ఆంథోనీ రాజం

కిధోర్ మరియు దలియాపూర్ గ్రామాలలో మొదటిసారిగా సువార్త ప్రకటించబడింది మరియు సుమారు 100 మంది ప్రజలు సువార్తను విన్నారు. విశ్వాసులు ప్రార్థన ద్వారా గర్భధారణ సమయంలో రక్తం లేకపోవడంతో బాధపడిన కాజల్ ఆమె క్లిష్ట పరిస్థితి నుండి కోలుకుంది మరియు ఇప్పుడు గరభంతో ఉంది. పాచిమడ గ్రామానికి చెందిన లవ్‌జోర్ అనే బాలిక ప్రార్థనల ద్వారా దుష్టశక్తుల నుండి బయటపడింది. కుటుంబ సమస్యల కారణంగా విషం సేవించిన సైమన్ కొరకు ప్రార్థించినప్పుడు దేవుడు అతని ప్రాణాలను కాపాడాడు. ప్రమాదంలో చిన్నపాటి గాయాలతో సిమ్రాన్‌ను దేవుడు రక్షించాడు. గర్భాశయంలో శస్త్రచికిత్స చేయాల్సిన అంజలి తీవ్రంగా ప్రార్థించడంతో శస్త్రచికిత్స అవసరం లేకుండానే కోలుకుంది. దేవుడు కులదీప్ సింగ్‌కు ఎలక్ట్రిక్ ఆటోను కొనుగోలు చేసేలా సహాయం చేశాడు.

విమల కౌర్‌ను ఆత్మహత్య ఆలోచనల నుండి ప్రభువు రక్షణ కోసం. విదేశాల్లో ఉద్యోగం ఇప్పిస్తానని కుల్దీప్ సింగ్‌ను ఆర్థికంగా మోసం చేసిన వ్యక్తి కోసం, పశ్చాత్తాపం చెంది డబ్బు తిరిగి ఇచ్చేయడానికి. కుల్‌దీప్ సింగ్‌కు తగిన ఉద్యోగం దక్కేలా చేసింది. దుష్ట ఆత్మ నుండి హిమాన్షికి విముక్తి కోసం. కాథలిక్ సంస్థతో పని చేస్తూ వివక్షను ఎదుర్కొంటున్న అమిత్ జీవితంలో దేవుడు జోక్యం చేసుకునేటట్లు. అంజలికి సుఖప్రసవం కోసం. ఆమె భర్త చెడు అలవాట్లను విడిచిపెట్టునట్లు.

**8**
**డిసెంబర్**
ఆదివారం

**పుట్టిన రోజు**
డోంజాచిన్, శ్రీమతి రీనా అరోన్‌సింగ్

## కిచ్చా

**బిభాపానీ & బితిక పానీ**

60 మందికి సువార్త ప్రకటన జరిగింది. కొత్తగా పరిచయమైన కోమోల్‌ను బట్టి. 8 కొత్త నిబంధనలు పంపిణీ చేయబడ్డాయి. 11 గ్రామాల్లో ఫాలోఅప్ పరిచర్య జరిగింది. మా పరిచర్యకు మద్దతు ఇస్తున్న పంత్ నగర్ నుండి జాకబ్ మరియు అతని కుటుంబాన్ని బట్టి.

బోడోలి, సజన, న్యూ మంగళ్, లాల్‌పూర్, కిసాన్‌పురా, బోడోరి, ప్రతాప్ పూర్, కిచ్చా, సిమోలిన్, దోరేడం మరియు శాంతిపురిలలో సువార్తకు ద్వారాలు తెరువబడునట్లు. ఆదివారం ఆరాధన ప్రారంభించడానికి తగిన స్థలాన్ని గుర్తించాలి. గురుద్వారా నుండి వచ్చిన వ్యతిరేకత మధ్య కూడా విశ్వాసులందరూ బలంగా ఉండడానికి. నేపాలీ కాలనీలో ఫాలోఅప్ పరిచర్య కొరకు. రుద్రపూర్‌లో సమర్థవంతమైన పరిచర్య చేయడానికి దేవ్ మరియు కుటుంబ సభ్యుల సహకారం కోసం.

# ఉత్తరప్రదేశ్

## గోండా బాయ్స్ హాస్టల్:

**ఓంప్రకాష్ గుప్తా తుంపా చౌదరి**

4 గ్రామాల్లో ఫాలోఅప్ జరిగింది, 3 బైబిల్ అధ్యయన తరగతులు జరిగాయి. మిషనరీ లేనప్పుడు పిల్లలు సమీపంలోని చర్చిలలో ప్రార్థనా కార్యక్రమాలకు నాయకత్వం వహిస్తారు. నాన్పరా నుండి చాలా మంది కొత్త వ్యక్తులు ఆరాధన సేవకు హాజరవుతున్నారు. విద్యా రామ్ కొంతమంది కొత్త వ్యక్తులను చర్చికి తీసుకువస్తున్నాడు మరియు అతను ప్రభువులో ఎదగడానికి సహాయం చేస్తున్నాడు. నట్ కమ్యూనిటీ ప్రజలు ప్రభువులో ఎదుగుతున్నారు మరియు వారు తమ ప్రజలను క్రీస్తు వద్దకు తీసుకువస్తారు.

హాస్టల్ పిల్లలు తమ హాఫ్ ఇయర్లీ ఎగ్జామ్ బాగా రాయాలి. తిల్ఖాయ్, సంభూతారా, కుకుర్భోక్వా, ఖిరావ్రా, భల్వా, గంగావాల్ మరియు నాథ్ నగర్‌లలో జరుగుతున్న పరిచర్య ఫలవంతం కావడానికి.

## సర్గండ గ్రామంలో పునరుజ్జీవనం

జార్ఖండ్‌లోని భగలో సర్గండ గ్రామ ప్రజలు సువార్తను తీవ్రంగా వ్యతిరేకించారు, దీనివల్ల అక్కడ మా పరిచర్య ప్రయత్నాలు నిలిచిపోయాయి. అదే సమయంలో యువకుల నిరంతర మరణాలు, పైకప్పులపై అకస్మాత్తుగా మంటలు చెలరేగడం మరియు పశువుల అనూహ్య మరణం వంటి విషాద సంఘటనలు గ్రామస్తులను పునరాలోచనలో పడేసింది. ఈ కష్టాలు మన మిషనరీలను సువార్త పంచుకోవడానికి మరియు సమావేశాలు నిర్వహించడానికి తిరిగి తమ గ్రామానికి ఆహ్వానించేలా వారిని బలవంతం చేశాయి. దీంతో సర్గండ గ్రామంలో పరిచర్య మళ్లీ ప్రారంభమైంది. యేసుకే మహిమ!

## 9 డిసెంబర్ సోమవారం

## ఝింజాక్

### సమరేంద్ర సింగ్ & సుస్మిత, పమ్సెన్సిన్ &లంచ్

4 గ్రామాలలో కొత్తగా సువార్త విన్న 75 మందిని బట్టి. తమ పాత జీవితాన్ని త్యజించి క్రీస్తును రక్షకునిగా ఇద్దరు అంగీకరించారు. సేలంపూర్‌లో ఎలాంటి అవాంతరాలు లేకుండా విశ్వాసుల సభ నిర్వహించారు. భటోలి గ్రామానికి చెందిన కమల దెయ్యాల బారిన పడి విముక్తి పొందింది.

క్రిస్మస్ కార్యక్రమాలను అన్ని సబ్ సెంటర్లలో ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించాలి. యువత ఉత్సాహంగా ప్రార్థనా కార్యక్రమాల్లో, చర్చి కార్యక్రమాల్లో పాల్గొనాలి. జింజాక్ ఫీల్డ్‌లోని విశ్వాసులలో ఆధ్యాత్మిక పునరుద్ధరణ కోసం.

## మధ్యప్రదేశ్

## బైండ్

### జెబకుమార్ & జయంతి

రెండు కొత్త గ్రామాలలో దాదాపు 120 మంది ప్రజలు సువార్త విన్నారు. వయోజన అక్షరాస్యత, సోల్ విన్నింగ్ ట్రైనింగ్, పిల్లలు మరియు యువ్వనస్తులకు కౌన్సెలింగ్ సమావేశాలు విజయవంతంగా జరిగాయి. 8 గ్రామాల్లో ఫాలోఅప్ పరిచర్య జరిగింది. దేవుడు సోనిని సురక్షిత ప్రసవం అనుగ్రహించాడు. వర్షాల వల్ల చాలా మంది పంటలు దెబ్బతిన్నప్పటికీ, మన విశ్వాసి రాంచౌహాన్ పంటలు ప్రార్థనతో రక్షించబడ్డాయి. సర్వేష్, రాహుల్ మరియు పరిమ్స్ టైఫాయిడ్ జ్వరం నుండి కోలుకున్నారు.

ప్రియాంక అనిల్ భార్య, రాజ్‌వీర్ గౌరవ్ మరియు పూనమ్ కుటుంబం క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించునట్లు. కిట్టి, సక్రాయి, కబీర్ నగర్ గ్రామాల్లో ప్రార్థన బృందాలు ప్రారంభించునట్లు. యువకులు ఆరాధనలో మరియు పరిచర్యలో పాల్గొనాలి. క్షయ వ్యాధి నుంచి సునీల్, కిడ్నీ స్టోన్ సమస్య నుంచి రాకేష్ భార్య, కిడ్నీ సమస్య నుంచి జై నారాయణన్ కోలుకునేటట్లు.

## బీహార్

## రాణిగంజ్

### ధర్మేంద్ర పర్రిచా & మధుస్మిత పాణి

ఏడాది క్రితం వ్యతిరేకత కారణంగా నిలిచిపోయిన ఆరాధన కార్యక్రమాలను మాధేపురా గ్రామంలో పున ప్రారంభించారు. 5 గ్రామాల్లో వ్యక్తిగత సువార్త ప్రచారం జరిగింది. బెంగాలీ తోలాస్ గ్రామానికి చెందిన అజయ్ దాస్ దురాత్మబారి నుండి విముక్తి పొంది, పని కోసం భోపాల్‌కు వలస వెళ్లాడు.

సిర్సియా కాలా గ్రామ ప్రజలు క్రీస్తును అంగీకరించునట్లు. సుఖ్నీ దేవి కొడుకు బాదల్ రిషిదేవ్‌ను దేవుడు మానసిక వ్యాధి నుండి స్వస్థపరచునట్లు. రినా దేవి మరియు మార్కస్ మండల్ మధ్య శాంతి నెలకొనడానికి మరియు వారి వివాహ జీవితాన్ని ఆశీర్వదించబడునట్లు. అధిక వైద్య ఖర్చుల కారణంగా తేజు రిషిదేవ్ కుటుంబం ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభాన్ని దేవుడు తీర్చునట్లు.




పుట్టిన రోజు
జాన్ కుల్లు

# జార్ఖండ్

## ధల్బుంగర్ హోం

### వఘేరా ప్రమోద్ కుమార్ & జశోద్ బెన్

జ్వరం మరియు ఇతర సమస్యలతో బాధపడుతున్న పిల్లలందరికి దేవుని స్వస్థతను బట్టి. త్రైమాసిక సెల వులకు వెళ్లిన పిల్లలు క్షేమంగా తిరిగి హాస్టల్‌కు చేరుకున్నారు. ప్రభువు దయతో పిల్లల విద్యా వృద్ధిలో మంచి పురోగతి కోసం.

అనారోగ్యంతో బాధపడుతున్న పిల్లలు కోలుకోవాలని. హాస్టల్ పునరుద్ధరణ పనులు త్వరగా పూర్తి చేయగలుగునట్లు. చదువులో కష్టపడుతున్న సమీర్ దాంసాయి, లట్టు లాహెూరీ, కోనా సింగ్, మొట్టాయ్ లాహెూరీ, జై దాంసాయి, ఈశ్వర్ బాయి మరియు జైరాస్ బిరులీలకు దేవుడు జ్ఞానాన్ని అనుగ్రహించునట్లు.

## హన్స్‌దిహా

### సెంథిల్ కుమార్ & ముత్తు సెల్వి

26 కొత్త గ్రామాలలో సువార్త ప్రకటన జరగగా సుమారు 895 మంది వ్యక్తులు మొదటిసారిగా సువార్తను విన్నారు. 9 మంది వ్యక్తులు క్రీస్తును అంగీకరించారు. శస్త్రచికిత్స తర్వాత కోలుకున్న బాలేశ్వర్ మాదయ్య. 3 రోజుల యువజన సదస్సును ప్రభువు ఆశీర్వదించాడు. దేవుడి దయతో ఎన్నో అడ్డంకుల మధ్య జీసస్ ఫిల్మ్ పరిచర్య కొనసాగుతోంది. థాల్జర్ని, కుశక, ధబాయి మరియు తులసి డోలా రీజియన్‌లలో జరుగుతున్న పరిచర్యను బట్టి.

పేగు శస్త్రచికిత్సతో బాధపడుతున్న శ్రీమతి ముర్ముపై ప్రభువు సంపూర్ణ స్వస్థత కోసం మరి యు ఆమె విశ్వాసంలో స్థిరంగా ఉండటానికి. విరిగిన మోకాలితో బాధపడుతున్న లీలముని వైద్యం కోసం. సప్పరం, నిపోనియా గ్రామాల్లో చర్చి నిర్మాణానికి అనువైన స్థల సేకరణ కోసం. దబాయి గ్రామంలో యేసుక్రీస్తును విశ్వసించేవారు ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రభువును ఆరాధించునట్లు. ఆరాధన సేవ త్వరగా ప్రారం భించబడునట్లు.

**11**
**డిసెంబర్**
బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

## సోనిహాట్

### బెన్‌హుర్ ఎమ్ & మేరీ జాన్సీ రాణి

26 మంది ప్రభువుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకున్నారు. విబిఎస్ టీచర్లకు శిక్షణ జరిగి ంది. సినిమా కార్యక్రమాలు, రాత్రి సమావేశాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా జరిగాయి. గోపాల్ తుడు మరియు లెవో మరాండి మూర్ఛ నుండి మరి యు సుందర్‌లాల్ సోరెన్ మానసిక అనారోగ్యం నుండి స్వస్థత పొందారు. విషపూరిత పాము కాటు నుండి బాబూజీ కిస్కు స్వస్థతను పొందుకున్నాడు.

చర్చిలను నిర్మించడానికి మొండోల్డి మరియు బాథన్‌లో తగిన స్థలాన్ని పొందేందుకు. జెర్ఖా మానసిక అనారోగ్యం నుండి స్వస్థత కొరకు. సిడిక్ దురాత్మ ప్రభావం నుండి విముక్తి పొందాలి. మాలోతి సోరెన్, ఆమె కొడుకు అనిల్ ముర్ము మరి యు కుమార్తె సాని ముర్ము కోసం రక్షణ కొరకు.

## బోడువా హోం

### సోంబు సింఘున్ & డిన్నింగ్

మా హాస్టల్‌లో పనిచేస్తున్న సులైమాన్ పహారి యా ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిచ్చింది. విబిఎస్ పిల్లకు ఆశీర్వాదకరంగా ఉంది. తుఫాన్ సమయంలో డిస్‌కనెక్ట్ అయిన విద్యుత్ కనెక్షన్‌ను ప్రార్థన ద్వారా రెండు రోజుల్లో పరిష్కరించేలా దేవుడు సహాయం చేశాడు. వర్షాకాలంలో క్యాంపస్‌లోకి ప్రవేశించిన విషసర్పాల నుండి హాస్టల్ పిల్లలను ప్రభువు కాపాడారు.

రాబోయే ఆత్మీయ సమావేశాల ద్వారా హాస్టల్ పిల్లలు ఆధ్యాత్మిక జీవితంలో ఎదగాలని. ఈ వర్షాకాలంలో హాస్టల్ పిల్లలకు చలి నుండి రక్షణ కోసం. క్రీడా పోటీల్లో పాల్గొని గెలుపొందేందుకు వెళ్తున్న పిల్లల కొరకు. ఇచ్చిన పనులను నెరవేర్చేందుకు కృషి చేస్తున్న 7 మంది స్థానిక కార్మికులకు దేవుడి ఆశీర్వదించునట్లు.

## బెల్దిహా

### రమేష్ వెల్‌రాజ్ & ప్రిసిల్లా

యేసుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకున్న 63 మందిని బట్టి. 3400 మంది మొదటిసారిగా సువార్తను విన్నారు. 2 చర్చిలలో నిర్వహించిన క్షేత్ర స్థాయి సోల్ విన్నర్స్ శిబిరానికి 235 మందికి పైగా విశ్వాసులు హాజరయ్యారు. 23 గ్రామాలలో జీసస్ ఫిల్మ్ ప్రదర్శించబడింది. వాటి ద్వారా 1850 మంది సువార్త విన్నారు. ప్రాంతీయ స్థాయి చిల్డ్రన్ కన్వెన్షన్‌కు హాజరైన పిల్లలను బట్టి. పూర్తయిన ఫుల్ఫారి చర్చి నిర్మాణ పనులను బట్టి.

300 మందికి సువార్త ప్రకటించాలనే ప్రణాళికను ప్రభువు నెరవేర్చునట్లు. కల్దేస్‌పూర్ గ్రామానికి చెందిన లాల్ హన్స్దా, కస్తూరి గ్రామానికి చెందిన బోడిన్ సోరెన్, సోనాఖోర్ గ్రామానికి చెందిన కుబ్రాజ్ బెస్రా మరియు టార్జోలా గ్రామానికి చెందిన పర్బతి బెస్రా తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకోడానికి సిద్ధపడుతున్నారు. సువార్త వినడానికి ఆసక్తిగా ఉన్న లట్టే గ్రామ ప్రజల కొరకు. సుగడి, ధునియమర గ్రామాల్లో చర్చి నిర్మాణ పనులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి చేయాలి.

**12**
**డిసెంబర్**
గురువారం

## భగయ్య

### జెబకుమార్ పెరియసామి & పొన్లత

19 మంది వ్యక్తులు యేసుక్రీస్తును అంగీకరించారు. దేవుడు షియా టిర్కీ కుమార్తె సబీనా మరియు ఆమె సోదరుడు సర్గుల్ టిర్కీలను దురాత్మబారి నుండి విడిపించాడు ఇప్పుడు కుటుంబం మొత్తం ప్రభువును అంగీకరించింది మరియు సర్గుల్ పరిచర్యలో సహాయం చేస్తున్నారు. దేవుడు దెయ్యాల బారినుండి సంథాని కుజూర్ అనే యువతిని విడిపించాడు మరియు ఇప్పుడు కుటుంబం ప్రభువును అంగీకరించడానికి సిద్ధమవుతోంది. అల్బర్ట్ కుజూర్ మరియు కుటుంబం కొంత కాలం పాటు అపార్థం ఏర్పడిన తర్వాత ప్రభువు పరిచర్య చేయడానికి మళ్లీ కట్టుబడి ఉన్నారు.

ధైర్యంగా ప్రభువును అంగీకరించడానికి సిద్ధమవుతున్న జైనథ్ మించ్, రాజేష్ కుజూర్, రంజిత్ కుజూర్, అర్జున్ కిందో, రామనాథ కుటుంబాలు, అజిత్, ఊర్మిళ, రామ్‌నాథ్, జితేందర్, కుష్బూ, బాబులాల్, రామరత్న కొరకు. రొమ్ము క్యాన్సర్‌తో బాధపడుతన్న సంజయ్ ఎక్కా కంటిలో సిస్ట్‌కు సిఎంసిలో చికిత్స పొందుతున్న ఎస్తేర్ మించ్, పక్షవాతం నుండి కుల్బా కుజూర్ మరియు స్త్రీ జననేంద్రియ సమస్య నుండి థిత్రీ మించ్ స్వస్థత కొరకు.

# పశ్చిమ బెంగాల్

## గంగారాంపూర్

### దిహే &చరణి

సువార్తతో 5 కొత్త గ్రామాలు చేరుకున్నాము. దాదాపు 1460 మంది వ్యక్తులు సువార్తను మొదటిసారిగా విన్నారు. 8 కుటుంబాలు సువార్త పట్ల ఆసక్తిని కనబరుస్తుంన్నాయి. ఏ ఆటంకాలు లేకుండా 7 గ్రామాల్లో జీసస్ ఫిల్మ్ ప్రదర్శించిన తర్వాత చాలా మంది వ్యక్తులు సువార్తపై ఆసక్తిని కనబరుస్తున్నారు. దేవుని మహిమ కోసం బానబొక్కూరు గ్రామంలో కొనసాగుతున్న చర్చి నిర్మాణం.

కొత్త ఆరాధన సమూహం పనిచేస్తున్న సోకటి గ్రామంలో తాత్కాలిక చర్చిని త్వరగా నిర్మించడం కోసం. గ్రామంలో నివసించే ప్రజల నిరంతర మరణాల కారణంగా బాబోంగావ్ గ్రామ ప్రజల ను వారి భయం నుండి ప్రభువు విడిపించడానికి. పరిచర్యలో యువత చొరవ కొరకు మరియు మిషన్ పనిలో ఉత్సాహంగా పాల్గొనడానికి. ప్రభువు వారికి విశ్వాసులను జీవిత భాగస్వాముల ంగా అందించడానికి. కొత్త విశ్వాసుల పిల్లలు విద్యను అభ్యసించడానికి ప్రభువు అవకాశాల ను అందించడానికి. ఈ పిల్లల భవిష్యత్తు కోసం ప్రార్థించండి.




## పుట్టిన రోజు

శ్రీమతి షీబా జాస్సిన్ జుబరాజ్

## బాలూర్ఘాట్

### కింగ్స్లీ లివింగ్స్టన్ &డెల్ఫిన్ కింగ్స్లీ, రంజన్ ఖాస్లా

ముగ్గురు ప్రభువును అంగీకరించారు. 15 చోట్ల ఔట్ రీచ్ మినిస్ట్రీ, 4 మాస్ ఔట్ రీచ్ ప్రోగ్రామ్స్ ద్వారా 960 మంది సువార్త విన్నారు. మంగళ్‌పూర్ గ్రామానికి చెందిన సోనాలి ముర్ము డ్రగ్స్ అలవాటు నుండి విడుదల పొందింది. 14 మంది యువకులు, 6 మంది యువతులు మరియు 5 మంది పిల్లలు మొత్తం 25 మంది యువజన సమావేశానికి హాజరయ్యారు మరియు పవిత్ర జీవితాన్ని గడపడానికి కట్టుబడి ఉన్నారు.

ఒక కుటుంబానికి ఒక వ్యక్తిని తీసుకురావాల నే ప్రణాళిక విజయవంతం కావడానికి. సోమ్ కిస్కు మరియు సోకోల్ హెంబ్రోమ్ కుటుంబాలు 7 సంవత్సరాల పాటు సంతానం లేకుండా ఉన్నందున వారు పిల్లలతో ఆశీర్వదించబడాలి. తన నిబద్ధతలో దృఢంగా ఉండేందుకు పూర్తికాల పరిచర్య చేయడానికి తన జీవితాన్ని అంకితం చేసిన స్వపన్ కిస్కు కొరకు, మానసిక రుగ్మత నుండి జయంతో ముర్ము, అటాక్సియా (శరీరంపై నియంత్రణ కోల్పోవడం) నుండి సుబ్రతో ముర్ము మరియు ఎపిలెప్సీ నుండి సునీల్ ముర్ము స్వస్థత కొరకు.

## అస్సాం

### గోగముఖ్ & ధాఖువాకన

### డెన్సింగ్ ఆర్ & జాస్మిన్ కవిత

4 గురు వ్యక్తులు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. ప్రార్థన ద్వారా తీవ్రమైన గొంతు నొప్పి నుండి ప్రతో థోయి పొందిన స్వస్థతను బట్టి. రాధామోనికి జ్వరం మరియు రక్తహీనత నుండి ఆమె తీవ్రంగా ప్రార్థించినప్పుడు స్వస్థత పొందింది. దురాత్మ ద్వారా ప్రభావితమై ఇంటి నుండి పారి పోయిన రోమిలాబయాంగ్ కోసం విశ్వాసులు ప్రార్థించినప్పుడు ఆమెకు పూర్తి విడుదల లభించింది. పాత్రిసాంగ్, పుల్బారి, పోర్త్‌మోలా, ఒరియోని మరియు కుంబాంగ్ గ్రామాలలో సువార్త కోసం తెరిచిన తలుపులను బట్టి. 110 మంది యువకులు ప్రాంతీయ యువజన సమావేశానికి హాజరయ్యారు మరియు వారిలో 54 యేసుక్రీస్తును అంగీకరించారు.

తీవ్రమైన కంటి వ్యాధితో బాధపడుతూ చూపు కోల్పోయిన ఆనంద్ పయాంగ్ కొరకు. క్రైస్తవ విశ్వాసాన్ని వ్యతిరేకించే మోమిత మరియు ఆమె సోదరుడు కొరకు మారుమనస్సు కొరకు. చాలా మంది వ్యక్తులు అన్వేషకుల శిబిరంలో పాల్గొని రక్షించబడునట్లు. గొంతులో అధిక కణజాల పెరుగుదల నుండి జోయికెనోరా యొక్క వైద్యం కోసం. విశ్వాసి లోపత్తై విశ్వాసంలో పెరగడానికి మరియు ఆమె భర్త పశ్చాత్తాపపడి రక్షింపబడడానికి. దగ్గుతో బాధపడుతున్న మా మిషనరీ కుమార్తె లిసా తన రక్త స్థాయిలలో తక్కువ డబ్ల్యుబిసి కౌంట్ పరిస్థితి నుండి పూర్తిగా కోలుకునేటట్లు.




### పుట్టిన రోజు

శ్రీమతి రాణి జెసిలెట్ పాల్ అల్బర్ట్

## జోనై

### సునీల్ ప్రసాద్ & జాయ్ బెల్లా

యేసును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించిన ముగ్గురు యువకులు. రెండు బైబిల్ అధ్యయన సమూహాలను బట్టి. 10 గ్రామాల్లో ఫాలోఅప్ చేశారు. మా విశ్వాసులు స్కాన్ మరియు ప్రమోషన్ సమావేశాలలో పాల్గొన్నందుకు. ఆదివారం జరిగే ఆరాధనకు యువత ఉత్సాహంగా పాల్గొంటున్నారు.

సిల్లే, లేకు జెలం మరియు రిగ్బీలలో సువార్త కోసం ద్వారాలు తెరువబడునట్లు. బాలి మరియు గాలి గ్రామాల కూడికలు క్రమంగా సంఘంగా ఎదగడానికి. మరో 5 సమ్మేళనాలను ప్రారంభించడం మరియు 10 మంది చర్చి పెద్దలకు శిక్షణ ఇచ్చునట్లు. సువార్తతో మరో 5 గ్రామ పంచాయతీలను చేరుకునేటట్లు.

## ఛత్తీస్‌ఘర్

## హట్టి

### దినేష్ కుమార్ & నీతు

కట్కోన మరియు కిట్కావారి గ్రామాల్లో 3 రోజులపాటు నిర్వహించిన ఉపవాస ప్రార్థన సమావేశంలో చర్చి పెద్దలు మరియు విశ్వాసులు కలిసి పాల్గొన్నారు. దాదాపు 150 మంది వ్యక్తులు 3 కొత్త గ్రామాలలో ప్రకటించబడిన సువార్తను విన్నారు. 3 రాత్య సమాజానికి చెందిన వ్యక్తులు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. మిషన్ కార్మికులను అన్ని చెడు సహవాసాల నుండి రక్షించాడు మరియు వారు అనుకున్న రాత్రి సమావేశాలు, భజన సమావేశాలు మొదలైనవాటిని సజావుగా నిర్వహించారు.

నరేష్ రాత్యకి తగిన జీవిత భాగస్వామిని భగవంతుడు అందించాలని. దుష్ట ఆత్మ నుండి మోంగ్రా రత్యా విముక్తి కోసం. తేజోబాయి భర్త పశ్చాత్తాపపడి తన భార్యతో రాజీపడటానికి. సువార్తకు చెవులు తెరవడానికి రత్యా సమాజం కోసం. అధిక రక్తపోటు, తలనొప్పి మరియు శ్వాస సమస్యలతో బాధపడుతున్న మా మిషనరీ నీతూ తల్లిని ప్రభువు స్వస్థపరచడానికి.

## పోషకాలలోకి మారిన నీరు

మహారాష్ట్రలోని కపరాడ్ ఫీల్డ్‌కి చెందిన దిలీప్‌భాయ్ అనే వ్యక్తి తన పొలంలో సొరకాయను వేశాడు. ఒక సాయంత్రం, అతను తన మొక్కల ఆకులు పసుపు రంగులోకి మారడం గమనించాడు, అది అతనిని చాలా బాధించింది. విశ్వాసంతో అతను తన బావిలో నుండి ఒక బాటిల్‌లో నీళ్ళు తీసుకుని ప్రార్థన చేసి మొక్కలపై చల్లాడు. మరుసటి రోజు ఉదయం మొక్కలు మళ్లీ ఉత్సాహంగా మరియు ఆకుపచ్చగా కనిపించడం చూసి ఆశ్చర్యపోయాడు. దిలీప్‌భాయ్ తన సరళమైన మరియు లోతైన విశ్వాస చర్యకు సమాధానం ఇచ్చినందుకు ప్రభువుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభువుకు స్తుతి!




**పుట్టిన రోజు**

శ్రీమతి ఏంజెల్ రోంజయ్ నర్జారీ

## కట్ఘోర

### వల్వీ దిన ధన భూసారే & శైల

10 కొత్త గ్రామాలలో దాదాపు 230 మందికి సువార్తను ప్రకటించగలిగాము. కురుసియా గ్రామానికి చెందిన స్థానిక సువార్తికులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. దేవసాయి భార్య సుఖప్రసవం కొరకు. అన్ని చెడు మరియు ప్రమాదాల నుండి తన కార్మికులకు ప్రభువు రక్షణ కల్పించాడు. విశ్వాసుల కుటుంబ సమావేశం, బైబిల్ అధ్యయనాలు, రాత్రి సమావేశాలు మరియు ఉపవాస ప్రార్థన మంచిగా జరుగుతున్నాయి.

లాల్పూర్, తంగవన్, సక్నారి, ధజక్ కత్ముడా గ్రామాల ప్రజలు సువార్త పట్ల ఆసక్తిని కనబరుస్తున్నందున ప్రభువు వారి హృదయంలో కార్యం చేయునట్లు. మునీశ్వర్, నాగర్సాయి, కున్వర్ మరియు జితేన్ కుటుంబాలు చర్చి ఆరాధన కార్యక్రమాలలో నిరంతరం పాల్గొనడం కోసం. మన విశ్వాసుల పిల్లలు తమ విశ్వాసంలో ఎదగడానికి. టైఫాయిడ్ జ్వరం నుండి అంజలి మరియు మద్యవ్యసనం నుండి సురేష్ విముక్తి కోసం. మునీశ్వరన్ కుటుంబ సమస్యలు పరిష్కరించబడాలి. పంట కాలంలో విశ్వాసుల భూమి రక్షణ కోసం. విశ్వాసులు ఆదివారం ఆరాధన సేవల క్రమంగా వచ్చునట్లు.

## బలోదాబజార్

### రామేశ్వర్ దయాల్ & మధుకళ

ఫింతరిపలి మరియు నయాపర గ్రామాల్లో మొదటిసారిగా 500 మంది సువార్త విన్నారు. ఇద్దరు వ్యక్తులు ప్రభువును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. ఖమ్హారియా గ్రామంలో అన్వేషకుల శిబిరం నిర్వహించాము. జీసస్ ఫిల్మ్ ఘుయిహా, కైరీ, బర్హోరి మరియు అమలిదిహ్ గ్రామాలలో 3 ప్రదేశాలలో ప్రదర్శించబడింది. పచ్చపేడి మరియు భట్చౌరా గ్రామాలలో బైబిల్ అధ్యయనం జరిగింది.

తిరిత్రం, మైనా మరియు కాజోల్ చతుర్వేది తమ వ్యక్తిగత రక్షకుడిగా యేసుక్రీస్తును అంగీకరించునట్లు. సెమ్ర్హాదిహ్ గ్రామంలో పరిచర్యను వ్యతిరేకిస్తున్న రుచు ఘృత్లప్రే, ములచంద్ర దహేరియా మరియు దుజ్రామ్ సోన్వానీ కోసం. ఛత్తీస్ఘర్ రాష్ట్రంలో ప్రక్షాళన, ఘర్వాప్సీ కార్యక్రమాన్ని నిలిపివేయబడునట్లు. ఖమ్హారియా గ్రామ ప్రజలు ఆరాధన కోసం క్రమం తప్పకుండా వచ్చునట్లు చర్చి కోసం తగిన భూమి సేకరించునట్లు. బలోడా బజార్ జిల్లాలోని 961 గ్రామాలకు త్వరలో చేరుకోవాల్సిన 5 బ్లాక్ 611 గ్రామాల పంచాయతీ త్వరలో చేరునట్లు.

16
డిసెంబర్
సోమవారం

పుట్టిన రోజు
శ్రీమతి కవిత తిమ్మేష్, ఫెలిక్స్ కమలయోల్ ఎడ్వర్డ్

## సీతాపూర్

### ముత్తుకుమార్ & నేత్రావతి

16 మంది వ్యక్తులు తమ పాత జీవితాన్ని విడిచిపెట్టి యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. మెయిన్‌బాట్‌లో నివసిస్తున్న టిబెటియన్ వల సదారులలో సువార్త ప్రకటనకు అనుకూల పరిస్థితులను బట్టి. నిర్వహించిన యువజన సభలో 70 మంది యువకులు పాల్గొన్నారు.

యువత పరిచర్యలో చొరవ తీసుకునేటట్లు. మానసిక అనారోగ్యం కారణంగా బంధించబడిన 20 ఏళ్ల అమర్‌దీప్ మరియు మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న వినోద్ యాదవ్ స్వస్థత మరియు మారుమనస్సు కొరకు. కడుపు క్యాన్సర్ నుండి అమర్సీలా, బ్లడ్ క్యాన్సర్ నుండి కింజల్ మరియు పర్మిలా స్వస్థత కొరకు. మజిని తల్లి గుండె మరియు ఊపిరితిత్తుల చుట్టూ నీరు చేరడం నుండి స్వస్థత కొరకు.

# ఒడిస్సా

## జగన్నాథ్‌పూర్

### బసుదేవ్ మాల్టో & బసంతి మాల్టో, సురేష్ మాల్టో

13 కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడగా దాదాపు 5547 మంది వ్యక్తులకు సువార్తను మొదటిసారిగా విన్నారు. వారిలో 9 మంది క్రీస్తును అంగీకరించారు. కొండో మరియు మహాదిసాయి రీజియన్‌లోని చర్చి పెద్దలు మరియు విశ్వాసులు ఔట్‌రీచ్ సువార్త సమావేశాన్ని నిర్వహించారు. పరజందావ్‌లో మహిళా శిక్షణా సభ నిర్వహించారు. చర్చి ఆధారిత శిక్షణా కేంద్రాన్ని నిర్మిస్తున్నారు. మా స్వచ్ఛంద కార్యకర్తలు గణశియం మరియు రెన్సో కుటుంబాలకు ప్రభువు బిడ్డలను అనుగ్రహించునట్లు.

రాబోయే ఔట్రీచ్ పరిచర్య ఫలవంతం కావడానికి. జమ్నాలీ చర్చికి సంబంధించిన పత్రాలు సజావుగా ఎఫ్ఎంపిబికి బదిలీ చేయబడాలి. మూర్ఛ నుండి సుక్లాల్ లాహెూరీ మరియు కడుపులో వాపు నుండి జోవంతోయ్ యొక్క వైద్యం కోసం. చర్చి పెద్దల శిక్షణా సమావేశం, నూతన విశ్వాసుల శిక్షణా కార్యక్రమం, యువజన నాయకుల శిక్షణా కార్యక్రమం ఫలవంతం కావడానికి మరియు ప్రభువుచే ఆశీర్వదించబడటానికి.




# గుజరాత్

## మోటపొండా

### మార్కస్ మాల్టో & సారా మాల్టో

కంటి శస్త్రచికిత్స తర్వాత కూడా చూపు కోల్పోయిన జస్వంత్ బాయి కోసం విశ్వాసులు ప్రార్థించినప్పుడు ప్రభువు అతని చూపును పునరుద్ధరించాడు. 5 కొత్త కుటుంబాలు సువార్త పట్ల ఆసక్తిని కనబరిచాయి. కేసర్బెన్ ప్రార్థన చేసినప్పుడు దేవుడు ఆమె కుటుంబంలో శాంతిని పునరుద్ధరించాడు. కకుత్కువ గ్రామానికి చెందిన దీపాలి బెన్ కుటుంబం చర్చికి కొత్తగా వస్తున్నారు.. రాత్రి సమావేశాల ద్వారా దాదాపు 35 మంది వ్యక్తులు సువార్తను విన్నారు.

కొత్తగా వచ్చిన నవీన్ కుటుంబం క్రీస్తు యేసును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించాలి. కొప్రోలి గ్రామానికి చెందిన బాబుబాయికి మూర్ఛ వ్యాధి, ప్రీతిబెన్‌కు శ్వాస సమస్యలు, ఇస్తిబెన్‌కు చెవి ఇన్‌ఫెక్షన్, బిక్కుబాయి చేతుల నొప్పి నుండి స్వస్థత కొరకు. కొత్త విశ్వాసులు యేసుక్రీస్తును గూర్చిన జ్ఞానంలో దినదినాభివృద్ధి చెందడానికి. మా స్థానిక సువార్తికుని ప్రయాణాల కొరకు మరియు ఉత్సాహంతో ప్రభువును సేవించునట్లు.

## ఆహ్వా

### విఘ్నేశ్వరన్ & ఏంజెలిన్ ఎం

52 మంది వ్యక్తులు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు మరియు వారి విశ్వాసాన్ని ఒప్పుకున్నారు. స్థానిక సువార్తికుల సమావేశాన్ని 4 చోట్ల నిర్వహించారు. మా స్థానిక సువార్తికుడు జయరాం బాయి చర్చి సేవను నిర్వహించడానికి వెళుతున్నప్పుడు, అతను గుండెపోటుతో కుప్పకూలిపోగా సమీపంలోని వారు అతన్ని ఆసుపత్రిలో చేర్చడానికి సహాయం చేసారు, అక్కడ అతను గుండె శస్త్రచికిత్స చేయించుకున్నాడు మరియు ప్రాణాలతో బయటపడ్డాడు. పొలంలో విషపూరితమైన పాము ఎదురైనప్పుడు కాలాబెన్‌కు దేవుడు రక్షణ కల్పించాడు. స్థానిక సువార్తికుల ప్రయాణంపై ప్రభువు రక్షణ మరియు ప్రభువును సేవించాలనే ఉత్సాహంతో కూడిన ఆత్మ నడిపింపు కొరకు.

తక్లిపాడు గ్రామానికి చెందిన దేవాబెన్ మరియు మథియా గ్రామానికి చెందిన సీతారాం బాయి మూర్ఛవ్యాధి నుండి, లీలాబెన్ పేగు వ్యాధి నుండి, లకన్ భాయ్ మరియు లక్షుబాయి క్యాన్సర్ నుండి స్వస్థత కోసం. నర్సింగ్ డిగ్రీ పూర్తి చేసిన అంజలికి మంచి ఉద్యోగం కొరకు. డాంగ్స్ జిల్లాలోని ప్రతి గ్రామంలో హనుమాన్ ఆలయాన్ని నిర్మించి, క్రైస్తవ విశ్వాసాన్ని తీవ్రంగా వ్యతిరేకించే కాశీరాం, బాలు, సురేష్, రావెన్, మోహన్, రామరాజ్, కుమాన్, మాలు, రాలు మరియు రామన్‌ల పశ్చాత్తాపం కోసం. ప్రబలమైన వ్యతిరేకత మధ్య కూడా ఆరాధన సేవకు హాజరయ్యేందుకు విశ్వాసులు ధైర్యం కోసం.

**18**
**డిసెంబర్**
బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

## సూరత్

### మాధవ రాయ్ (రిటైర్డ్) & జెబతంగం

7 ప్రదేశాలలో నిర్వహించిన రాత్రి సమావేశాల ద్వారా 225 మంది సువార్తను విన్నారు. 10 నెలల వయసున్న ఆయుష్ రాత్రంతా నిరంతరం ఏడుస్తూనే ఉండగా మా విశ్వాసి శోబాబెన్ అతని కోసం ప్రార్థించగా అతడు బాగా నిద్రపోయాడు. మా మిషనరీ చిన్న కుమారుని వివాహం మంచిగా జరిగింది.

సువార్త విన్నవారు ప్రభువైన యేసుక్రీస్తును విశ్వసించునట్లు. ఆరాధన సేవను నిర్వహించడానికి సరైన స్థలాన్ని పొందడం కోసం. విశ్వాసం యొక్క బహిరంగ ఒప్పుకోలు కోసం సిద్ధంగా ఉన్నవారి కొరకు. వ్యాపారంలో విరామం కారణంగా తమ స్వగ్రామాలకు తిరిగి వచ్చిన విశ్వాసులు ప్రభువుపై తమ విశ్వాసాన్ని నిలుపుకునేటట్లు. విశ్వాసులు తమ బంధువులతో సువార్తను పంచుకొనేటట్లు.

## ఉమర్గావ్

### అసిర్ మోసెస్ & అమిర్థ గోల్డా

థమ్ మరియు నిగోలి గ్రామాల నుండి 15 మంది వ్యక్తులు సువార్తను విని రక్షణ పొందారు. వాపి, ఇరోలి, పూర్వ్ గ్రామాల్లో కొత్త ఆరాధన బృందాలు ఏర్పాటు చేశారు. చర్చి పెద్దలు మరియు స్థానిక సువార్తికుల కోసం నిర్వహించే శిక్షణా కార్యక్రమాలు ఆధ్యాత్మికంగా చైతన్యవంతంగా జరుగుతున్నాయి. 2 గ్రామాలలో సువార్త ప్రకటించబడింది మరియు దాదాపు 10 బైబిళ్లు, 45 కొత్త నిబంధనలు మరియు 150 ఆధ్యాత్మిక కరపత్రాలు అందించబడ్డాయి.

నిగోలి మరియు అన్లాస్ చర్చి యొక్క వార్షిక వేడుకలు ఎటువంటి ఆటంకాలు లేకుండా నిర్వహించబడతాయి. యూత్ మీట్, ఔట్రీచ్ కార్యక్రమాలు, విశ్వాసం యొక్క బహిరంగ ఒప్పుకోలు కార్యక్రమం, ఉపవాస ప్రార్థనలు మరియు రాత్రి సమావేశాలు సజావుగా మరియు ప్రణాళిక ప్రకారం నిర్వహించబడతాయి.

## పరమ వైద్యుడు

ఛత్తీస్‌ఘర్‌లోని కర్‌ఘోడా ఫీల్డ్ చెందిన సగుణ రాటియా గుర్తు తెలియని అనారోగ్యంతో శరీరమంతా తీవ్ర నొప్పితో బాధపడుతుంది. ఆమె కష్టాల గురించి ఆమె గ్రామంలోని ప్రతి ఒక్కరికీ బాగా తెలుసు. అనేక ఆసుపత్రులను సందర్శించినప్పటికీ మరియు ఇంద్రజాలికుల నుండి సహాయం కోరినప్పటికీ ఏమి ఫలితం లేకపోయింది. చివరగా, ఆమె మన విశ్వాసులలో ఒకరిని సంప్రదించి, మెరుగైన వైద్యుడిని కనుగొనడంలో సహాయాన్ని అభ్యర్థించింది. బదులుగా, విశ్వాసి ఆమెను మన విశ్వాసులు ప్రార్థనలో ఐక్యంగా ఉన్న ఒక సమావేశానికి తీసుకువెళ్లారు. వారి హృదయపూర్వక ప్రార్థనల ద్వారా సర్వశక్తిమంతుడైన దేవుడు సగుణను పూర్తిగా స్వస్థపరిచాడు. ఆ క్షణం నుండి, ప్రజలు సగుణను నయం చేసిన దేవుడిని ఆరాధించమని ప్రోత్సహించడం ప్రారంభించారు. హల్లెలూయా!

19
డిసెంబర్
గురువారం

పుట్టిన రోజు
శ్రీమతి నిషా డేవిడ్ మసీహ్

## సిల్వస్సా

### డేవిడ్‌సన్ రాజాసింగ్ & కన్మణి

290 మందికి ప్రకటన జరిగింది. వారిలో 75 మంది రక్షణ పొందారు. రెండు గ్రామాల్లో జీసస్ ఫిల్మ్ ప్రదర్శింపబడింది. దేవుని మహిమార్థం అంబాబరి చర్చి ప్రతిష్ఠాపన జరిగింది. విషపూరిత పాము కాటు నుండి ధార్మీబెన్ మరియు తేలు కాటు నుండి లీలాబెన్ రక్షణ రక్షించబడ్డారు. ఒకప్పుడు క్రైస్తవ విశ్వాసాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన పూజా బెన్ జీవితంలో అద్భుతమైన పరివర్తన వచ్చింది, ఆమె కడుపులో శస్త్రచికిత్స చేయించుకోవల సి వచ్చినప్పుడు, విశ్వాసులు ప్రార్థించారు మరి యు శస్త్రచికిత్స అవసరం లేకుండానే ఆమె కోల ుకున్నందున యేసుక్రీస్తుపై విశ్వాసముంచుతుంది. మనీషా బెన్ మరియు సుర్జీబాయి తమ విశ్వాసంలో వెనక్కి తగ్గిన వారు ప్రభువు వద్దకు తిరిగి రావాలని. కజారీబెన్ మరియు అజయ్ బాయి కుమార్తె దృష్టిని పునరుద్ధరించబడాలి. తీనోడ మరియు కడలి గ్రామాల ప్రజల రక్షణ కొరకు. 15 ఏళ్ల ప్రియకు దురాత్మబారి నుండి విడుదల కొరకు. కుష్టు వ్యాధి నుండి అర్చన బె న్, మానసిక కుంగుబాటు నుండి తేజల్ బెన్ స్వస్థ కొరకు. ధర్మేష్ మరియు సంతోష్ చర్చి ఆరాధనకు క్రమంగా వచ్చునట్లు.

## బోడేలి దభోయ్

### యేసు బాబు & ఉష

128 మందికి సువార్త ప్రకటించబడింది. దాల్ నగర్‌లో ఒక కొత్త ఆరాధన సమూహం మరియు ఒక సంఘం ఏర్పడింది. 3 బైబిళ్లు అందించడ్డాయి. కొన్ని నెలలుగా తెలియని అనారోగ్యంతో బాధపడుతూ, భోజనం చేయలేక, వాంతులు చేసుకుంటూ ఉన్న వికేష్ భాయ్ భార్య కొరకు విశ్వాసులు ప్రార్థించగా ప్రభువు స్వస్థపరిచారు. 7 సంవత్సరాల తర్వాత ప్రార్థన ద్వారా దక్ష బెన్ బిడ్డతో ఆశీర్వదించబడింది. సింగ్లాభాయ్ మరియు రమేష్‌భాయ్ వారి స్వంత కుటుంబ సభ్యులచే హింసించబడుతున్నందున వారి విశ్వాసంలో దృఢంగా ఉండేందుకు. 13 ఏ ళ్లుగా బిడ్డల కోసం చూస్తున్న మీనా కుటుంబం కొరకు. మిస్లీ బెన్ మరియు సావంతి బెన్ క్యాన్సర్ నుండి స్వస్థత కొరకు.

**20**
**డిసెంబర్**
శుక్రవారం

**పుట్టిన రోజు**
శ్రీమతి దేవ కిరుబాయ్ విజయ్‌బాబు

## కావంత్

### అఖిలేష్ కుమార్ & కిరణ్ దేవి

రెండు కొత్త గ్రామాలకు సువార్త ప్రకటన జరిగింది. 40 ఇళ్లను సందర్శించాము. 6 గురు వ్యక్తులు ప్రభువును అంగీకరించారు. తరస్వ గ్రామానికి చెందిన సకినాబెన్ లేబర్ వార్డులో అపస్మారక స్థితిలో పడిపోయినప్పుడు ఆమె కుటుంబసభ్యులు ఆమె కోసం ప్రార్థించడంతో తిరిగి స్పృహలోకి వచ్చి సుఖప్రసవం జరిగింది.

కంటిచూపు కోల్పోయిన కొత్త విశ్వాసులైన సక్రాజీ గ్రామానికి చెందిన ఇన్నాల్‌భాయ్ మరియు రాజ్‌మల్‌భాయ్‌ల కోసం. కరజ్వాని గ్రామానికి చెందిన ఫమ్మిబెన్ గత 4 సంవత్సరాలుగా వినడం మరియు చూడలేని పరిస్థితి నుండి విడుదల కొరకు. జార్వి గ్రామానికి చెందిన సపానాబె న్‌కు సంతానం కొరకు. దఖన్‌బైడి, ఉమర్‌ఖాడి, కాకుడ్‌సీలా సనోతలో హింస కారణంగా ఆగిపోయిన సమ్మేళనాలు పునఃప్రారంభించ బడుటనట్లు.

## ఝులోద్

### కుమార్ పాల్ & అమృత

చర్చికి రావడం మానేసిన ఝబిల్ గ్రామానికి చెందిన నీలేష్ భాయ్‌కు ఇప్పుడు క్రమంగా వస్తున్నాడు. కొడియా ఫీల్డ్‌లో చర్చి పెద్దల శిక్షణ విజయవంతంగా జరిగింది. కొడియా ఫీల్డ్‌కి చెందిన విమలా బెన్ శరీరమంతా మంట నుండి స్వస్థత పొందింది.

రాబోయే విబిఎస్, యూత్ మీటింగ్ మరియు పునరుజ్జీవన సమావేశాలు ఒక ఆశీర్వాదకరంగా జరుగునట్లు. ఈ ప్రాంతంలోని ప్రజలందరినీ ఆహ్వానించడం ద్వారా సామాజిక క్రిస్మస్ కార్యక్రమాన్ని నిర్వహించే ప్రణాళికల కోసం. స్థానిక సువార్తికుని సహకారం కోసం, ఆర్థిక అవసరాల కొరకు. ఝులంపూర్‌కి చెందిన సోమాభాయ్‌కు మడమలో అదనపు ఎముక పెరుగుదల మరి యు శ్వాసకోశ ఇబ్బంది నుండి స్వస్థత కొరకు. రాంలాల్ భాయ్ పక్షవాతం నుండి, నీతా బెన్ దురాత్మబారి నుండి విడిపించబడాలి. షర్లా బెన్ మరియు మార్తా బెన్ పిల్లలతో ఆశీర్వదించబడాలి.

21
డిసెంబర్
శనివారం

## ప్రంతిజ్

### బిస్వోరంజన్ & ప్రబీనా రాణి

సువార్త పట్ల ఆసక్తి ఉన్న ఆత్మారాం మరియు సోమ కాకాను బట్టి. గౌరంగ తన భార్య చనిపోయినప్పుడు దేవుని వాక్యంలో ఓదార్పు పొందాడు. క్యాన్సర్‌తో మరణ శయ్యపై ఉన్న పల్లవి బెన్ బైబిల్ చదువుతూ కనిపించింది. ఘనశ్యామ్ పాక్షిక పక్షవాతం నుండి కోలుకుంటున్నాడు. బైక్ ప్రమాదం నుండి దేవుడు మిషనరీని రక్షించాడు.

మద్యానికి బానిసైన అల్లు భాయ్ తన చర్చికి రావడాన్ని వ్యతిరేకిస్తున్నాడు. సువార్త విన్న పంకజ్ భాయ్ మరియు శ్రీనిల్ భాయ్ రక్షణ కొరకు. వస్నా చౌదరి గ్రామంలో ప్రార్థన ప్రారంభించడానికి తీసుకున్న చర్యలు విజయవంతం కావడానికి. పాయల్ మరియు అమిత్ భాయ్ పిల్లలతో ఆశీర్వదించబడునట్లు. మానసిక వ్యాధి నుంచి జయదీప్ కోలుకునేట్లు. రేఖా బెన్ మరియు బుల్బుల్ బెన్ ఎదుర్కొంటున్న వైవాహిక సమస్యలో శాంతియుత పరిష్కారం కోసం. లలితా బెన్ బ్రెస్ట్ క్యాన్సర్ నుండి స్వస్థత కొరకు.

# మహారాష్ట్ర

## కప్రద

### బిదుష్ కుమార్ నాయక్ & ప్రీతిబాల

34 మంది వ్యక్తులు ప్రభువును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. కోర్పాడు చర్చి నిర్మాణానికి పునాది వేయగలిగాము. హరక్మల్ చర్చిలో నిర్వహించిన మహిళా శిక్షణలో 47 మంది మహిళలు పాల్గొన్నారు. దేవుడు సత్రంభాయ్ మరియు తౌలీభాయ్ బెన్‌లను మెరుపు నుండి రక్షించాడు. మానాభాయ్ నదిలో స్నానం చేస్తున్నప్పుడు విషపూరిత పాము నుండి దేవుడు ఆమెను రక్షించాడు.

ఆరాధనకు హాజరుకాకుండా అడ్డుకుంటున్న రేఖ భర్త కొరకు. దేవుడు గోజ్జి బాయిని కుష్టు వ్యాధి నుండి స్వస్థపరచునట్లు. చర్చి పెద్దల శిక్షణకు ఉత్సాహంగా హాజరగునట్లు. కోర్పాడు చర్చి నిర్మాణంలో విశ్వాసులు స్వచ్ఛందంగా భాగస్వాములగుటన్లు. 7 ప్రదేశాలలో ప్లాన్ చేయబడిన విబిఎస్ కార్యక్రమం విజయవంతంగా మరియు ఫలవంతం కావడానికి. తేక్వాడ గ్రామంలో చర్చి నిర్మాణాన్ని అడ్డకున్న నవజుబాయి మారుమనస్సు కోసం. ప్రభువుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకోవడానికి సిద్ధంగా ఉన్న ప్రజలకు ఎటువంటి ఆటంకం లేకుండునట్లు, ఈ కార్యక్రమం 2 చోట్ల ప్రణాళిక చేయబడింది.




## పెయింట్

### విను ఎమ్ & సుబిల, జ్ఞానసుందరి

సువార్త పంచుకున్న 2 గ్రామాలలో దాదాపు 120 మంది వ్యక్తులు సువార్తను విన్నారు. వయోజన అక్షరాస్యత తరగతుల విజయవంతమైన నిర్వహణను బట్టి. ఆత్మ విజేతల శిక్షణ మరియు పిల్లలు మరియు యువత సమావేశాలు, 8 గ్రామాల్లో ఫాలోఅప్ నిర్వహించాము. సోనీకి సుఖప్రసవాన్ని బట్టి. 16 రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతున్న సాక్షి ప్రార్థనల ద్వారా స్వస్థత పొందింది. భారీ వర్షాల కారణంగా చాలా మంది ప్రజలు పంట నష్టపోయినప్పుడు కూడా ప్రభువు విశ్వాసి రామ్ చౌహాన్ పంటలను అద్భుతంగా రక్షించాడు. టైఫాయిడ్ నుండి సర్వేష్, రాహెల్ మరియు ప్రిన్స్ స్వస్థత పొందారు.

ప్రియాంక, అనిల్ భార్య, రాజ్‌వీర్, గౌరవ్ మరియు పూనమ్ కుటుంబం క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించునట్లు. కిట్టి, సక్రాయి, కబీర్‌నగర్ గ్రామాల్లో ప్రార్థనా మందిరాల ఏర్పాటు కోసం. యువత చర్చి, ఆరాధన మరియు మిషన్-ఆధారిత కార్యక్రమాల పట్ల ఉత్సాహంగా ఉండేందుకు. ఉద్యోగం లేకపోవడం మరియు అనారోగ్యాలతో పోరాడుతున్న విశ్వాసుల కుటుంబాల మధ్య ప్రభువు యొక్క అద్భుత కార్యముల కొరకు. టిబితో బాధపడుతున్న సునీల్‌కి, కిడ్నీ స్టోన్‌తో రాకేష్ భార్య, కిడ్నీ వ్యాధితో జై నారాయణన్, దీర్ఘకాలంగా తలనొప్పితో బాధపడుతున్న సుమీర్‌కి సంపూర్ణ స్వస్థత కొరకు.

## అక్కల్కువా

### జగ్మోహన్ సింగ్ & స్వాతి

72 మంది సువార్తను విన్నారు. 7 గ్రామాల్లో ఫాలోఅప్ పరిచర్య జరిగింది. 5 చోట్ల రాత్రి ప్రార్థనలు, 6 చోట్ల ఉపవాస ప్రార్థనలు నిర్వహించాము. మిషనరీ అందుబాటులో లేనప్పుడు కూడా ఆరాధన సేవలను నిర్వహించడానికి వాలంటీర్లు సన్నద్ధమయ్యారు. దబ్రియాంబ గ్రామంలో కొత్త ఆరాధన బృందం ప్రారంభమైంది.

సోనాల్ కడుపు వాపు నుండి, షీజ పేగు వాపు నుండి మరియు స్వాతి నరాల సమస్య నుండి కోలుకునేటట్లు. మా వాలంటీర్లు సునీల్ భాయ్ మరియు ఉష వారి ఆరోగ్య సమస్యలను అధిగమించడానికి మరియు ఉత్సాహంగా పరిచర్యలో పాల్గొనడానికి. తమ ఉద్యోగం కోసం వలస వెళ్లిన విశ్వాసులు విశ్వాసంలో దృఢంగా ఉండేందుకు. వెనక్కి తగ్గిన వారు తమ విశ్వాసాన్ని తిరిగి కొనసాగించడానికి మరియు త్వరలో ఆరాధనకు క్రమంగా వచ్చునట్లు.




**పుట్టిన రోజు**

శ్రీమతి అర్చన మోహన్

## పింపల్నేర్

### బాలాజీ నేతలం & జగదీశ్వరి

6 కొత్త గ్రామాలలో 3300 మందికి సువార్త ప్రకటించబడింది. వారిలో 13 మంది ప్రభువును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. ఒకరోజు శిక్షణలో 32 మంది చర్చి పెద్దలు శిక్షణ పొందారు. ముల్లార్ గ్రామంలో కొత్త ప్రార్థన బృందం ప్రారంభమైంది. 2 రోజుల ఉపవాస ప్రార్థనకు 120 మంది హాజరయ్యారు. 180 మంది విశ్వాసుల కోసం 2 రోజుల సమావేశం ఆశీర్వాదకరంగా జరిగింది.

సరళ, సరిగ, సోనియా, మీనా మరియు సరళ రవి పిల్లలతో ఆశ్శీర్వదించబడునట్లు. విక్రమ్ పవార్, విష్ణు పవార్ మరియు గాయత్రి కుటుంబాల రక్షణ కోసం. పోపట్, భారమన్వేల్ మరియు పింజరిపాడు గ్రామాలకు సువార్త ప్రకటించడానికి తీసుకున్న అన్ని ప్రయత్నాలను దేవుడు ఆశీర్వదించునట్లు. మంగళదాస్ కుష్టు వ్యాధి నుండి, అంజలి డిప్రెషన్ నుండి మరియు గోమీబెన్ పక్షవాతం నుండి కోలుకునేటట్లు. రఘునాథ్ మరియు రాధ దురాత్మ బారి నుండి విడిపించబడతారు.

## కర్ణాటక

## హుబ్లీ ప్రాంతం

### సునీల్ కుమార్ & సంగీత

గత నెలలో 13 మంది వ్యక్తులు యేసుక్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు మరియు చర్చిలో చేరారు. హుబ్లీ చర్చి రజతోత్సవాలు ఘనంగా జరిగాయి. దాదాపు 1200 మంది పాల్గొని ప్రభువును ఆరాధించారు.

సంతుకోట్ మరియు ఎల్బర్గా ఫీల్డ్‌లో చర్చి నిర్మాణానికి తగిన భూమి సేకరణ కొరకు. మా స్థానిక సువార్తికుడు సంతోష్‌పై కేసు త్వరగా న్యాయపరమైన ముగింపుకు చేరుకోవాలి. హుబ్లీ ఫీల్డ్‌లోని యువత క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించాలి.

## పూజారి ద్వారా క్రీస్తు వద్దకు

మహారాష్ట్రలోని పెయింట్ ప్రాంతంలోని తుత్వెల్ గ్రామానికి చెందిన సుక్రీ భాయ్ తీవ్ర కడుపునొప్పితో బాధపడేది. అనేక మంది పూజారుల నుండి సహాయం కోరినా కానీ ఎటువంటి ఉపశమనం లభించలేదు. చివరికి, స్థానిక తవ్వు అనే పూజారిని సంప్రదించగా, ఆమె కొన్ని మందులు ఇచ్చింది, కానీ పరిస్థితిలో మార్పు లేదు. తాను ఇక ఏమి చేయలేనని అంగీకరించిన పూజారి తన గ్రామంలోని క్రైస్తవుల నుండి సహాయం పొందాలని మరియు ప్రార్థన కోసం అడగమని ఆమెకు సలహా ఇచ్చింది. సుక్రీ భాయ్ వారి వద్దకు వెళ్ళి ప్రార్థించమని కోరింది. వారి ప్రార్థనల ద్వారా ఆమె పూర్తిగా కోలుకుంది. ఈ అద్భుతం ద్వారా తాకబడిన ఆమె యేసుక్రీస్తును తన వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించింది. హల్లెలూయా!




### పుట్టిన రోజు
శ్రీమతి వేణి జాన్

## ముండ్‌గోడ్ షిగ్గావ్

### నరేంద్ర కుమార్

5 గురు వ్యక్తులు యేసును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు మరియు తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకున్నారు. విశ్వాసి నింగప్ప తండ్రి చనిపోవడంతో గ్రామస్థులు రూ.60 వేలు జరిమానా కట్టకపోతే ఖననం చేసేందుకు అనుమతించలేదు. విశ్వాసులు హృదయపూర్వకంగా ప్రార్థించగా ప్రభువు గ్రామస్తులలో మార్పును కలిగించాడు మరియు వారు పశ్చాత్తాపం చెంది ఎటువంటి అవాంతరాలు లేకుండా ఖననం జరిగేలా చేసారు.

పక్షవాతంతో బాధపడుతూ నడవలేని స్థితిలో ఉన్న ప్రకాష్ సంపూర్ణ స్వస్థత కొరకు కిడ్నీలు దెబ్బతిన్న ములేష్ కొరకు. 2 ఏళ్ల పాప కావేరి గుండెలో రంధ్రం ఉన్నందున ప్రభువు స్వస్థత కొరకు. మన విశ్వాసి బేబీర్ఖూన్‌కు మధుమేహం కారణంగా కుళ్లిపోతున్న వేలుతో బాధపడుతున్నందున స్వస్థత కొరకు. మతోన్మాదుల నుండి హింసకు గురైనప్పటికీ, వారి ప్రణాళికాబద్ధమైన పరిచర్యను సాధించడానికి ప్రభువు మన విశ్వాసులకు సహాయం చేయాలి. చిట్టి ప్రజా సమూహంలో పనిచేయడానికి, భాష తెలిసిన ఇమ్మాన్యుయేల్ చిట్టి ప్రజా సమూహంలో సేవ చేయుడానికి పూర్తికాల పరిచర్యకు కట్టుబడి ఉండునట్లు

## శిరహట్టి

### ఆశప్రాప్తపాల్ & దీనా కుమారి

ఇద్దరు వ్యక్తులు క్రీస్తుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకున్నారు.పక్షవాతం బారిన పడిన ఎల్లమ్మకు ప్రార్థనల వల్ల వైద్యం అందింది. విశ్వాసి శాంతమ్మ తన ఇంటిని నిర్మించుకోవడానికి భూమిని పొందేలా ప్రభువు అనుమతించాడు.

నెల రోజులుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న నిర్మల స్వస్థత కోసం. మద్యపానం అలవాటు నుండి నాగరాజ్ విముక్తి కొరకు మరియు రక్షణ కొరకు. జమీలా మరియు మంజుల చర్మ వ్యాధి నుండి స్వస్థత కొరకు.

## స్వస్థపరిచే దేవుడు

హిమాచల్ ప్రదేశ్‌లోని మండి జిల్లా కర్సోగ్‌కు చెందిన విశ్వాసి అంజు దేవి పని చేస్తుండగా పైపు ముక్క పడి లోపల గొంతు లోపల పడి పగిలింది. ఊపిరి తీసుకోవడంలో ఇబ్బందిగా ఉన్న ఆమెను వెంటనే ఆస్పత్రికి తరలించారు. వైద్యులు ఆమెను పరీక్షించి, శస్త్ర చికిత్స చేయాలన్నారు. విశ్వాసులు గుమిగూడి ఆమె కోసం తీవ్రంగా ప్రార్థించారు. ఎలాంటి సర్జరీ లేకుండానే ఆ పైపు ముక్క ఆమె ముక్కు రంధ్రాల ద్వారా బయటకు రావడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. హల్లెలూయా!

25
డిసెంబర్
బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

పుట్టిన రోజు
శ్రీమతి లిబేని జామి

## గజేంద్రగడ

### లుపిన్ ముర్ము & సలోమి హన్స్‌డా

విశ్వాసి దుర్గమ్మ తన గ్రామ పంచాయతీ అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు మరియు ప్రమాదంలో తలకు బలమైన గాయమైనప్పటికీ ప్రభువు ప్రాణాలు కాపాడాడు. రోడ్డుపక్కన నిలబడి ఉన్న రమేష్‌ను అదుపు తప్పి వ్యాన్ ఢీకొట్టడంతో ఫ్రాక్చర్ అయినప్పటికి ప్రాణాలతో రక్షించబడ్డాడు.

విశ్వాసి మాలమ్మ తన కుమారుడికి శస్త్ర చికిత్స కోసం 4 లక్షలు అప్పు చేసి, ఇప్పుడు ఆ మొత్తాన్ని చెల్లించలేక మానసిక కుంగుబాటుకు గురైంది, ప్రభువు ఆమెకు సహాయం చేయునట్లు. క్రీస్తును విశ్వసించే రేణుక, నేత్ర, రూత్ మరియు ఆంజనేయలు తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకోవడం కోసం ధైర్యంగా బయటకు రావాలి. తమ విశ్వాసం నుండి వెనక్కి తగ్గిన వారు ప్రభువు వైపు తిరిగి వచ్చునట్లు.

## నిడగుండి

### మంజ్య నాయక్ & మణి రత్న

గత 5 సంవత్సరాలుగా మద్యానికి బానిసైన సంతోష్ ఇప్పుడు దేవుని దయతో విముక్తి పొందాడు. మల్లికార్జున్ కొత్త ఇల్లు కట్టుకోగలిగాడు. ఒక వ్యక్తి క్రీస్తును తన వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించాడు.

ఎస్తేర్ తన వైద్య కోర్సును అభ్యసిస్తున్నందుకు దైవిక జ్ఞానం కోసం. శారద కుటుంబానికి సువార్త పట్ల ఆసక్తి చూపడం వల్ల యేసుపై హృదయపూర్వక విశ్వాసం ఏర్పడింది. లక్ష్మణ్ పశ్చాత్తాపం కోసం, అతను మా నమ్మిన మన విశ్వాసి బసురాజ్ నుండి 2 లక్షలు రుణం తీసుకుని ఇవ్వకుండా తప్పించుకున్న తిరుగుతున్న లక్ష్మణ్‌లో మార్పు కొరకు.

## హలియాల్

### తంగ్లాల్ జూ & నెమ్జావా

యేసుక్రీస్తును తమ ప్రభువుగా అంగీకరించి చర్చికి వస్తున్న నాగమ్మ మరియు మయూరిని బట్టి. హరేముండికొల్లి గ్రామానికి చెందిన కొత్త లక్ష్మి సుఖప్రసవాన్ని బట్టి.

నందుకోట్ గ్రామంలో చర్చి నిర్మాణానికి స్థల సేకరణ కోసం చేపట్టిన ప్రయత్నాలు విజయవంతమగునట్లు. అప్పుల సమస్యలో ఉన్న మడివళి కొరకు. మద్యానికి బానిసైన నగేష్, బ్రెస్ట్ క్యాన్సర్ మొదటి దశలో ఉన్న దుర్గమ్మ, బిపితో బాధపడుతున్న రుత్రప్ప, పక్షవాతానికి గురైన సుభాష్‌కు, థైరాయిడ్ మరియు లోబిపితో బాధపడుతున్న కమల, కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న శోభ స్వస్థత కొరకు.

## 26 డిసెంబర్ గురువారం

## ఖానాపూర్

### వినయరాజ్ & శాంత

నిర్వహించిన 3 రోజుల ఉపవాస ప్రార్థన ఆశీర్వాదకరంగా జరిగింది. రైలు ప్రమాదం నుండి విశ్వాసులను దేవుడు కాపాడాడు.

బీనా భర్త సాంతన్ మద్యపాన వ్యసనం నుండి విముక్తి పొందునట్లు. క్యాన్సర్ వ్యాధికి శస్త్రచికిత్స చేయించుకున్న మన మిషనరీ వినయరాజ్‌పై దేవుని రక్షణ కోసం, మందుల దుష్ప్రభావాల నుండి సురక్షితంగా ఉంచబడునట్లు మరియు పూర్తిగా కోలుకోవాలని మరియు అతని పిల్లల భవిష్యత్తు కోసం.

## ముందరగి

### శామ్యూల్ & బెబర్తా

అమడపాడి ప్రజా సమూహంలోని 3 గురు వ్యక్తులు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు దాదాపు 120 మందికి సువార్త ప్రకటించబడింది.

బళ్లారి, సిరుకుప్ప, హొస్పేట్, కుట్లిగి, సంధూరు, హెడకలి, కరిబొమ్మనహళ్లి పొలాల్లో చేసిన పరిచర్యలు ఫలించేలా. ప్రభాకర్ మరియు గంగమ్మ వారిని చుట్టుముట్టే అన్ని గందరగోళాల నుండి విముక్తి పొంది, క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించాలి. మూఢ నమ్మకాలకు బానిసలైన ముండగి ప్రజల రక్షణ కొరకు.

# ఆంధ్రప్రదేశ్

## దామలచెరువు

### జాన్ డేవిడ్ రాజ్ (రిటైర్డ్) & జ్ఞానశేఖరి

కాన్సర్ నుండి చిన్న పాప తేజ అద్భుతంగా స్వస్థత పొందినందుకు. పక్షవాతంతో బాధపడుతున్న రెడ్డివారిపల్లికి చెందిన రాచెలమ్మ ప్రార్థనల ద్వారా క్రమంగా నడవగలుగుతోంది. అబిగైల్ మరియు మరియమ్మ విష సర్ప కాటు నుండి దేవుని రక్షణను బట్టి. ప్రార్థనల కారణంగా ప్రభువు వైపు తిరిగిన బోయజ్ కన్నయ్య మరియు రూత్ అనసూయ. వారి ఇంటిలో నిర్వహించిన ప్రార్థనా సమావేశంలో, ప్రభువు వారి కుమార్తె ఉషను దుష్టాత్మ నుండి విడిపించాడు.

విశ్వాసం యొక్క బహిరంగ ఒప్పుకోలు కోసం సిద్ధంగా ఉన్నవారి కొరకు. చర్చికి రాకుండా అడ్డుకుంటున్న లక్ష్మీదేవి భర్త ప్రభాకర్ మరియు కొడుకు తేజ కుమార్ పశ్చాత్తాపం కోసం. ఉషను చర్చికి హాజరుకాకుండా అడ్డుకుంటున్న నారాయణ్ మరియు అతని తల్లిదండ్రుల పశ్చాత్తాపం కోసం. రెండు కిడ్నీలు విఫలమై డయాలసిస్ చేయించుకుంటున్న విక్టర్ వీరాస్వామి స్వస్థత కొరకు. విశ్వాసి స్టెల్లా సాతాను దాడుల నుండి విముక్తి పొందేందుకు. సాతాను శక్తుల దాడి కారణంగా వారి కుటుంబాలలో సమస్యలను ఎదుర్కొంటున్న విశ్వాసుల కుటుంబాలలో సమాధానం కొరకు.




### పుట్టిన రోజు
శ్వేత వర్మ

## కుప్పం

### వెంకటేశన్ & శశికళ

కొత్త నంవగిరి, బండకొత్వూరు మరియు సంగనవల్లి అనే మూడు కొత్త గ్రామాలలో సువార్త ప్రకటన జరిగింది. 14 విశ్వాసుల రాత్రి సమావేశాలు మరియు 3 అవుట్‌రీచ్ నైట్ మీటింగ్‌ల ద్వారా 1,050 మంది కొత్త వ్యక్తులు సువార్తను విన్నారు. శాంతిపురం విశ్వాసులు తొలిసారిగా హార్వెస్ట్ పండుగను జరుపుకున్నారు. వారి వ్యవసాయ ప్రయత్నాలకు మద్దతు ఇవ్వడానికి దేవుడు మా విశ్వాసులకు వర్షాన్ని అందించాడు. దేవుడు గౌతమిని కామెర్లు నుండి స్వస్థపరిచాడు.

బెంగుళూరు నేత్రాయలయంలో మధుమేహ సంబంధిత అంధత్వానికి చికిత్స పొందుతున్న సన్ముగం కోసం. గుండె ఆపరేషన్ చేయించుకున్న మోనికా త్వరగా కోలుకోవాలని. శశికుమార్‌కు మద్య వ్యసనం నుంచి విముక్తి కొరకు.

## రొడ్డం

### సోనియారాణి

ఇద్దరు యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. వెంకటాపురం గ్రామంలో కొత్తగా 12 మందికి శిక్షణ ఇవ్వబడింది. 6 గ్రామాల్లో 3 అవగాహన కార్యక్రమాలు నిర్వహించాము. వెంకటాపురం, రెడ్డిపల్లి గ్రామాల్లో ఫిల్మ్ పరిచర్య జరిగింది.

వెంకటాపురం గ్రామంలో ఆరాధనకు స్థల సేకరణ కొరకు. రొడ్డంలో చర్చి భూమి కొరరకు. తురుకళ్ల పట్టణం సభకు ఆదివారం ఆరాధన పునప్రారంభం కొరకు. సువార్త పనిలో చేరడానికి ఆత్మల కోసం భారంగా ఉన్న ఒక సాధారణ స్వచ్ఛంద సేవకుడు సంజీవప్ప ఆరోగ్యం కొరకు. రాజమ్మ మానసిక వ్యాధి నుండి కోలుకోవాలి.

## కలక్కడ

### రాత్ సుభాష్ భాయ్ & రసీలాబెన్

మహిళా శిక్షణలో 43 మంది మహిళలు పాల్గొని ఆశీర్వదించబడ్డారు. యేసును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించిన ఇద్దరు వ్యక్తులు. 2 గ్రామాలలో విబిఎస్ నిర్వహించబడింది, దాదాపు 70 మంది పిల్లలు ఇందులో పాల్గొన్నారు.

గర్భవతియైన సౌందర్య కొరకు, ఇది ఆమెకు 3వ సిజేరియన్ డెలివరీ అయినందున సంక్లిష్టమైన ప్రసవం అవుతుందని డాక్టర్ చెప్పారు. ఆమెకు తన జీవితం మరియు బిడ్డ గురించి భయపడుతుంది. ముత్తుకి కిడ్నీలో 65 మి.మీ. రాళ్ళు ఉన్నందున స్వస్థత కొరకు. ప్రణాళికాబద్ధమైన చర్చి పెద్దల శిక్షణా సమావేశం విజయవంతం కావాలి.




**పుట్టిన రోజు**

డేవిడ్ మసీహ్, శ్రీమతి భరుడే భిలాబాయ్ రాద్యా

## వి కోట

### సంజయ్ కుమార్ జీరో & సాగరిక

350 మంది కొత్త వ్యక్తులకు వ్యక్తిగత సువార్తీకరణ జరిగింది. బైరెడ్డిపల్లి చర్చి నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. 350 కరపత్రాలు పంపిణీ చేయబడ్డాయి, 2 కొత్త నిబంధనలు, 30 సువార్త ప్యాకెట్లు మరియు 56 ఇతర పుస్తకాలు ఆసక్తి ఉన్నవారికి అందించబడ్డాయి.

మానసిక రుగ్మత నుండి మణిని స్వస్థత కొరకు. బైరెడ్డిపల్లె చర్చి పునరుద్ధరణ పనులు త్వరగా పూర్తి చేయగలుగునట్లు. ప్రభువు సుబ్రమణి, లక్ష్మి కుటుంబాలకు సంతానం అనుగ్రహించునట్లు.

## పులివెందుల

### డానియల్ విజయరాజ్ & ఇంద్రమ్మ

నాగమ్మ కొడుకు గురుదేవ్ మరియు అతని భార్య తిరిగి కలుసుకుని ఐక్యంత జీవిస్తున్నారు. తల్లి ప్రార్థన ఫలించి ప్రభువుపై తనకున్న విశ్వాసాన్ని ఒప్పుకున్న శోభ కూతురు సుగంటి. విశ్వాసులు తమ సమయాన్ని మరియు డబ్బును నెలవారీగా పరిచర్య కోసం వెచ్చిస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో రత్నమ్మకు గాయాల నుండి స్వస్థత కొరకు. అంజనమ్మ భర్త, సుకన్య భర్త, సరోజమ్మ కొడుకు, మార్తమ్మ భర్త రక్షణ కొరకు. రాబోయే నెలవారీ కార్యక్రమాల కోసం.

# తమిళనాడు

## అంచెట్టి

### డేవిడ్ నికల్సన్ & ఐవీ

ఓడేపురం, శివాలికాపురం, ఇందిరానగర్, తక్కడి, పాసపట్టణ గ్రామాలలో సువార్త ప్రకటను పరిస్థితులు అనుకూలగా ఉన్నాయి.. దుష్టశక్తుల నుండి జ్యోతి మరియు ఆమె కుటుంబ సభ్యులు పొందిన విముక్తి పొందారు. వనిత గుండె జబ్బు నుండి మరియు అన్నల్, తవమణి పక్షవాతం నుండి ప్రభువు దయతో కోలుకుంటున్నారు.

సురేష్, గోపీనాథ్, నాగముత్తు, రేకాన్, ఇమ్మాన్యుయేల్ మరియు నాగరాజ్ మాదకద్రవ్య వ్యసనం నుండి విముక్తి కోసం. తుంటి ఫ్రాక్చర్‌తో బాధపడుతున్న పెరుమాళ్ వైద్యం కోసం. మానసిక అసమతుల్యత కారణంగా ఇంటి నుండి పారి పోయిన పరమేష్ క్షేమంగా తిరిగి రావడం కోసం. కొత్త విశ్వాసులు తమ విశ్వాసంలో స్థిరంగా ఉండేందుకు. కొత్తగా సువార్త విన్న 20 మంది వ్యక్తులు యేసుక్రీస్తుపై విశ్వాసం ఉంచడానికి.

**29**
**డిసెంబర్**
ఆదివారం

**పుట్టిన రోజు**
శ్రీమతి మణిసెల్వి సారథి

## మేచేరి

### ధర్మరాజ్ & మరియసెల్వి

ఈ వర్షాకాలంలో విశ్వాసులు మరియు వారి పశువులపై దేవుని రక్షణ కోసం. మునిసామి, సెల్వి కుటుంబాలను చుట్టుముట్టిన అనేక సమస్యల నుండి వారి కుటుంబాలకు విముక్తి లభించినందుకు. టైఫాయిడ్ జ్వరం నుండి జయశ్రీకి స్వస్థతను బట్టి. అనేక ప్రాంతాలలో సువార్తను ప్రకటించగల్గుతున్నందుకు.

కన్నయ్యన్, జయలక్ష్మిలు ఎదుర్కొంటున్న ఊపిరితిత్తుల సమస్య నుండి స్వస్థత కోసం. మూర్తికి మద్య వ్యసనం నుండి విముక్తి కోసం. మోనిషా మరియు ఉమకు ప్రభువు బిడ్డలను అనుగ్రహించునట్లు. బామా, శాంతి, లక్ష్మి, కళ, దివ్య, మూర్తి, గోపి, శ్రీనివాసన్, మరియప్పన్ మరియు ముత్తులక్ష్మి కుటుంబాలు ప్రభువును రక్షకునిగా అంగీకరించాలి. ఈ ప్రాంతంలో ఆరాధన బృందాన్ని ఏర్పాటు చేసేందుకు తీసుకున్న ప్రయత్నాలు ఫలించునట్లు

## చందిరపేట

### అర్చన & మోహన్

రెండు కొత్త గ్రామాలలో సుమారు 100 మంది ప్రజలు సువార్త ప్రకటించబడింది. 200 కరపత్రాలు, 5 కొత్త నిబంధనలు మరియు 5 బైబిళ్లు పంపిణీ చేయబడ్డాయి. గర్భసంచి శస్త్రచికిత్స చేయించుకున్న విన్నరాశి కోలుకుంటోంది. ఎమిమాల్ ఆమె గుండె సమస్య నుండి కోలుకుంటున్నది.

అకస్మాత్తుగా జ్ఞాపకశక్తిని కోల్పోయిన చంద్రపట్టి గ్రామానికి చెందిన మంగమ్మాళ్ స్వస్థత కొరకు. సుకాశిని ప్రభువుపై తన విశ్వాసాన్ని పునరుద్ధరించడానికి మరియు ఆరాధన కార్యక్రమాలలో పాల్గొనడానికి. ఆదివారం ఆరాధన మరియు సండే స్కూల్ అంతరాయం లేకుండా నిర్వహించబడునట్లు.

## మరణం నుండి జీవంలోనికి

కర్నాటకలోని షిగ్గావ్ ఫీల్డ్‌కు చెందిన ప్రభు చేతబడి (మంత్రవిద్య) బాధితుడవ్వగా నిరాశతో విషాన్ని సేవించాడు. అతని కుటుంబ సభ్యులు అతన్ని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు, కానీ వైద్యులు విషానికి విరుగుడు లేదని, అతని మనుగడపై ఎటువంటి ఆశను ఇవ్వలేదు, అతన్ని ఇంటికి తీసుకెళ్లమని కుటుంబ సభ్యులకు సలహా ఇచ్చారు.

అయితే, ప్రభు కోలుకోవాలని మన విశ్వాసులు ఐక్యంగా ప్రార్థించారు. దేవుడు గొప్ప అద్భుతం చేసాడు! మొదట చికిత్స చేయడానికి మొదట నిరాకరించిన వైద్యుడు అతనికి చికిత్స చేయడం ప్రారంభించాడు మరియు ప్రభువు మృత్యువు అంచు నుండి రక్షించబడ్డాడు. హల్లెలూయా!




### పుట్టిన రోజు

పి. అన్వయ్య, జి. అరణ్ కుమార్,
డి. డానియేల్ మార్వెల్‌రాజ్

## దెంకనికోట్టై

### జెబరాజ్ (రిటైర్డ్) & ఎస్తేర్ తంగం

కరండపల్లి మరియు సి.కె. పురంలో ఫాలోఅప్ పరిచర్య జరిగింది. కొంగ్డు చెట్టిపల్లి, తేర్ వీధి మరియు కోటైవాసల్ గ్రామాలలో సువార్త ప్రకటించడానికి అనుకూల పరిస్థితులు ఉన్నాయి. మర్కట్ట రోడ్డుకు చెందిన అర్పుతంకు సుఖప్రసవం జరిగింది. పెరియమలైలో జరిగిన యువజన సమావేశానికి హాజరయ్యేందుకు ఆంథోనీ స్కూల్ నుండి రోజీ, లిల్లీ మరియు సంతోష్, మోసెస్ సహాయం చేశారు.

కొత్తూరు, రోగనూర్, ఉప్పనపల్లి, ఆర్కేతూరు గ్రామాల ప్రజలు యేసుక్రీస్తును విశ్వసించి రక్షింపబడాలని. విశ్వాసులు పక్తమ్మాళ్, ఆర్తి, మూర్తి, సంతోష్ లకు తగిన జీవిత భాగస్వాముల కొరకు. మహేంద్రన్, స్టీన్ మరియు ప్రకాష్ మంచి ఉద్యోగావకాశాలు పొందడానికి. మరకడలో బాల ఎరకు త్వరలో గది నిర్మించునట్లు

## పెరియమలై

### బాబు పుష్పరాజ్ & మాబెల్

పోలా కొల్లై, వెూకంగ్‌కరై, కలి ఖట్టం, సుక్కల్ బేడు గ్రామాలలో పిల్లల సమావేశాలు నిర్వహించగలిగాము. గల్లియూరు, పెట్టముగ్గాలం, ఉరుళం కోట గ్రామాల్లో బైబిల్ తరగతులు, ప్రార్థన బృందాలు నిర్వహించాము. సెంట్రల్ జోన్ నుండి దాదాపు 85 మంది మిషనరీలు ఆత్మీయ సమావేశానికి హాజరయ్యారు. వారు తిరిగి వస్తున్న వాహనాన్ని లైవ్ వైర్ తగిలి మంటలు చెలరేగకుండా ప్రభువు కాపాడాడు. తమిళనాడు రీజియన్ తరపున 300 మందికి పైగా నతంపట్టా యువజన శిబిరంలో పాల్గొనగా వారిలో 20 మందికి పైగా యువకులు తమ జీవితాలను మిషనరీ పరిచర్య అంకితం చేసినందుకు దేవుణ్ణి స్తుతిద్దాం.

విశ్వాసం నుండి వెనక్కి తగిన వారిలో మార్పు కొరకు. విబిఎస్ గ్రామాల్లో నిర్వహించునప్పుడు తల్లిదండ్రులు పిల్లలను పంపించునట్లు. మురుగన్ స్ట్రోక్ నుండి సంపూర్ణ ఉపశమనం పొందేందుకు. శిక్షణా కేంద్రానికి త్వరలో రోడ్డు నిర్మాణం కొరకు. దాని కోసం తీసుకున్న ప్రయత్నాలను ప్రభువు ఆశీర్వదించునట్లు. పెరియమలైలో కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయునట్లు, నిరసన తెలుపుతున్న ప్రవీణ్, దేవనైలలో మార్పు కొరకు. ప్రభుత్వ అధికారుల నుంచి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండునట్లు.

31
డిసెంబర్
మంగళవారం

**పుట్టిన రోజు**
చౌదరి రాజేష్ ధల్లేభాయ్, అనిల్ మహలి

## వర్లి అనువాదం

### అబ్రహం & హేమలత

దావేరి భాషలో లూకా సువార్త మొదటి దశ అనువాదాన్ని పూర్తి చేయుడానికి దేవుడు సహాయం చేశాడు. మత్తయి,మార్కు, లూకా మరియు యోహాను డోగ్రీ నైగ్రీ భాషలో సామెతలతో కూడిన కీర్తనల గ్రంథం కొత్త ఎడిషన్ అనువాదం కొనసాగుతుంది. డోక్రి మిస్రీ భాషలో సవరించబడిన కొత్త నిబంధనను పూర్తి చేయడంలో దేవుని సహాయాన్ని బట్టి.

డోగ్రీ మానిశ్రీ భాషలో కీర్తనలు మరియు సామెతలతో కూడిన కొత్త నిబంధన ముద్రించబడునట్లు. కొత్త నిబంధన ముద్రణపై డిసెంబర్ సమావేశంలో నిర్ణయం తీసుకునేట్లు. అంధులైన మిషనరీ అబ్రహం మరియు అతని బలహీనమైన కుమార్తె క్రిస్టీకి దేవుని నడిపింపు కొరకు. కీర్తనల గ్రంథం వర్లీ పున:ముద్రించబడాలని మరియు వర్లీ పాటలు పెన్ డ్రైవ్‌లో భద్రపరచునట్లు.

## యేసు నామములో లేచి నడవండి!

బల్సానా గ్రామానికి చెందిన 16 ఏళ్ల రాజ్‌బాయి గత ఏడేళ్లుగా నడవలేని స్థితిలో ఉంది మరియు తన రోజువారీ అవసరాల కోసం పూర్తిగా తన కుటుంబంపై ఆధారపడేది. గత నెలలో టెంబా గ్రామంలో విశ్వాసుల సమావేశం జరిగింది. మా స్థానిక సువార్తికులలో ఒకరు థాన్సింగ్ అనే విశ్వాసితో పాటు, రాజ్‌బాయిని ప్రార్థన కోసం తీసుకువచ్చారు, ఆగస్టు 13న, జాతీయ ఉపవాస ప్రార్థన సమయంలో రాజ్‌బాయిని సతర్‌పాడ వద్ద ప్రార్థన కోసం మళ్లీ తీసుకువచ్చారు. ఆమె స్వస్థత కోసం విశ్వాసులందరూ కలిసి ప్రార్థించగా ప్రభువు రాజ్‌బాయిని తాకగా ఆమె తనంతట తానుగా లేచి నెమ్మదిగా నడవడం ప్రారంభించింది. ఆమె బాప్తిస్మం ద్వారా తన విశ్వాసాన్ని కూడా ధృవీకరించింది. ఇప్పుడు ఆమె క్రమంగా కోలుకుంటుంది. సమస్త మహిమ దేవునికే!

# రాలిపోయిన గోధుమ గింజ



## రెవ. దీప్తిలాల్ మల్లి

(08.06.1980 - 17.11.2024)

సహోదరుడు దీప్తిలాల్ మల్లి గారు ఒరిస్సా రాష్ట్ర పరిసాల్ గ్రామ వాస్తవ్యులైన శ్రీ. మార్క్ మల్లి - శ్రీమతి పిసాథిని మల్లి దంపతులకు 1980 జూన్ 8వ తారీఖున, పెద్ద కుమారునిగా జన్మించారు. మంచి ఆధ్యాత్మిక క్రైస్తవ కుటుంబంలో జన్మించి, క్రైస్తవ విలువలతో పెరిగి పెద్దవాడైన ఆయన, క్రమం తప్పకుండా సంఘ కార్యక్రమాలకు హాజరవుతూ ఉండేవారు మరియు అనుదినం తప్పనిసరిగా మౌనధ్యాన సమయాన్నీ కలిగి ఉండేవారు. ఆయన తన ఇంటి చుట్టుపక్కల ఉన్న వారందరితోను మంచి పిల్లవాడు అని అనిపించుకుంటూ ఉండేవారు కానీ, ఆయన హృదయాంతరాలలో యేసుక్రీస్తుని వ్యక్తిగతంగా అంగీకరించని వాడిగానే మిగిలి ఉండేవారు. ఆయన తన పాఠశాలలో చదువుతూ ఉన్న సమయంలో, 1996 జూన్ 18 వ తారీఖున ఎఫ్ఎంపిబి వారి యవ్వనస్థుల కూడికకు, గజపతి నగరంలో హాజరవ్వడం జరిగింది. ఆ కూడికలోని దైవ వర్తమానికులు పాపం గురించి, దాని పర్యవసానాల గురించి రోమా 3: 23 ద్వారా ఉపదేశించారు. ఆ వాక్యంతో దేవుడు దీప్తిలాల్ గారితో మాట్లాడటంతో, ఆయన తన జీవితాన్ని యేసుక్రీస్తుకు సమర్పించుకున్నారు. పాఠశాల విద్య అనంతరం ప్రభువు పరిచర్యకై పిలుపు పొందుకున్న దీప్తిలాల్ వేదాంత విద్యా కళాశాలలో చేరి, డిటిహెచ్ ను పూర్తి చేయడం జరిగింది. డిటిహెచ్ పట్టా విద్య తర్వాత ఆయన ఎఫ్ఎంపిబిలో 2 సంవత్సరాల పాటు క్యాజువల్ వాలంటీర్ గా పరిచర్య చేశారు. 2007వ సంవత్సరంలో ఆయన ఎఫ్ఎంపిబి సంపూర్ణ కాల మిషనరీగా చేరడం జరిగింది. వీరు బర్నాలలోని- మరుఖు, కపుర్తల, అహ్మద్ఘర్మండి లలో పరిచర్య చేశారు. అలాగే జీపు బృంద పరిచర్యలో కూడా భాగస్వాములుగా ఉండేవారు. ఆయన ఎంతో ప్రేరణాత్మక, ఔత్సాహిక మిషనరీగా పరిచర్య చేస్తూ అనేక ఆత్మలలో ఆధ్యాత్మిక స్పృహ ను మేల్కొలిపారు. ఎంతో మృదుస్వభావంతో మాట్లాడే ఆయన అత్యద్భుత ఆత్మీయతను కలిగి ఉండేవారు. మిషను ఫీల్డులలో ఆయన ఎంతో భారంతో కఠోర పరిచర్య చేశారు. అహ్మద్ఘర్మండి చర్చి నిర్మాణంలో ఆయన తన శాయశక్తులతో ఎంతో కృషి చేశారు. 2012 మే 11 వ తారీఖున ఆయన సహోదరి రేణుమా సదాంగి గారిని వివాహం చేసుకున్నారు. వీరిద్దరూ కలిసి పంజాబ్ లో ఎంతో పరిచర్య చేశారు. 2021 లో దీప్తిలాల్ గారికి క్యాన్సర్ ఉన్నదని వెల్లడైంది, దానితో ఆయన వెల్లూరులో ఉన్న సీఎంసీ నందు చికిత్స తీసుకోవడం ప్రారంభించారు. చికిత్స తీసుకుంటున్న సమయంలో కూడా పరిచర్య పట్ల ఆయన తనకున్న నిబద్ధతను చాటుకున్నారు. తన నొప్పిని దాచుకుంటూ ఆయన పంజాబ్ రాష్ట్రంలో ప్రభువు పరిచర్యను ఎంతో సంతోషంగా చేస్తూ ఉండేవారు. తన క్యాన్సర్ కు వైద్య చికిత్సను కొనసాగిస్తూనే ఆయన గ్రామ గ్రామాన రాత్రి కూడికలను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ ఉండేవారు. బైక్ ని నడపడం కష్టంగా మారిన ఆ పరిస్థితుల్లో ఆయన తన కుటుంబంతో సహా బస్సులలో ప్రయాణిస్తూ పరిచర్య చేశారు. ఆ క్లిష్టమైన పరిస్థితుల్లో ఆయన కుటుంబ సభ్యులందరూ ఆయనకు ఎంతో చేదుడువాదోడుగా నిలిచారు. సహోదరి రేణుమా ఆయన అనారోగ్య పరిస్థితులలో ఓదార్పు, నిరీక్షణలకు చిహ్నంగా నిలిచారు. ఒకానొక సమయంలో, క్యాన్సర్ కణాలు ఎంతో వేగంగా ఆయన శరీరమంతా ప్రాకుతున్నాయని డాక్టర్లు నిర్ధారించారు. అంత అనారోగ్యం, నొప్పి, బాధలతో కూడిన పరిస్థితులలో కూడా ఆయనను ఆయన తనకిష్టమైన తబలా రిథంప్యాడ్ మరియు ఇతర సంగీత వాయిద్యాలను వాయిస్తూ దేవుని ఆరాధిస్తూ ఉండేవారు. 5 సంవత్సరాలు పాటు క్యాన్సర్ తో పోరాడిన ఆయన, ఇక చికిత్సకు స్పందించని పరిస్థితికి చేరారు. దానితో ఎఫ్ఎంపిబి వారు ఆయనకు 2 ఎంపికలను ఇచ్చారు. ఒకటి తన సొంత గ్రామానికి వెళ్లి అక్కడ బంధువులతో కలిసి ఉండటం. రెండవది, ఎంయుటి ఒటాన్ చర్చ్‌కు వెళ్లి విశ్రాంతి తీసుకోవడం. వారు రెండో దాన్ని ఎంపిక చేసుకుని అక్కడే విశ్రాంతి తీసుకోవడం ప్రారంభించారు. కొద్దిరోజుల క్రితం తీవ్ర శ్వాస సమస్యతో బాధపడిన ఆయన ఐసీయూలో చికిత్స తీసుకుంటూ ప్రభువు పిలుపు అందుకున్నారు. చికిత్సకు స్పందించలేని స్థితికి చేరుకున్న ఆయన తన పరుగును కడుముట్టించి 2024 నవంబర్ 17వ తారీఖున ప్రభువు మహిమలోనికి ప్రవేశించారు. దీప్తి లాల్ మల్లి గారి ప్రియతమ భార్య రేణుమా ను 6వ తరగతి చదువుతున్న వారి కుమారుడు మైఖేల్ ను, 3వ తరగతి చదువుతున్న వారి చిన్న కుమారుడు ఇశ్రాయేల్ ను మీ ప్రార్థనలో జ్ఞాపకం చేసుకుంటూ ఉండగలరు. సమస్త మానవాళికీ శాంతి సమాధానాలు అనుగ్రహించు ప్రభువు ఈ కుటుంబాన్ని కూడా ఆదరించి కాపాడును గాక!

– **రెవ. వి.పి జెబరాజ్,** మానవవనరుల కార్యదర్శి

He was born to set us free,
A Savior for all, for you and me.
He came to give eternal life,
To end our sorrow, pain, and strife.

He gave me a life that's new,
A promise of hope, forever true.
"I will return," He said with grace,
A King who'll come to take His place.

He rode on a colt, humble and mild,
Yet He will return, majestic and wild.
Make known the coming of the King,
The Lord of Lords, our praises sing.

Let our lives become a profound message,
Become the epistle that echoes around.
Let Jesus, our strength and guide,
Help us, O Lord, in You we confide.

Let this Christmas be more than a day,
Let its truth in our hearts forever stay.
A reality of love, pure and bright,
A gift of grace, our eternal light.

– S.M.S.




***Published by:*** S. John Berlin on behalf of Friends Missionary Prayer Band from 29, High School Road, Ambattur, Chennai 600 053. Tel. 044-2657 0404 E-mail: info@fmpb.org ***Printed by:*** Rasi Graphics (P) Ltd. No. 40, Peters Road, Royapettah, Chennai - 600014. ***Editor: S. John Berlin***